RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి ®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:231 హైదరాబాద్, బుధవారం, 19 మార్చి 2025 పేజీలు: 12 వెల: 1.00

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం



హైదరాబాద్: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

“బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించింది. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా చేసింది కాంగ్రెస్ పార్టీ. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. 2004లో ఉషా మెహ్రా కమిటీ వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. ఇన్నాళ్లకు నేను సీఎంగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషకరం.

సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించాం. వెంటనే ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించాం. మంత్రివర్గ ఉపసంఘం సూచన మేరకు షమీమ్ అక్తర్ కమిషన్ నియమించాం. కమిషన్.. ప్రజల నుంచి 8,681 ప్రతిపాదనలు స్వీకరించింది. కమిషన్ నివేదికను ఏ మాత్రం మార్చకుండా ఆమోదించాం. 59 ఎస్సీ ఉప కులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించింది. 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసింది” అని సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు.

## యాదగిరిగుట్ట ఆలయానికి ధర్మకర్తల మండలి: మంత్రి కొండా సురేఖ



%హైదరాబాద్: యాదగిరిగుట్ట ఆలయానికి ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ.. 18 మంది సభ్యులతో వైటీడీ బోర్డు ఉంటుందని చెప్పారు. బోర్డు పదవీకాలం రెండు సంవత్సరాలుగా నిర్ణయించామని, బోర్డు ఛైర్మన్, సభ్యులకు ఎలాంటి జీత భత్యాలు ఉండవన్నారు.

“వైటీడీ బోర్డు కూడా విద్యా సంస్థలను స్థాపించవచ్చు, నిర్వహించవచ్చు. యాదగిరిగుట్టలో ఆధ్యాత్మిక, వేద విద్యా సంస్థలను స్థాపించవచ్చు. వైటీడీకి బడ్జెట్ ఆమోదం ప్రభుత్వం ద్వారానే జరుగుతుంది. ఐఏఎస్ అధికారి ఈవోగా ఉంటారు. గతంలో యాదగిరిగుట్టలో భక్తులకు సరైన వసతులు లేవు. ఈ ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేసి వసతులు కల్పించింది. ఇంకా మెరుగు పరిచేందుకే యాదగిరిగుట్ట పాలక మండలి ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. సమర్థవైన పాలక మండలిని నియమించి యాదగిరిగుట్ట క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. ఏడాదికి రూ.100 కోట్ల ఆదాయం వచ్చే ఆలయాలన్నీ దేవాదాయశాఖ పరిధిలోకి వస్తాయి” అని మంత్రి కొండా సురేఖ తెలిపారు.

## ఆర్ఆర్ఆర్ పూర్తయితే హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయి: కోమటిరెడ్డి



%హైదరాబాద్: హైదరాబాద్ మహానగరం చుట్టూ నిర్మించే ఆర్ఆర్ఆర్ గురించి కేంద్ర మంత్రి గడ్కరీతో తో చర్చలు జరిపినట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం అలైన్‌మెంట్ పూర్తి చేసి పంపుతామని చెప్పినట్లు వెల్లడించారు. శాసన మండలిలో మంత్రి మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయన్నారు. భారాస మాదిరిగా తమకు రోడ్లు అమ్ముకునే అలవాటు లేదని విమర్శించారు.

“ఆర్ఆర్ఆర్ గురించి కేంద్ర మంత్రి గడ్కరీని ఏడుసార్లు కలిశాను. రెండు నెలల్లో పనుల ప్రారంభానికి కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. మూడున్నర నుంచి నాలుగేళ్లలో దీనిని పూర్తి చేస్తాం” అని కోమటిరెడ్డి స్పష్టం చేశారు.

## ఉస్మానియా వర్శిటీలో ధర్నాలు, ఆందోళనలపై నిషేధం

హైదరాబాద్, మార్చి 18

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్నో ఉద్యమాలకు వేదికగా నిలిచింది. తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా.. 1969 లోనే ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు డిమాండ్‌కు దారితీసింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో.. ఉస్మానియా విద్యార్థులు కీలక పాత్ర పోషించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఓయూ విద్యార్థుల కృషి ఎంతో గొప్పది. ఉస్మానియా యూనివర్సిటీ వందేమాతరం ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది. ఈ ఉద్యమంలో దివంగత ప్రధాని పి.వి.నరసింహారావు ముఖ్యపాత్ర పోషించారు. ఇలా ఎన్నో పోరాటాలు జరిగాయి. విద్యార్థులు తమ హక్కుల సాధన కోసం కదంతొక్కిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇటీవలి కాలంలో కూడా విద్యార్థుల హక్కుల కోసం, విశ్వవిద్యాలయంలో మెరుగైన సౌకర్యాల కోసం నిరసనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వర్సిటీ అధికారులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నాలు, ఆందోళనలపై నిషేధం విధించారు. దానికి రకరకాల కారణాలు చెబుతున్నారు. యూనివర్సిటీ విభాగాలు, పరిపాలనా భవనాల్లో ధర్నాలు, ఆందోళనలు నిర్వహించడం వల్ల విద్యార్థుల చదువులకు, యూనివర్సిటీ పరిపాలనా కార్యకలాపాలకు ఆటంకం కలుగుతుందని అధికారులు చెబుతున్నారు. దీనివల్ల విద్యా వాతావరణం దెబ్బతింటుందని, విద్యార్థులు తమ చదువులపై దృష్టి సారించలేకపోతున్నారని అధికారులు అంటున్నారు. కొన్నిసార్లు ఆందోళనలు హింసాత్మకంగా మారే అవకాశం ఉందని.. దీనివల్ల యూనివర్సిటీలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని అధికారులు భావిస్తున్నారు. అలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నారు. యూనివర్సిటీ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ నిషేధంపై విద్యార్థి సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమాలకు కేంద్ర బిందువని, ఇక్కడ ఆందోళనలను నిషేధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని అంటున్నారు. అలాగే, విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా.. వారి గొంతు నొక్కడం సరికాదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. యూనివర్సిటీ విభాగాలు, పరిపాలనా భవనాల్లో మాత్రమే ధర్నాలు నిషేధించామని అధికారులు చెబుతున్నారు. విద్యా, పరిపాలనా విధులకు ఆటంకం కలగకుండా మాత్రమే సర్క్యులర్ ఇచ్చామని అంటున్నారు.

## టీ కాంగ్రెస్ లో మీనాక్షి మార్క్... ఒక్కటిగా ప్రతిపక్షాలకు చుక్కలు

హైదరాబాద్, మార్చి 18,

తెలంగాణ కాంగ్రెస్ అంటేనే తలోదారి అనే చర్చ ఉంటుంది. కానీ హస్తం పార్టీలో సడెన్ ఛేంజెస్ కనిపిస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు ఎవరికి వారే అన్నట్లు వ్యవహరించిన మంత్రులు..రూట్ మార్చినట్లు టాక్ వినిపిస్తోంది. మంత్రివర్గంలో విభేదాలున్నాయని, సీఎం రేవంత్ రెడ్డికి కొందరు మంత్రులకు పడటం లేదన్న చర్చ



ఉండేది. క్యాబినెట్‌లో కొంతమంది మంత్రులు తనకు సహకరించడం లేదని పార్టీ అంతర్గత సమావేశాల్లో స్వయంగా రేవంత్ రెడ్డి వాపోయిన సందర్భాలున్నాయి.ఇలా మంత్రివర్గంలో గ్యాప్..అసెంబ్లీలోనూ కొట్టొచ్చినట్లు కనిపించేంది. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విమర్శలు, ఆరోపణలతో దాడికి దిగినా..మంత్రులు పెద్దగా పట్టనట్లు ఉంటూ వచ్చారు. తమ తమ శాఖలకు సంబంధించిన అంశం వస్తే తప్ప మిగతా సందర్భాల్లో పెద్దగా రెస్పాండ్ అయ్యే వారు కాదు. ప్రతీ దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పుకోవాల్సి వచ్చేది.ఇప్పుడు బడ్జెట్ సమావేశాలను గమనిస్తే పరిస్థితిలో మార్పు వచ్చినట్లు చర్చ జరుగుతోంది. ఈ అసెంబ్లీ సమావేశాల్లో అధికార కాంగ్రెస్‌లో చాలా ఛేంజెస్ వచ్చాయన్న టాక్ వినిపిస్తోంది. స్పీకర్ ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ సభ్యుడు జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యల విషయంలో ఇది స్పష్టంగా కనిపించింది. సభలో ఉన్న మంత్రులు, ఇతర సభ్యులంతా ఏకతాటిపైకి వచ్చి స్పీడ్‌గా నిర్ణయాలు తీసుకున్నారు.ఆ తర్వాత గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సమయంలోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శలకు అధికార పక్షం నుంచి దీటుగానే సమాధానం వచ్చింది. ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలేవీ చేయడం లేదన్న బీఆర్ఎస్ విమర్శలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సుధీర్ఘంగా సమాధానం ఇచ్చి బీఆర్ఎస్‌ను సైలెంట్ చేసే ప్రయత్నం చేశారు.ఇక మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా బీఆర్ఎస్ విమర్శలకు దీటుగా సమాధానం చెప్పే ప్రయత్నం చేశారు. బీసీ కులగణనపై ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొట్టారు. ఇక కృష్ణా జలాల వివాదంపై ప్రతిపక్షాల విమర్శలపై కూడా సీరియస్ గానే రియాక్ట్ అయ్యారు ఉత్తమ్. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందంటే కేసీఆర్, హరీష్ రావులే కారణమని ఆరోపించారు. పులిచింతల ప్రాజెక్టుతో తెలంగాణకు నష్టం లేదని చెప్పుకొచ్చారు ఉత్తమ్ కుమార్ రెడ్డి.

రెండు మూడు రోజులుగా అసెంబ్లీలో అధికార కాంగ్రెస్ పక్షం పైచేయి సాధించే పనిలో పడింది. అసెంబ్లీలో అధికార పార్టీ టీమ్ వర్క్ మొదలైందన్న మాటలు వినిపిస్తున్నాయి. పార్టీలో ఇది మంచి పరిణామమని చర్చించుకుంటున్నారు నేతలు. అయితే ఇందుకు ఢిల్లీ పెద్దల డైరెక్షనే కారణని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.అసెంబ్లీలో ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య కోఆర్డినేషన్ మిస్ అవుతుందని కాంగ్రెస్ హైకమాండ్ గుర్తించిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ విషయంపై సీరియస్‌గా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. సీఎంకు, మంత్రులకు మనస్పర్ధలు, విభేదాలుంటే అంతర్గతంగా మాట్లాడుకోవాలని, కానీ ప్రతిపక్షాలకు అవకాశం ఇచ్చేలా ప్రవర్తించొద్దని గట్టిగానే చెప్పినట్లు సమాచారం.అసెంబ్లీలో పక్కా కోఆర్డినేషన్‌తో కలిసికట్టుగా ప్రతిపక్షాలను ఎదుర్కోవాలని దిశానిర్ధేశం చేసినట్లు చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ప్రస్తుత బడ్జెట్ సెషన్‌లో అధికార కాంగ్రెస్ పక్షంలో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోందట. హైకమాండ్ ఉపదేశం బాగానే పనిచేస్తోందని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

## 11మంది సెలబ్రెటీలపై కేసులు

హైదరాబాద్, మార్చి 18,



బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్లపై కొరడా ఝుళిపించారు పోలీసులు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న 11మంది సెలబ్రిటీలపైన కేసులు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ కు మద్దతు తెలిపిన విష్ణుప్రియ, సుప్రిత, రీతూచౌదరితో పాటు హర్షసాయి, టేస్టింగ్ తేజ, ఇమ్రాన్ పైన కేసు నమోదు చేశారు పంజాగుట్ట పోలీసులుబెట్టింగ్ యాప్స్ కు సంబంధించి తెలంగాణ పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇప్పటికే ఐపీఎస్ అధికారి సజ్జనార్.. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న వారికి చాలా సీరియస్ గా వార్నింగ్ ఇచ్చారు. బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులకు సూచించారు.దాంతో బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న 11 మంది యుట్యూబర్లపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. విష్ణుప్రియ, సుప్రిత, ఇమ్రాన్ ఖాన్, హర్షసాయి, టేస్టింగ్ తేజతో సహా 11మందిపై కేసు ఫైల్ చేశారు. వీరంతా సోషల్ మీడియా వేదికగా ప్రభావితం చేస్తున్నట్లు ఈ కేసులో పొందుపరిచారు. ఎఫ్ఐఆర్ లోనూ కీలక అంశాలను ప్రస్తావించారుకాగా, తాము కావాలని యాప్స్ ను ప్రమోట్ చేయలేదని, పొరపాటు జరిగిందని కొందరు సెలబ్రిటీలు క్షమాపణ కూడా చెప్పారు. సారీ చెబుతూ రీతూ చౌదరి ఒక వీడియోను రిలీజ్ చేశారు. ఇది జరిగిన కొన్ని గంటలకే పోలీసులు షాక్ ఇచ్చారు. 11 మంది సెలబ్రిటీలపై యాక్షన్ తీసుకున్నారు పంజాగుట్ట పోలీసులు.బెట్టింగ్ యాప్స్ ద్వారా చాలా ఈజీగా, భారీగా డబ్బులు సంపాదించొచ్చని కొందరు యుట్యూబర్లు ప్రమోషన్లు చేస్తున్నారు. ఇది నిజమేనని నమ్మి యువత పెడదోవ పడుతోంది. బెట్టింగ్స్ యాప్స్ కారణంగా డబ్బులు పోగొట్టుకుంటున్నారు. అప్పులపాలైపోతున్నారు. డబ్బులు కట్టే పరిస్థితి లేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఇప్పటివరకు ఎంతో మంది యువకులు ఇలా బెట్టింగ్ యాప్ లకు బలైపోయారు

## వివాదాస్పద, ప్రభుత్వ భూముల వివరాలు వెల్లడించాలి.. హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వివాదాస్పద భూములు, ప్రభుత్వ భూముల గురించి తెలిసేలా సంబంధిత కార్యాలయాల్లో వివరాలు తెలిపేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ దాఖలైన పిల్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. విశ్రాంత ఉద్యోగి చంద్రసేనారెడ్డి దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది.

చట్టప్రకారం ప్రభుత్వ భూములు, వివాదాస్పద భూములను రెవెన్యూ కార్యాలయాలతో పాటు, స్థానిక సంస్థల కార్యాలయాల్లోనూ ప్రచురించి అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలని చంద్రసేనారెడ్డి కోర్టును కోరారు.



# వెల్ కమ్ టూ సునీత....

సునీతా విలియమ్స్.. ఇప్పుడు ప్రపంచం మొత్తం ఆమె రాక కోసం ఎదురుచూస్తోంది. వారం రోజుల కోసమని అంతరిక్షంలోకి వెళ్లిన ఆమె.. 9 నెలల తర్వాత భూమి మీదకు రానున్నారు. ఐఎస్ఎస్‌తో.. నాసా క్రూ-10 మిషన్ డాకింగ్ ప్రక్రియ కూడా విజయవంతమైంది. దాదాపు 300 రోజుల తర్వాత ఆవిడ తిరిగి వచ్చారు గతేడాది అంతరిక్షంలోకి వెళ్లిన సునీత విలియమ్స్.. దాదాపు 300 రోజుల తర్వాత దివి నుంచి భువికి తిరిగిరానున్నారు. ఆమె రాక కోసం.. ఈ భూగోళమంతా ఎదురుచూస్తోంది. ఆవిడని తిరిగి రప్పించేందుకు.. నాసా చేపట్టిన క్రూ-10 మిషన్ డాకింగ్ ప్రక్రియ సైతం విజయవంతమైంది. అస్ట్రోనాట్స్.. కొత్త క్రూకు వెల్‌కమ్ చెప్పారు. ప్రస్తుతం ఐఎస్ఎస్‌లో 11 మంది అస్ట్రోనాట్స్ ఉన్నారు. 2 రోజుల పాటు హ్యాండోవర్ ప్రక్రియ పూర్తి కావడంతో బుధవారం సునీత విలియమ్స్.. భూమి మీదకు చేరుకున్నారు.సునీత విలియమ్స్.. అంతరిక్షంలోకి వెళ్లిన తొలి భారత సంతతి మహిళ. వ్యోమనౌకలో తలెత్తిన లోపాలతో.. ఆమె 9 నెలలుగా పైనే ఉండిపోయారు. గతేడాది జూన్ 5న సునీత అంతరిక్షంలోకి వెళ్లారు. తిరిగి అదే నెలలో భూమి మీదకు తిరిగి రావాల్సి ఉంది. కానీ.. అది జరగలేదు. సునీత స్పేస్‌లోకి వెళ్లి.. 280 రోజులు దాటింది. భూకక్ష్యకు సుమారు 400 కిలోమీటర్ల ఎత్తున ఉన్న ఇంటర్నేషనల్ స్పేస్ సెంటర్‌కి.. సునీతను, ఆమె సహ వ్యోమగామి బుచ్ విల్మోర్‌ని.. బోయింగ్ స్టార్‌లైనర్ విజయవంతంగా తీసుకెళ్లింది.వారిని అక్కడ దించేసిన తర్వాత.. అది పనిచేయడం మానేసింది. నాసా టీమ్ భూమి మీద నుంచి స్టార్‌లైనర్‌కు చేసిన రిపేర్లు కూడా పనిచేయలేదు. అలా.. వారం రోజుల కోసం వెళ్లి.. నెలల పాటు అంతరిక్షంలోనే ఉండిపోయిన సునీత విలియమ్స్.. ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ క్రూ-10 వ్యోమ నౌకను స్పేస్‌లోకి పంపారుసునీత స్పేస్ ఎపిసోడ్‌లో గమ్మత్తైన విషయం ఏమిటంటే.. స్టార్ లైనర్ స్పేస్ షిప్‌ని టెస్ట్ చేసేందుకు వెళ్లిన సునీత, విల్మోర్.. అదే స్టార్ లైనర్ పనిచేయకపోవడంతో.. అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. ఇప్పుడు.. వాళ్లిద్దరూ క్షేమంగా భూమి మీదకు దిగి రావాలని అంతా కోరుకుంటున్నారు. నెలల పాటు అంతరిక్షంలోనే ఉండిపోవడం వల్ల.. సునీత ఆరోగ్య కాస్త క్షీణించింది. ఆవిడ బరువు తగ్గిపోయినట్లుగా తెలుస్తోంది. అంతరిక్షంలో పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారని.. అందువల్ల బలహీనంగా కనిపిస్తున్నారని చెబుతున్నారు. దీర్ఘకాలంలో అంతరిక్షంలో ఉన్నవారికి.. స్పేస్ ఎనీమియా వస్తుంది. మైక్రో గ్రావిటీకి గురై.. ఎర్ర రక్తకణాల క్షీణత ఎక్కువగా ఉంటుందని వైద్య నిపుణులు అంటున్నారు. అయితే.. ఇప్పటివరకు రిలీజైన ప్రతి ఫోటోలో.. సునీత ఆత్మవిశ్వాసంతో.. చిరునవ్వుతో కనిపించారు.అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన వ్యోమగాములను ఎలాగైనా భూమిపైకి తీసుకురావాలని నాసా విశ్వ ప్రయత్నాలు చేసింది. ప్రతిసారి ఏదో ఒక ఆటంకం ఏర్పడి.. పోస్ట్ పోన్ అవుతూ వచ్చింది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ పగ్గాలు చేపట్టాక.. సునీతా విలియమ్స్, విల్మోర్‌ని.. భూమిపైకి తీసుకొచ్చే బాధ్యతను.. స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌కు అప్పగించారు. దాంతో.. వారి రాకపై ఓ క్లారిటీ వచ్చింది. మార్చి 19న నాసా క్రూ-10 మిషన్ ద్వారా.. వాళ్లిద్దరూ తిరిగి భూమికి వచ్చారు.9 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత.. ఎన్నో అనుమానాలని పటాపంచలు చేస్తూ.. సునీత, విల్మోర్ భూమిపై కాలు మోపనున్నారు. సునీతా విలియమ్స్ భారతీయ మూలాలున్న మహిళ. ఆమె తండ్రి గుజరాతీ. తల్లి ఉర్సులిన్ స్లోవేనియన్ మహిళ. సునీత అంతరిక్షంలోకి వెళ్లడం ఇది మూడోసారి. కానీ.. ఆవిడ గతంలో ఎప్పుడూ ఇన్ని రోజుల పాటు అంతరిక్షంలో ఉండలేదు. ఇప్పుడు ఆవిడ క్షేమంగా భూమిపైకి తిరిగి రావాలని అంతా కోరుకుంటున్నారు.

ఎంత ఎత్తుకు ఎదిగినా.. మూలాల్ని మర్చిపోవద్దంటారు. ఈ విషయంలో.. సునీత విలియమ్స్ అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. భారతీయ మూలాలున్న ఆమె.. మన సంస్కృతిని, ఆధ్యాత్మికతను మర్చిపోలేదు. అంతరిక్షంలోకి వెళ్లినా.. భారతీయత గొప్పదనాన్ని చాటారు. ఇండియన్ యూత్‌కు.. స్ఫూర్తిగా నిలిచారు.అమెరికాలో పుట్టి పెరిగినా.. సునీతా విలియమ్స్ ఎప్పుడూ తన సాంస్కృతిక వారసత్వాన్ని మర్చిపోలేదు. ప్రతి మిషన్‌లో.. ఆమె తన భారతీయతని చాటే ప్రయత్నం చేసింది. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కి భగవద్గీతను తీసుకెళ్లినా.. స్పేస్‌లోనే దీపావళిని జరుపుకున్నా.. ఆమె తన భారతీయ వారసత్వం పట్ల ఉన్న గౌరవాన్ని.. అనేక విధాలు ప్రదర్శించారు. బోయింగ్ స్టార్‌లైనర్‌లో అంతరిక్షంలోకి వెళ్లేటప్పుడు.. సమోసాలను తీసుకెళ్లారు.తనకెంతో ఇష్టమైన భారతీయ వంటకాల పట్ల.. ఆమెకున్న ప్రేమను వ్యక్తం చేశారు. అంతరిక్షంలో సునీతకు మరపురాని అనుభవం ఏదైనా ఉందంటే.. స్పేస్ స్టేషన్‌లో దీపావళి జరుపుకోవడమే. భారత్ నుంచి వలసెల్లిన తన తండ్రిని గుర్తు చేసుకుంటూ.. దీపావళి జరుపుకున్నారు. భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులో దీపావళిని జరుపుకోవడం వల్ల.. భారతీయ వారసత్వంతో ఆమెకున్న కనెక్షన్ ఎంత గొప్పదో అందరికీ అర్థమైంది. సాంస్కృతిక మూలాల్ని.. ఆమె ఎప్పటికీ మర్చిపోదనే విషయం.. అప్పుడే తెలిసింది.సునీతా విలియమ్స్.. తన జీవితంలో ముఖ్యమైన మార్గదర్శకాలుగా ఉన్న భగవద్గీతని సైతం అంతరిక్షంలోకి తీసుకెళ్లారు. అందులోని బోధనలు.. ఆమెకు బలాన్ని, ఓదార్పును అందించాయని తెలిపారు. స్పేస్ స్టేషన్‌లో.. ఈ పవిత్ర గ్రంథాలు ఆమెకు శాంతిని చేకూర్చాయి. విశ్వంలోని సుదూర ప్రాంతాల్లోనూ లోతుగా పాతుకుపోయిన ఆధ్యాత్మికత.. ఎలాంటి మార్గదర్శకత్వాన్ని అందించగలదో సునీత చూపించారు. తన కెరీర్ అంతటా.. సునీత ఎంతోమంది భారతీయ యువతకు స్ఫూర్తిగా నిలిచారు. ఆమె సక్సెస్ స్టోరీ.. చాలా మందికి సైన్స్, టెక్నాలజీ, అంతరిక్ష పరిశోధనల్లో కెరీర్ కొనసాగించేందుకు ప్రేరణనిచ్చింది. యువత.. తమని తాము బలంగా నమ్మలని.. అత్యున్నత శిఖరాలు చేరుకోవాలని ప్రోత్సహించారు. సునీత జర్నీ.. భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. అంకితభావం, కృషితో.. ఏదైనా సాధ్యమేనని నిరూపిస్తుంది.సునీత.. తన అంతరిక్ష ప్రయాణంలో.. వినాయకుడి విగ్రహాన్ని కూడా తీసుకెళ్లారు. గణపతి తన జీవితంలో మార్గదర్శిగా ఎలా ఉన్నాడో.. ఆమె వివరించారు. గణేశుడిని అంతరిక్షంలోకి తీసుకెళ్లడం ద్వారా.. సునీతా విలియమ్స్ తన భారతీయ మూలాలతో ఉన్న సంబంధాన్ని.. ఈ ప్రపంచానికి చాటి చెప్పింది. తన సంస్కృతి, ఆధ్యాత్మికతలో కొంత భాగాన్ని.. అంతరిక్షం దాకా మోసుకెళ్లింది. ఆమె ఎంత దూరం ప్రయాణించినా.. సాంస్కృతిక, ఆధ్యాత్మిక గుర్తింపు.. ఆమె ప్రయాణంలో ప్రధాన భాగంగా ఉందని తెలియజేసింది. ఈ చర్యలన్నింటితో.. భారతీయ వారసత్వంతో తనకున్న సంబంధాన్ని.. అంతరిక్షం నుంచి అందరికీ చాటి చెప్పింది సునీతా విలియమ్స్.

# వైసీపీకి రానున్నదంతా గడ్డుకాలమే

విజయవాడ, మార్చి 18,

ఆంధ్రప్రదేశ్ లో వైసీపీకి రానున్న కాలమంతా గడ్డుకాలమే. ఎందుకంటే ఇప్పటికే అనేక విషయాలపై విచారణ ప్రారంభించిన ప్రస్తుత ప్రభుత్వం అన్ని విభాగాల్లో జరిగిన అవినీతిపై లోతైన దర్యాప్తు చేయనుంది. అయితే ఆధారాలను స్పష్టంగా సేకరించిన తర్వాత మాత్రమే కేసులు నమోదు చేయనున్నారు. న్యాయస్థానాల్లో వీగిపోకుండా పకడ్బందీగా అగ్రనేతల మెడ చుట్టూ కేసుల ఉచ్చు బిగుసుకునే ఛాన్స్ ఉంది. గత ప్రభుత్వంలో అనుసరించిన లిక్కర్ అమ్మకాలపైనే ఈ ప్రభుత్వం ప్రధానంగా దృష్టి పెట్టింది. లిక్కర్ స్కామ్ లో నిందితులను వరసగా అరెస్ట్ లు చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఇందుకోసం ఇప్పటికే ఒక ప్రణాళిక ప్రకారం పోలీసు ఉన్నతాధికారులు విచారణ ప్రారంభించనున్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లిక్కర్ అమ్మకాలను ప్రభుత్వమే జరిపింది. నాసిరకం మద్యాన్ని అధిక ధరకు విక్రయించడం, డిజిటల్ పేమెంట్స్ కు అంగీకరించకపోవడం వంటి అంశాలు ఈ విచారణలో కీలకంగా మారనున్నాయి. ప్రయివేటు సిబ్బందిని లిక్కర్ దుకాణాల్లో నియమించి జరిపిన అమ్మకాల ద్వారా వచ్చిన మొత్తం ఎటు వెళ్లిందన్న దానిపై ఇప్పటికే ఆరా తీస్తున్నారు. ఈ కేసులో ప్రధానంగా ఇటీవల మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పేరును కూడా బయటపెట్టారు. ఆయనలే లిక్కర్ వ్యాపారంలో కీలకంగా వ్యవహరించారని సాయిరెడ్డి ఆరోపించారు. మద్యం కుంభకోణంలో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కీలక పాత్ర పోషించారంటూ సాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలతో ఇప్పుడు ఈ ఫైలు వేగంగా ముందుకు కదులుతుంది. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి గత ప్రభుత్వంలో ఐటీ సలహాదారుగా పనిచేశారు. అతనే ప్రధాన సూత్రధారి అంటూ సాయిరెడ్డి చేసిన కామెంట్స్ కోణంలో అధికారులు ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిసింది. తెర వెనక ఉండి ఆయనే అంతా నడిపించారని, లిక్కర్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఎక్కడకు వెళ్లాయన్నది కసిరెడ్డిని విచారిస్తే ఖచ్చితంగా తెలుస్తుందని పోలీసులు భావిస్తున్నారు. ఇందులో వైసీపీ అగ్రనేతల ప్రమేయం ఉండే అవకాశం ఉందని భావించిన ప్రభుత్వ పెద్దలు కొంత ఆలస్యమయినా పకడ్బందీగా కేసును రూపొందించాలని ఆదేశాలు జరీ చేసినట్లు సమాచారం. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి విదేశాల్లోనూ లిక్కర్ షాపులను నడిపిన అనుభవం ఉందని తెలియడంతో ఆయన గత ప్రభుత్వంలో ఈ స్కాంలో కీలకంగా వ్యవహరించారంటున్నారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు అత్యంత దగ్గరని, ఆప్తుడని కూడా గుర్తించారు. ఈ కోణంలోనే దర్యాప్తు అత్యంత వేగంగా జరుగుతున్నాయి. కసిరెడ్డి రాజవేఖర్ రెడ్డి దొరికితే మొత్తం వ్యవహారం బయటకు వస్తుందని విచారణ చేస్తున్న అధికారులు భావిస్తున్నారు. కసిరెడ్డి కోసం ఇప్పటికే



వేట ప్రారంభమయిందని చెబుతున్నారు. ఆయన దొరికిన వెంటనే మద్యం కేసులో కీలక నేతలను కొందరిని అదుపులోకి తీసుకుని విచారణ చేసే అవకాశముందని కూడా అధికార వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. డిస్టలరీలు, మద్యం అమ్మకాలు, నాసిరకం మద్యం వంటి అంశాలపై ఇప్పటికే కొంత మేరకు ఆధారాలను సేకరించిన అధికారులు స్పష్టమైన సాక్షాధారాల కోసం ప్రయత్నిస్తున్నారు. అవి లభించినట్లే ఊహించని పరిణామాలు ఏపీలో జరిగే అవకాశముందని చెబుతున్నారు.

# పవన్ డిఫెన్స్ లో పడిపోయారా

విజయవాడ, మార్చి 18

జనసేన అధినేత పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం తాను అనుకున్నది సాధించలేకపోతున్నారు. లక్ష్యం కూడా ఎంత దూరంలో ఉందో తెలియదు. ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్ ను చూడాలని కాపు సామాజికవర్గం, పవన్ అభిమానులు బలంగా కోరుకున్నారు. కానీ పవన్ కల్యాణ్ లో అటువంటి ఆలోచన లేకపోవడంపై వారిలోనే చర్చ జరుగుతుంది. తాము అనుకున్నది వేరని, ప్రతి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రులు, మంత్రులు కాపు సామాజికవర్గానికి చెందిన వారుంటారని, ఇక పవన్ కల్యాణ్ కు మద్దతిచ్చినందుకు ప్రత్యేకంగా సాధించింది ఏముందన్న ప్రశ్న ఆ సామాజికవర్గం నుంచి ఈ మధ్య కాలంలో బలంగా వినిపిస్తుంది. వైసీపీ విమర్శలు చేస్తూ కాలం గడిపేసే రోజులు పోయాయి. ఎందుకంటే జగన్ ఇప్పుడు అధికారంలో లేరు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీల అమలుపై కూడా పవన్ కల్యాణ్ ప్రశ్నించకపోవడంతో పాటు టీడీపీకి బలమైన మద్దతుదారుగా మారడాన్ని కూడా జనసేన కార్యకర్తల నుంచి సామాజికవర్గం నేతలు, అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. తాము ఊహించింది ఒకటి.. జరుగుతున్నదొకటిలా తయారయిందన్న నిరాశ నిస్పృహలు వారిలో కనిపిస్తున్నాయి. అయితే తాము ఏ మాత్రం దాచుకోకుండా తమ అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా కుండబద్దలు కొట్టేస్తున్నారు. పదేళ్ల పాటు చంద్రబాబు ముఖ్యమంత్రిగానే కొనసాగుతారని చేసిన పవన్ కల్యాణ్ వ్యాఖ్యల దగ్గర నుంచి ఇటువంటి పరిస్థితి తలెత్తింది.ఇక కాపు, బలిజ సంక్షేమ సేన నేత హరిరామ జోగయ్య కూడా పవన్ కల్యాణ్ ను నేరుగా తప్పుపడుతూ బహిరంగ లేఖను రాస్తున్నారు. ఇది కొంత పవన్ తో పాటు జనసేనకు కూడా ఇబ్బందికరంగా మారింది. రాజధాని నిర్మాణం కోసం వేల కోట్ల రూపాయల



నిధులను వెచ్చిస్తున్న ప్రభుత్వం తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల అభివృద్ధిపై పవన్ కల్యాణ్ పెదవి విప్పకపోవడంపై జనసేన అధినేత ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొన్నాయి. రాజధాని నిర్మాణం అనేది దశల వారీగా జరగాలని, అంతే తప్ప నిధులన్నీ అక్కడ వెచ్చించి మిగిలిన ప్రాంతాలకు, సంక్షేమ పథకాలను అందించకుండా ప్రజలను మోసం చేయడం కాదా? అని కాపు నేతలే ప్రశ్నిస్తున్నారు.వరసగా అగ్రనేతలు తప్పని కష్టాలు ఇరకాటంలో పెట్టేదే... ఇది కొంత పవన్ కల్యాణ్ ను ఇరకాటంలో పెట్టేదే. ఎందుకంటే పవన్ కల్యాణ్ పై ఎన్నికలకు ముందు వరకూ ఎన్నో హోప్స్ ఉన్నాయి. 2014 నుంచి ఆయన ప్రసంగాలు, ఆవేశపూరిత పంచ్ లు విని ఊగిపోయిన వారు నేడు జరుగుతున్న తీరు చూసి ఉసూరుమంటున్నారు. ఈ విషయం సోషల్ మీడియాలోనే అర్థమవుతుంది. ఎఫెన్స్ లో ఉంటేనే పవన్ కల్యాణ్ ఇమేజ్ పెరుగుతుంది తప్పించి, డిఫెన్స్ లో ఉంటే ఖచ్చితంగా డ్యామేజీ అవ్వకతప్పదని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. మొత్తం మీద పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత వేరే లెవెల్లో ఉంటుందని అంచనా వేసిన వారికి నేడు ఆయన నుంచి వస్తున్న స్పందన చూసి డల్ అయినట్లే కనిపిస్తుంది.

# గిద్దలూరులో ఇన్నర్ ఫైట్

ఒంగోలు, మార్చి 18,

గిద్దలూరులో ఇంత గొడవ జరుగుతున్నా వైసీపీ పెద్దల మౌనం? ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం కేంద్రంగా.. గత అసెంబ్లీ ఎన్నికల్లో కుండమార్పిడి రాజకీయాలు చేసింది వైసీపీ అధిష్ఠానం. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబును మార్కాపురం అభ్యర్థిగా ప్రకటించింది. అక్కడితో ఆగక మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డిని.. గిద్దలూరు కేండేట్ గా ప్రకటించింది. ఆయా అభ్యర్థులకు ఇష్టమున్నా లేకున్నా తాంబూలాలిచ్చేశాం తన్నుకు ఛావండంటూ వదిలేసింది. దీంతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోయారు ఆయా వర్గాల వారు. చేసేది లేక.. ఆ ఎన్నికల్లో అలా పోటీ చేశారు కూడా.జగన్ అప్లై చేసిన ఈ కుండమార్పిడి ఫార్ములా.. ఇటు గిద్దలూరు, అటు మార్కాపురం రెండు సెగ్మెంట్లలో వర్కవుట్ కాలేదు. ఈ రెండు నియోజకవర్గాల్లో ఘోర పరాజయం పాలైంది వైసీపీ. ఓటమి తర్వాత అన్నా రాంబాబు, నాగార్జున రెడ్డి.. తాము పోటీ చేసిన నియోజకవర్గాలకు పూర్తిగా దూరమయ్యారు. ఈ క్రమంలో ఎన్నికల ముగిసి.. 9 నెలలు దాటుతున్నా.. కార్యకర్తల మంచి చెడ్డ.. పట్టించుకునే నాథులే లేకుండా పోయారని సమాచారం. ఈ మధ్య గిద్దలూరు ఆత్మీయ సమావేశంలో కార్యకర్తలు ఇదే విషయంపై భగ్గుమన్నారు కూడా. అంతే కాదు ప్రస్తుత గిద్దలూరు ఇంచార్జిగా ఉన్న నాగార్జున రెడ్డి మాకు వద్దే వద్దంటూ.. నినాదాలు హోరెత్తించారటగిద్దలూరు వైసీపీ ఇంచార్జిగా తిరిగి మాజీ ఎమ్మెల్యే రాంబాబుకే ఇవ్వాలనీ డిమాండ్ చేశారట. లేకుంటే స్థానిక నేతలకు ఈ బాధ్యత అప్పగించాలని డిమాండ్ చేస్తున్నాయట స్థానిక ఫ్యాను పార్టీ వర్గాలు. నియోజకవర్గంలో లేని, ఉండటానికే ఇష్టపడని.. నేతకు ఈ పోస్టు అప్పగించడంలో అర్థమే లేదని వాపోవడమూ కనిపిస్తోందట. జగన్ అసంబద్ధ నిర్ణయాలతో పార్టీ అడ్రెస్ గల్లంతయ్యే ప్రమాదమూ లేక పోలేదన్న హెచ్చరికలూ అందుతున్నాయట. ఈ దిశగా కొందరు ఓపెన్ గానే మాట్లాడుతున్నట్టు సమాచారం.ఇదిలా ఉంటే నాగార్జున రెడ్డి నిర్వహించిన ఒక సమావేశానికి కొందరు వైసీపీ లీడర్లు హాజరు కాలేదట. నాగార్జున రెడ్డి సైతం వీరిని కావాలనే ఆహ్వానించలేదట. గత ఎన్నికల్లో వైసీపీలోనే ఉంటూ.. టీడీపీ అభ్యర్థి అశోక్ రెడ్డికి వీరు సపోర్ట్ చేశారనీ. అందుకే వీరిని పిలవలేదన్న కామెంట్లు వినిపిస్తున్నాయట. ఎవరికైతే ఆహ్వానాలు అందలేదో.. వారు అధిష్టానానికి ఈ విషయమై ఫిర్యాదు కూడా చేశారట. నాగార్జున రెడ్డి ఒంటెత్తు పోకడల వల్లే వైసీపీ 600 ఓట్ల తేడాతో ఓడిపోవల్సి వచ్చిందని.. తమ కంప్లయింట్ లో వీరు ప్రముఖంగా ప్రస్తావించారట. అందుకే ఆయన్ను తిరిగి మార్కాపురానికి పంపించేయాలని వీరు రాసిన లేఖలు ప్రెజెంట్ హాట్ టాపిగ్గా మారాయట.సలే అధికారం లేక ఆపసోపాలు పడుతుంటే.. ఈ గ్రూపు గొడవలేంటని వైసీపీ పెద్దలు తలలు బాదుకుంటున్నారట. ఇటు అన్నా రాంబాబుకు గిద్దలూరులో 15 ఏళ్ల అనుబంధముంది. ఇక గిద్దలూరు నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగానూ గెలిచారు. కాబట్టి.. స్థానిక వైసీపీలోని ఒక వర్గం.. మళ్లీ ఆయనే రావాలని కోరుకుంటున్నారట. తనకు రాజకీయ భవిష్యత్తునిచ్చిన గిద్దలూరులో.. రీ ఎంట్రీ ఇస్తే బాగుంటుందని.. రాంబాబు కూడా అనుకుంటున్నట్టు ఆయన అనుచర వర్గాల సమాచారం. రాంబాబు అయితేనే ఇటు ఆర్థికంగా అటు రాజకీయంగానూ బలమైన నేత గా నిలబడగలరనీ. తమకు అండగానూ ఉండగలరనీ.. వీరు భావించడం వల్లే.. అధిష్టానానికి ఈ దిశగా లేఖలు రాస్తున్నారట.గిద్దలూరు వైసీపీలోని మరో వర్గం మాత్రం.. స్థానిక రెడ్డి నేతలకే ఇంచార్జి బాధ్యతలు అప్పగించాలని కోరుతోందట. ఈ రేసులో.. ఎన్నారై నేత ఐవీ రెడ్డి, కడప వంశీధరరెడ్డి, పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఉన్నారట. ప్రస్తుతానికి వస్తే.. గిద్దలూరు ఇంచార్జిగా ఉన్న నాగార్జున రెడ్డి ఎవరూ చెప్పకుండానే.. మార్కాపురానికి పరిమితమయ్యారట. దీంతో తాము అతీ గతీ లేని అనాథలమయ్యామనీ వాపోతున్నారట ఫ్యాను పార్టీ కార్యకర్తలు. ఐవీ రెడ్డి అయితే గతంలో గిద్దలూరు వైసీపీ బాధ్యతలు చూశారు. దానికి తోడు ఎన్నారై కూడా కావడం.. గిద్దలూరు లోకల్ పర్సన్ అవడంతో.. ఈయనే బెస్ట్ అంటూ.. ఓ వర్గం ఇప్పటికే అధిష్టానానికి సూచిస్తోందట. ఐవీ రెడ్డి సైతం.. పార్టీ అగ్రనాయకత్వం ఇంచార్జి బాధ్యతలు తనకే ఇస్తారని చెప్పుకుంటున్నారట.ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒక్క ఒంగోలు కు తప్ప.. మిగిలిన 11 సెగ్మెంట్లలోనూ అభ్యర్థుల మార్పు చేర్పులు జరిగాయి. ప్రస్తుతం గొడవ గొడవగా ఉన్న గిద్దలూరు నియోజకవర్గాన్ని టచ్ చేస్తే మిగిలిన అన్నిటిలోనూ డిమాండ్లు వెల్లువెత్తుతాయి. దీంతో మొత్తం తారుమారు చేయాల్సి వస్తుందని భయపడుతున్నారట.. వైసీపీ పెద్దలు. అసలే వలసల కారణంగా.. లీడర్లు కరవైన ఈ సిట్యువేషన్లో.. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం మార్చడానికి మీనమేషాలు లెక్కిస్తున్నారట అధిష్టానం పెద్దలు. అందుకే గిద్దలూరులో ఇంత పెద్ద గొడవ జరుగుతున్నా చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారట. దీంతో గిద్దలూరు వైసీపీ కేడర్ కి ఏం చేయాలో పాలు పోవడం లేదని సమాచారం.

# భోగాపురం ఎయిర్ పోర్టులో అపశృతి

విజయనగరం, మార్చి 18

విజయనగరం జిల్లాలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనుల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. నిర్మాణ పనుల్లో ప్రమాద ఘటనలో ఓ వ్యక్తి చనిపోయాడు. భోగాపురం విమానాశ్రయం లోపల రహదారుల నిర్మాణం చేపడుతున్నారు. అయితే రోడ్ల నిర్మాణానికి బండరాళ్లు అడ్డుగా రావటంతో వాటిని తొలగించే పనులు చేపట్టారు. అందులో భాగంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం లోపలి ప్రాంతంలో బండరాళ్లను బాంబులు పెట్టి పేల్చేందుకు ప్రయత్నించారు. అయితే ఈ సమయంలో ఒక్కసారిగా బ్లాస్టింగ్ జరగటంతో రామచంద్రపేటకు చెందిన బోర కొత్తయ్య అనే వ్యక్తి చనిపోయాడు. ఘటనలో బోర కొత్తయ్యకు తీవ్ర గాయాలు కాగా.. ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు.మరోవైపు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని 2026 జూన్ నాటికి అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే భోగాపురం ఎయిర్‌పోర్టుకు అనుసంధానం చేస్తూ 15 రహదారుల నిర్మాణానికి అధికారులు ప్రతిపాదించారు. ఈ విషయాన్ని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని.. వీఎంఆర్డీఏ పరిధిలోని అన్ని నియోకజవర్గాల్లోనూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు. ప్రతిపాదించిన 15 రహదారుల్లో ఇప్పటికే మారికవలస రహదారి నిర్మాణం పూర్తైందని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ వెల్లడించారు. వచ్చే ఏడాది జూన్ నాటికి మిగతా వాటిని పూర్తిచేస్తామన్నారు.భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని 2200 ఎకరాలలో నిర్మిస్తున్నారు. మూడు దశల్లో ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు చేపడుతున్నారు. మొదటి దశలో ఏడాదికి 60 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేలా నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రెండో దశలో ఈ సంఖ్యను రెట్టింపు చేయనున్నారు. ఇక మూడో దశలో మరో 60 లక్షల మంది ప్రయాణికులు అంటే.. ఏడాదికి కోటీ 80 లక్షల మంది రాకపోకలు సాగించేలా ఎయిర్‌పోర్టు సామర్థ్యాన్ని పెంచనున్నారు. రూ.4592 కోట్లతో మొదటి విడత పనులు చేస్తున్నారు. 2023 మే నెలలో ఈ పనులకు శంకుస్థాపన జరగ్గా.. వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేసేలా కేంద్ర పౌర విమానయాన శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది.

# సామర్లకోట దగ్గర ఆర్వోబీ

రాజమండ్రి, మార్చి 18, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా స్టేట్ హైవేలు, నేషనల్ హైవేలు, బ్రిడ్జిలు, ఆర్వోబీలు, ఫ్లై ఓవర్లపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కీలకమైన ఆర్వోబీకి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఇకపై గంటల తరబడి పడిగాపులు కాయాల్సిన పని లేకుండా.. సామర్లకోట రైల్వే గేటు దగ్గర వాహనదారుల నిరీక్షణకు తెర పడనుంది. రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ)కి కేంద్రం సానుకూలంగా స్పందించింది. ఈ మేరకు భూ సేకరణతో పాటుగా పలు ఇతర అంశాలపై అధికారులు ఫోకస్ పెట్టారు.ప్రతి రోజూ రాజమహేంద్రవరం, కాకినాడ మార్గాల నుంచి వచ్చే వాహనాలు సామర్లకోట మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. ఇన్ని రోజులు ఈ రాకపోకలు సాగించడానికి కష్టాలుపడ్డారు.. ఆర్వోబీ రావడంతో వాహనదారులకు విముక్తి కల్పించడానికి ఆర్వోబీ నిర్మించేందుకు కేంద్రం ఓకే చెప్పింది. గతంలోనే రైల్వే గేటు దగ్గర బ్రిడ్జి నిర్మించాలని ప్రజాప్రతినిధులు కేంద్రాన్ని కోరారు, ప్రతిపాదనలుకూడా పంపారు. కాకినాడ జనసేన పార్టీ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ సామర్లకోట ఆర్వోబీ గురించి చర్యలు తీసుకోవాలని ఇటీవల కోరడంతో రైల్వే శాఖ నుంచి సానుకూలత వచ్చింది.ఈ ఆర్వోబీ అందుబాటులోకి వస్తే.. రైల్వే గేటు దగ్గర వాహనదారుల నిరీక్షణకు చెక్ పడుతుందంటున్నారు. ఈ మేరకు ఆర్వోబీ నిర్మించడానికి స్థల సేకరణ చేయాలని, పనులకు సంబంధించి ప్రతిపాదనలు సమర్పించాలని రైల్వే ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. 'గేటు సకాలంలో పడకపోవడం వల్ల సిగ్నల్ వ్యవస్థకు ఇబ్బంది కలిగేది.. ఫలితంగా రైళ్ల రాకపోకలకు సాంకేతిక సమస్యలు ఎదురయ్యేవి. త్వరలో నిర్మించే ఆర్వోబీతో ఈ ఇబ్బందులు తొలగుతాయని' అన్నారు. ఈ ఆర్వోబీ పూర్తి చేస్తే వాహనదారుల కష్టాలు తొలగిపోతాయంటున్నారు.ఈ సామర్లకోట రైల్వే గేటు దగ్గర ప్రజలునిత్యం నరకం అనుభవిస్తున్నారు.. గేటుపడితే చాలు వాహనాలు మొత్తం అక్కడ నిలిచిపోతున్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలోనే ఎప్పటి నుంచో ఇక్కడ ఆర్వోబీ నిర్మించాలనే డిమాండ్ వినిపిస్తోంది. మొత్తానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# విద్యార్థులపై కుక్కల దాడి..తీవ్ర గాయాలు

రాజన్న సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లాలో కుక్కలు రెచ్చిపోయాయి. చిన్న బోనాల సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లో విద్యార్థులపై దాడి చేశాయి. కుక్కల దాడిలో ఐదవ తరగతి విద్యార్థిని గొట్టె ముక్కుల సువర్ణ తీవ్రంగా గాయపడగా సిబ్బంది వెంటనే సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. వీర్నపల్లి మండలం అడవిపదిర గ్రామానికి చెందిన విద్యార్థిని కుక్కల దోడిలో తీవ్రంగా గాయపడడంతో పేరెంట్స్ తో పాటు విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# బీజాపూర్ జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన 19 మంది మావోయిస్టులు

బీజాపూర్

బీజాపూర్ జిల్లా పోలీసుల ఎదుట 19 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఎస్పీ జితేంద్ర కుమార్ సమక్షంలో లొంగిపోయిన 19 మందిపై 29 లక్షల రివార్డులున్నాయి. లొంగిపోయిన వారంతా ఏవోబీ, పామేడ్ ఏరియా కమిటీకి చెందిన మావోయిస్టులు. గత కొంతకాలంగా మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న వీరు పలు విధ్వంసకర సంఘటనల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్నట్లు పోలీసులు వెల్లడించారు. తక్షణ ఆర్థిక సహాయం కింద లొంగిపోయిన 19 మందికి ఒక్కొక్కరికి పాతిక వేల రూపాయల చొప్పున అందజేసారు.

# పోలీసులు పై రాళ్ల దాడి చేసిన వైసీపీ కార్యకర్తలు

నందిగామ

వైకాపా కార్యకర్తలు పోలీసులపై రాళ్ల దాడికి దిగారు. పెనుగంచిప్రోలు లక్ష్మీ తిరుపతమ్మ తిరునాళ్ళలో ఘటన జరిగింది. టిడిపి, వైసిపి వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. పోలీస్ స్టేషన్ సెంటర్ లో వైసిపి ప్రభ బండ్లను ఎక్కువసేపు ఆపి, టిడిపి ఎడ్లబండ్లను పోలీసులు పంపడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో వైసీపీ కార్యకర్తలు పోలీసుల పై రాళ్లదాడి చేసారు. ఒక ఏఎస్ఐ, నలుగురు కానిస్టేబుల్స్ కి తీవ్ర గాయాలుఅయ్యాయి. గాయపడ్డ వారిని నందిగామ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కార్యక్రమం

## నకిలి విత్తనాలు పట్ల జాగ్రత్తగా ఉండాలి వ్యవసాయ అధికారి కే.సుష్మ

తాండూర్ తాండూరు మండలం కొత్తపల్లి రైతు వేదిక లో మంగళవారం రోజున పంట మార్పిడి విధానంపై,నకిలీ విత్తనాలపై తాండూర్ మండల వ్యవసాయ అధికారిని సుష్మా ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారులు చెప్పే సూచనలు పాటిస్తే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. పంట మార్పిడి, వివిధ పంటల యాజమాన్య పద్ధతులు ,నకిలీ పత్తి విత్తనాల మీద రైతులకు క్షుణ్ణంగా వివరించడం జరిగిందని రైతులు తమ పంటలను సాగు చేసుకునేటప్పుడు మేము చెప్పే సూచనలు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా పాటించాలన్నారు. పంట మార్పిడి లో భాగంగా రైతులు ఎక్కువగా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు .రైతులు నకిలీ విత్తనాలు పెట్టి మోసపోవద్దని ఫెర్టిలైజర్ దుకాణాల్లో వ్యవసాయానికి సంబంధించి ఏ మందు డబ్బాలను తీసుకున్న కచ్చితంగా రసీదు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శంకర్, ధనలక్ష్మి, ఏఈఓ వెంకటేష్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం-మల్లేశం,ప్రణవ

హుజురాబాద్:) రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతీ,యువకులకు చేయూత అందిస్తున్నామని అలాగే హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేసి పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా తయారుచేస్తామని కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేషం,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు హుజురాబాద్ పట్టణంలోని గ్రంథాలయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ తో కలిసి సందర్శించారు.

వసతులపై ఆరా తీశారు.1994లో మాజీ ఎంపీ స్వర్గీయ వొడితల రాజేశ్వర్ రావు చేతుల మీదుగా ప్రారంభం కాగా మరల ప్రణవ్ చేతుల మీదుగా అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నామని, పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఇరువురు పరిశీలించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీలో మీడియా పాయింట్ వేదికగా ఆరోపణలు చేసిన కౌశిక్ రెడ్డి వార్డు మెంబర్ కి ఎక్కువ ఎమ్మెల్యే కి తక్కువ అని, హుజురాబాద్ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెడితే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. స్థాయి గురించి మాట్లాడే కౌశిక్ రెడ్డి నీ స్థాయి ఏంటో తెలుసుకోవాలని సొంత ఇమేజ్ తో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యారని అది గమనించాలని హితవు పలికారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కేసీఆర్ గురించి ఏమన్నాడో సామాజిక మాధ్యమాల్లో ఇంకా ఉన్నాయని వాటిని గుర్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వకపోతే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవాడా అని అప్పుడు మీ పరిస్థితి ఎంటో ఆలోచించుకోవాలని అన్నారు.

# గుంటూరు వైసీపీలో ప్రత్యేక కుంపట్లు

గుంటూరు, మార్చి 18,

కావటి తప్పుకోవడంతో మిగిలిన వైసీపీ లీడర్లలో అయోమయంగుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా కావటి మనోహర్ నాయుడు రాజీనామా చేశారు.. కలెక్టర్ కి తన రిజైన్ లెటర్ పంపించారు మనోహర్ నాయుడు. ప్రస్తుతం కావటి రాజీనామా వ్యవహారం గుంటూరు రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కావటి కార్పొరేషన్‌లో తనకు తీవ్ర అవమానం ఎదురవుతోందని.. వాపోయారు. ఈ అవమానాలు, నిందలు, పరాభవాలను ఎదుర్కొనే ఆత్మస్థైర్యం తనకు లేదని అన్నారు. తాను ఎదుర్కొన్న అవమానాలు, పరాభవాలు గతంలో ఏ మేయర్ గానీ, ఏ ఛైర్మన్ గానీ చూసి ఉండరని చెప్పుకొచ్చారు.ఫ్యూచర్ లో ఇలాంటి పరిస్థితి మరెవరికీ రాకూడదని తాను కోరుకుంటున్నట్టు చెప్పారు కావటి. పార్టీ మార్పు పైనా క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోన్న పరిస్థితుల్లో తాను జగన్ తోనే ఉన్నట్టుగా చెప్పుకొచ్చారు.ఇవన్నీ ఇలా ఉంటే.. కావటి ఈ నిర్ణయం తీస్కోవడం వెనక అసలు సమస్యేంటని చూస్తే.. 2021లో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ పార్టీ నుంచి కావటి మనోహర్ నాయుడు మేయర్ గా ఎన్నికైన సంగతీ తెలిసిందే. ఇంకో ఏడాది పాటు పదవిలో కొనసాగాల్సి ఉంది కావటి మనోహర్ నాయుడు. ఈలోపే ఆయన తన పదవి నుంచి తప్పుకోవడంలో అసలు కారణం.. స్టాండింగ్ కమిటీ వ్యవహారశైలిగా చెప్పుకుంటున్నారు. కొందరు వైసీపీ కార్పొరేటర్లు.. టీడీపీ, జనసేన తీర్థం పుచ్చుకోవడం వల్ల.. కమిటీ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు ఆ రెండు పార్టీలకే దక్కాయి. ఈ కమిటీకి మేయరే చైర్మన్ గా వ్యవహరిస్తున్నా.. ఆయనకు తగిన సమాచారమివ్వడం లేదని సమాచారం. ఇందులో మనోహర్ నాయుడిపై అవిశ్వాసం సైతం పెట్టే అవకాశాలు కనిపిస్తున్నట్టు చెబుతున్నారు. స్టాండింగ్ కమిటీలో వైసీపీకి మెజార్టీ లేక పోవడం వల్ల.. ఈ తీర్మానం కూటమి నెగ్గడం ఒక లాంఛనంగా భావిస్తున్నారు. అందుకే కావటి ఇలా అర్ధాంతరంగా ఎవరికీ చెప్పకుండానే రిజైన్ చేసినట్టు అంచనా వేస్తున్నారు.మేయర్ గా కావటి మనోహర్ నాయుడు రాజీనామా ప్రకటన ఇటు వైసిపి వర్గాల్లోనే కాదు.. అటు టిడిపి నేతల్లోనూ షాకింగా మారిందట. ఈ హఠాత్ పరిణామానికి ప్రత్యర్థి వర్గాల్లోనూ చర్చకు తెరలేపిందట. ప్రస్తుతం నడుస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగంలో.. తనకు కనీస ప్రోటోకాల్ ఇవ్వడం లేదనీ. ఆఫీసు సిబ్బంది ఎప్పుడు వస్తారో రారో కూడా తెలియని గందరగోళ పరిస్థితుల్లోనే తాను రిజైన్ చేస్తున్నట్టు చెబుతున్నారాయన.అయితే ఇలాంటి చిన్న చిన్న విషయాలకే రాజీనామా చేయాల్సిన అవసరమేంటన్నది ఇప్పుడో ప్రశ్నగా మారింది. కనీసం తన సొంత పార్టీ లీడర్లతో కూడా ఆయన సంప్రదింపులు జరిపినట్టే కనిపించడం లేదని అంటున్నారు. జిల్లా అధ్యక్షుడు అంబటి తో కూడా చెప్పినట్టు లేదని చెబుతున్నారు. ఇదెక్కడి విడ్డూరమో అర్థం కావడం లేదని వాపోతున్నారట సగటు గుంటూరు వైసీపీ కార్యకర్త.మేయర్ రాజీనామా పూర్తి వ్యక్తిగతంగా కనిపిస్తోందనీ ఒక అంచనాకు వస్తున్నారు. ఇటు మేయర్ రాజీనామా ప్రకటన వెనక కూటమి నేతల మైండ్ గేమ్ కూడా ఉందని అంటున్నారు. ఈ మేరకు వీరు సక్సెస్ అయినట్టుగానూ భావిస్తున్నారు. మేయర్ పీఠంపై ఇప్పటికే కూటమి నేతల్లో కొందరికి కుతూహలం పెరిగినట్టు సమాచారం. మెజార్టీ జఅఖ కార్పొరేటర్లు కూటమిలోకి రప్పించేందుకు ఓ సీనియర్ కార్పొరేటర్ పెద్ద ఎత్తున ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ విషయం తెలియడంతోనే మేయర్ ముందుగా రాజీనామా ప్రకటన చేశారనీ లెక్కిస్తున్నారు. దీంతో కొత్త మేయర్ ఎన్నిక నల్లేరు పై నడకేనని ఫీలవుతోందట సదరు కూటమి నేత వర్గం.ఇటు కూటమి టచ్ లో ఉన్న వైసీపీ లీడర్ల సంగతి అలా ఉంచితే.. పార్టీనే నమ్ముకున్న వారి పరిస్థితేంటన్నది అయోమయంగా మారిందట. తమకెంతో కావలిగా ఉంటాడని భావించిన మనోహర్ నాయుడు.. ఇలా చేతులెత్తేడం ఏమీ బాగోలేదని లోలోన కుమిలిపోతున్నారట. ఆయన భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందో లేదో తెలీదు కానీ తమ పరిస్థితి మాత్రం కుడితిలో పడ్డ ఎలుకలా తయారైందని వాపోతున్నారట.

# పురమిత్రలో యాప్‌తో ఎన్నో ప్రయోజనాలు, అందుబాటులో 150 పౌరసేవలు

కాకినాడ, మార్చి 18, (

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు సేవలందించేందుకు కొత్త అన్వేషణలు చేస్తోంది. ఇప్పటికే వాట్సాప్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అనే పౌరసేవలను అందిస్తుంది. మరోవైపు రాష్ట్ర పురపాలక మంత్రిత్వ శాఖ ప్రజలకు సేవలను అందించేందుకు "పుర మిత్ర" యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. పట్టణ ప్రాంతాల్లో ఉండేవారు పౌర సేవలను సులువుగా పొందేందుకు యాప్ ఉపయోగ పడుతుందని రాష్ట్ర పురపాలక మంత్రిత్వ శాఖ చెబుతోంది. ఈ యాప్‌తో ప్రజలకు సమయం ఆదా అవుతుంది.రాష్ట్రంలోని 95 మున్సిపాలిటీలు ఉన్నాయి. అందులో 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 78 మున్సిపాలిటీలు ఉన్నాయి. ఆయా పట్టణాల్లో ఉండే ప్రజలు పౌర సేవల కోసం మున్సిపల్ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వచ్చేది. గంటల తరబడి క్యూ లైన్లలో వేచి ఉండాల్సి వచ్చేది. అయితే గత వైసీపీ ప్రభుత్వ హయంలో సచివాలయాలు ఏర్పాటు తరువాత, మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిరిగే వారి శాతం తగ్గింది. ఏ అవసరం వచ్చిన తమ సచివాలయానికి వెళ్లి పనిచేసుకునేవారు. ప్రజలకు అది కాస్త ఉపశమనంగానే ఉండేది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత డిజిటల్ సేవలను విస్తృతం చేసేందుకు సిద్ధపడింది.మున్సిపల్ కార్యాలయాలకు, గ్రామ సచివాలయాలకు రోజుల తరబడి తిరగాల్సిన పనిలేకుండా, గంటల తరబడి పడిగాపులు కాయాల్సిన అవసరం లేకుండా ఇంట్లో ఉండే అన్ని సేవలను పొందే విధంగా రాష్ట్ర పురపాలక మంత్రిత్వ శాఖ కొత్త యాప్‌ను తీసుకొచ్చింది. "పుర మిత్ర" యాప్ ఇక నుంచి ప్రజలకు పౌర సేవలను అందించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీతో రూపొందించిన ఈ యాప్‌లో పలు సేవలు పొందే వీలు కల్పించింది.తమ సమస్యను రోజుల వ్యవధిలోనే పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటారు. సమస్యను పంపేందుకు యాప్‌లో ఫీచర్స్ కూడా పొందుపరిచారు. మన చుట్టూ ఉన్న సమస్యను ఫోటో తీసి, వాయిస్ రికార్డుతో అక్షరాలను టైప్ చేసి పంపించే విధంగా యాప్‌ను తయారు చేశారు. పంపిన సమస్య, ఆ సమాచారం నేరుగా సంబంధిత విభాగాధికారికి వెళుతుంది. పరిష్కారం చూసేందుకు కనీసం మూడు నుంచి 15 రోజులు, లేదా 30 రోజుల వ్యవధి నిర్ణయించారు. సమస్య తీవ్రతను బట్టీ ఆయా రోజుల్లోపు పరిష్కారం చేస్తారు.రెవెన్యూ, ప్రజారోగ్యం, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్ ఇలా 150 రకాల పౌర సేవలు "పుర మిత్ర" యాప్‌లో అందుబాటులో ఉంటాయి. పన్ను చెల్లింపులు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, వివాహ ధ్రువీకరణ పత్రాలు ఇలా అన్ని చెల్లింపులు ఇందులోనే చేసుకునే అవకాశం ఉంది. ఈ యాప్ ద్వారా రాష్ట్రంలో ఏ మున్సిపాల్టీలోనైనా కంటికి కనిపించిన సమస్యను పరిష్కారం చేసుకోవచ్చు. కావాల్సిన సేవలను పొందవచ్చు. మనం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు ప్రయాణాలు చేసేటప్పుడు ఆయా పట్టణాల్లో ఉన్న సమస్యను కూడా యాప్ ద్వారా ఫిర్యాదు చేసే సౌలభ్యం ఉంది.ఆ సమస్య పరిష్కారానికి సంబంధించి మనకు తెలియజేస్తారు. సంబంధిత అధికారి గడువులోగా సమస్య పరిష్కరించాలి. పరిష్కారం అయిన ఫోటోను యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇందుకు యాప్‌లో సమస్య పురోగతి తెలుసుకునేందుకు వీలు కల్పించారు. అధికారి సందించకపోతే, పై స్థాయి అధికారికి వెళ్లి, చివరికి బియాండ్ ఎస్ఎల్‌లోకి వెళ్లి ఆ అధికారిని బాధ్యుడిగా చేస్తుంది."పుర మిత్ర" యాప్‌ను ప్లేస్టోర్‌లోకి వెళ్లి డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆ తరువాత దాన్ని ఇన్‌స్టాల్ చేసుకోవాలి. అప్పుడు ఓపెన్ బటన్‌ను క్లిక్ చేస్తే ఓపెన్ అవుతుంది. అందులో వివిధ ఫీచర్స్ ఉంటాయి. తెలుగులోనే ఉంటుంది. కనుక యాప్ ఉపయోగించడం చాలా సులువు. ప్రతి ఒక్కరూ యాప్‌ను ఉపయోగించే విధంగా డిజైన్ చేశారు. అలాగే సమస్యల పరిష్కారాలపై అభిప్రాయాలు కూడా తీసుకుంటారు.

# నల్లమలలో యురేనియం తవ్వకాలు.. అందోళనలో స్థానికులు

నల్గొండ

పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి మధ్య జరుగుతున్న ఒక కీలకమైన పోరాటంకు నల్లమల ప్రజలు సిద్ధమవుతున్నారు.తమ ఉనికి కే కాదు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు పెను ప్రమాదం పొంచివుందని స్పష్టం చేస్తున్నారు.నల్లమల అడవుల్లో యురేనియం నిల్వలు ఉన్నట్లు తెలుసుకున్న కేంద్ర ప్రభుత్వం నిక్షేపాలను గుర్తించేందుకు అనుమతి ఇచ్చింది.నల్లమల అడవిలోని కుంచోని మూల నుంచి పదర వరకు మొదటి బ్లాక్లో 38 చదరపు కిలో మీటర్లు, పదర నుంచి ఉడిమిల్ల వరకు రెండో బ్లాకులో మరో 38 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నాలుగు వేల బోర్లు వేసి, నమూనాలు సేకరించేందుకు భారత అణుశక్తి సంస్థ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఈ మేరకు అనుమతులు రావడంతో నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ కు ఎగువభాగంలో అచ్చంపేట, అమ్రాబాద్ అటవీశాఖ అధికారులు,అణు సిబ్బంది కలిసి వారం రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. డ్రిల్లింగ్యంత్రాలు తీసుకు వచ్చేందుకు రూట్మ్యాప్ సిద్ధం చేశారు.నల్లమల అభయారణ్యం లో యురేనియం అన్వేషణ, వెలికితీత కు ప్రత్యేక హెలిక్యాప్టర్ లు రంగంలోకి దింపారు.సమీప గ్రామాల ప్రజలకు తెలియకుండానే ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. ఆలస్యంగా తెలుసుకున్న అ ప్రాంత ప్రజలు పచ్చని అడవిలో విధ్వంసం సృష్టించొద్దంటు పోరాటానికి పిలుపు నివ్వడంతో యూరినియం నిక్షేపాల వెలికితీత అంశంకు తాత్కాలిక బ్రేక్ పడింది.

నల్లమల అడవులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నాయి. ఇవి తూర్పు కనుమల్లో భాగం. ఇక్కడ అరుదైన వృక్ష, జంతు జాతులు ఉన్నాయి. ఈ అడవుల్లో చెంచు గిరిజనులు నివసిస్తున్నారు. ఈ అడవులు కృష్ణా నదికి నీటిని అందించే ప్రధాన వనరు. నాగార్జున సాగర్ డ్యామ్ కు ప్రధాన నీటి వనరు ఈ అడవులే. ఇక్కడ యురేనియం తవ్వకాలు జరిగితే, ఈ అడవులు, గిరిజనుల జీవనం, కృష్ణా నదిపై ఆధారపడిన లక్షలాది మంది జీవితాలు ప్రమాదంలో పడతాయి." యురేనియం వెలికితీత ఈ ప్రాంత జీవ వైవిధ్యానికి, తెలుగు జాతికి, ప్రజల ఆరోగ్యంపై కూడా ఎన్నటికీ తీరని చేటు చేస్తుందని స్థానికుల అందోళన.

=====================

# యంత్రాలను మరమ్మత్తులు చేపించకుంటే ఓసిని స్తంభింప చేస్తాం

**-- ఆర్జి 2 వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్**

**-- మంగళవారం ఓసిపి త్రీ రిలే "ఏ" లో పర్యటన**

**--- సమస్యలను విన్నవించుకున్న కార్మికులు**

**యాజమాన్యం ఒప్పించి సమస్యలు పరిష్కరించుకుందాం**

ఓపెన్ కాస్ట్ ల ద్వారా సింహభాగం ఉత్పత్తిని తీసుకుంటూ అందులో నడిచే యంత్రాలకు మరమ్మత్తులు చేపించకుండ, కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు,తక్షణవే యంత్రాలను మరమ్మత్తులు చేపించని యెడల ఓసిని స్తంభింప చేస్తామని ఐఎన్టియుసి ఆర్జి 2 ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ హెచ్చరించారు. ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ గారి ఆదేశాల మేరకు ఐ ఎన్ టి యు సి కేంద్ర ప్రధాన కార్యదర్శి ఎండి అక్రమ్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఐ సంపత్ రెడ్డి, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాలిగామ మల్లేష్, బ్రాంచ్ సెక్రటరీలు కొంగర రవీందర్,ఆకుల రాజిరెడ్డిలతో కలిసి ఆయన మంగళవారం ఓసిపి త్రీ రిలే ఏ లోని పలు సెక్షన్ల కార్మికులను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఉత్పత్తి మీద ఉన్న ధ్యాస కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయడంలో లేదని ఆయన మండిపడ్డారు×బంగారు కత్తి అని మెడ కోసుకున్నట్టు, ఉత్పత్తి కోసం నా కార్మిక అన్నల ప్రాణాలను బలి తీసుకుంటారా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యంత్రాలు సరిగా ఉంటే ఉత్పత్తి సైతం రెట్టింపు అవుతుందన్నారు. ప్రతి సంవత్సరం ఉత్పత్తి లక్ష్యాలు పెంచుతున్నారు తప్ప, నూతన యంత్రాలను అవసరమైన మేరకు తీసుకురావడం లేదన్నారు. ఓసిపి లో హాల్ రోడ్ల పరిస్థితి మరి దయనీయంగా ఉన్నాయన్నారు. నడుము నొప్పులతో కార్మికులు సతమతమవుతున్నారన్నారు. యజమాన్యం సమస్యలపై స్పందించకుండా ఇదే ధోరణిని అవలంబిస్తే,ఓసిపి త్రీ కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే మంత్రి శ్రీధర్ బాబును, ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్,మన డైనమిక్ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ను సైతం రంగంలోకి దింపి యాజమాన్యంను ఒప్పించి మన సమస్యలను పరిష్కరించుకుందామని ఆయన కార్మికులకు భరోసనిచ్చారు ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు లింగమూర్తి, బ్రాంచ్ సెక్రటరీ ఆకుల రాజిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల శ్రీనివాస్,మల్లికార్జున్. ముఖ్య నాయకులు గజ్జి ఓదెలు, శేషు కుమార్, రమేష్ రెడ్డి, లక్ష్మణరావు, శ్రీ శ్రీనివాస్, బిఎస్ రావు, ఎస్.కె నయీమ్, జి నర్సయ్య, ఎస్ చిన్నన్న,, బిల్లా శ్రీనివాస్ రెడ్డి, జి శ్రీనివాస్ రెడ్డి, మండే ఓదెలు, పి లక్ష్మీనారాయణ, జి వెంకట్రామిరెడ్డి, ఎం రాజయ్య తో పాటు తదితర నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వడ దెబ్బ అవగాహన గురించిన బ్యానర్స్, పోస్టర్స్ ను ఆవిష్కరించిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్

తిరుపతి, మార్చి 18 :

ప్రజలందరూ వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ తెలిపారు.బుదవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఛాంబర్ నందు వడ దెబ్బ అవగాహన గురించిన బ్యానర్స్, పోస్టర్స్ ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ ఆవిష్కరించారు.

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ.. వేసవి దృష్ట్యా అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలందరూ వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎండ వేళ ఇంటి పట్టునే ఉండాలని బయటికి వెళ్ళాల్సి వస్తే గొడుగు, టోపి, తలపాగా వంటివి తలకు రక్షణ గా ధరించాలని సూచించారు. ద్రవ పదార్థాలు, పళ్ళరసాలు, ఉప్పు కలిపిన మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి అధికంగా తీసుకోవాలని తెలిపారు. నీరసం, కళ్ళు తిరగడం, తల నొప్పి, వాంతులు వంటి వడ దెబ్బ లక్షణాలు ఉంటే అటువంటి వంటి వారిని చల్లటి ప్రదేశం లో ఉంచి వారిని వీలైనంత తొందరగా దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని తెలిపారు. ముఖ్యం గా చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణులు, దీర్ఘ రోగాలతో బాధపడేవారు( హై రిస్క్) వడ దెబ్బ కు గురికాకుండా అప్రమత్తం గా ఉండాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ శాంత కుమారి, డిప్యూటి డిఎమ్ హెచ్ఓ డాక్టర్ మురళీ కృష్ణ, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూప్ కుమార్, జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ మధు బాబు, ఎపిడెమి లాజిస్ట్ డాక్టర్ లావణ్య, డిప్యూటి డెమో కిరణ్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అసెంబ్లీ ప్రాంగణంలో అరుకు కాఫీ ప్రారంభోత్సవం

అమరావతి,అసెంబ్లీ ప్రాంగణంలో అరకు కాఫీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణం రాజు , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి , గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, పలువురు ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణం రాజు రిబ్బన్ కట్ చేసి అరకు కాఫీ స్టాల్‌ను ప్రారంభించారు.

# ఒక్క ఆర్డర్ తో 41దేశాలకు షాక్ ఇచ్చిన ట్రంప్

న్యూఢిల్లీ, మార్చి 18,

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తిరిగి అధికారం చేపట్టిన తర్వాత దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ట్రంప్ ప్రభుత్వం త్వరలో 41 దేశాలపై కఠినమైన ఆంక్షలు విధించాలని పరిశీలిస్తోంది. పదుల కొద్ది దేశాల పౌరుల పై ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశం ఉన్నట్లు ఇంటర్నల్ మెమో డజన్ల కొద్దీ దేశాల పౌరులపై ప్రయాణ నిషేధం విధించే అవకాశం ఉన్నట్లు తన నివేదికలో తెలిపింది. ఇందుకు సంబంధించి ఇంటర్నల్ మెమో ఒకటి బయటికొచ్చింది. ఈ మెమోరాండంలో 41 దేశాల లిస్ట్ ఉంటుంది. ఈ దేశాలన్నింటినీ మూడు వేర్వేరు గ్రూపులుగా విభజించారు. ఈ జాబితాలో పాకిస్తాన్ పేరు కూడా ఉంది. ఇందువల్ల పాక్ పౌరులు ఇక మీదట అమెరికాలో అడుగు పెట్టలేరు. ఫస్ట్ గ్రూపులో 10 దేశాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, సిరియా, క్యూబా, ఉత్తర కొరియా. ఈ దేశాల పౌరులకు వీసాలు పూర్తిగా బ్యాన్ చేయనున్నారు. రెండో గ్రూపులో ఐదు దేశాలు ఉన్నాయి: ఎరిట్రియా, హైతీ, లావోస్, మయన్మార్, దక్షిణ సూడాన్. ఈ దేశాలు పాక్షిక నిషేధాన్ని ఎదుర్కోనున్నాయి. ఇది టూరిజం, స్టూడెంట్ వీసాలతో పాటు ఇతర వలస వీసాలను కూడా ప్రభావితం చేస్తుంది. అయితే కొన్ని సందర్భాల్లో మినహాయింపులు ఉండవచ్చు. మూడో గ్రూపులో బెలారస్, పాకిస్తాన్, తుర్క్మెనిస్తాన్ వంటి దేశాలు సహా 26 దేశాలు ఉన్నాయి. ఈ దేశాల పౌరులకు వీసాలు జారీ చేయడంపై పాక్షిక నిషేధం ఉండనుంది. అయితే, ఈ దేశాలకు 60 రోజుల్లోపు భద్రతా లోపాలను తొలగించే అవకాశం ఇవ్వనున్నాయి. ఈ జాబితాలో మార్పులు సాధ్యమేనని ఓ అమెరికన్ అధికారి తెలిపారు. అంటే ఇంకా కొన్ని కొత్త దేశాలను యాడ్ చేయవచ్చు.. లేకపోతే కొన్ని దేశాలను తొలగించవచ్చు. ప్రభుత్వం ఆమోదం పొందిన తర్వాతే తుది జాబితా రిలీజ్ అవుతుంది. ట్రంప్ పరిపాలన వీసా ఆంక్షలు విధిస్తే అదేమీ కొత్త విధానం కాదు. తన మొదటి టర్మ్ లో డొనాల్డ్ ట్రంప్ ఏడు ముస్లిం మెజారిటీ దేశాల పౌరులపై ట్రావెల్ బ్యాన్ విధించారు. దీనిని 2018లో సుప్రీంకోర్టు సమర్థించింది. అధ్యక్షుడైన వెంటనే డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. ఇది అమెరికాలోకి ఎంట్రీ ఇవ్వాలని అనుకునే విదేశీ పౌరుల భద్రతా తనిఖీలను మరింత కఠినతరం చేయాలని పిలుపునిచ్చింది. ఈ ఉత్తర్వు ప్రకారం మార్చి 21 నాటికి అనేక మంది క్యాబినెట్ సభ్యులను దేశాల జాబితాను సిద్ధం చేయాలని కోరారు. ఆ దేశాల పౌరులట్రావెల్ ను పాక్షికంగా లేదా పూర్తిగా నిషేధించాలని చూస్తున్నారు. స్క్రీనింగ్ ప్రక్రియలో తీవ్రమైన లోపాలు కనుగొన్న దేశాలను చేర్చడానికి ఇది ఉద్దేశించింది. ఇది కాకుండా అక్టోబర్ 2023లో ఇచ్చిన ప్రసంగంలో అమెరికా భద్రత దృష్ట్యా గాజా స్ట్రిప్, లిబియా, సోమాలియా, సిరియా, యెమెన్, ఇతర సున్నితమైన ప్రాంతాల నుండి వచ్చే ప్రజలను నిషేధిస్తానని ట్రంప్ హామీ ఇచ్చారు.

# అభివృద్ధి పై ప్రశ్నిస్తే వ్యక్తిగత దుషణలు చేయడం సరికాదు

## బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సునీల్

ములుగు మార్చి 18,

ఇచ్చిన హామీలు నెరవేర్చలేనప్పుడు అధికార పార్టీ నాయకులు పదవుల్లో కొనసాగడం ఎందుకని చేసిన అభివృద్ధి పనులు ఏంటని ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదు అని బీఆర్ఎస్ ఏటూరునాగారం మండల అధ్యక్షులు గడదాసు సునీల్ అన్నారు. మంగళవారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎండి ఖాజా పాష గారి అధ్యక్షతన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ మరియు మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బీఆరెస్ పార్టీ మండల అధ్యక్షులు గడదాసు సునీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి ప్రజా క్షేత్రం నుండి పారిపోయి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతంపై మొసలి

కన్నీరు కార్చిన సీతక్క కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆమె మంత్రి అయ్యారు సీతక్క ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నో అంశాలపై ప్రశ్నించారు ఇప్పుడు వాటిని పట్టించుకోని పరిష్కరించాలని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని లేకుంటే ప్రజా క్షేత్రంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం కష్టం అవుతుందని ఈ నెల 15 వ తేదీన పత్రిక సమావేశం పెట్టి ఈ నియోజకవర్గంలో జరుగుతున్న అవకతవకలపై మా పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు పత్రికా సమావేశంలో నిలదీయడం జరిగింది. దానిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మడికాయలు దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు లక్ష్మణ్ బాబు పై వ్యక్తి గతంగా దూషణలు చేయడం సరికాదని ఖండించినారు. బీఆర్ఎస్ పార్టీ 9/2 సంవత్సరాల అధికార కాలంలో ఎంత అభివృద్ధి జరిగింది ఎన్నో అంశాలపై ఈ ప్రాంతం ఎంత ఎదిగింది అని ప్రజలకి తెలుసునని సునీల్ అన్నారు.

దుర్గమ్ రమణయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కాలంలో టూరిజం ఎంత డెవలపుమెంట్ అయింది ఎన్ని రోడ్లు వచ్చినయో ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి రోడ్డు సౌకర్యం మరియు మండలాల నుండి మండలాల వరకు డబల్ రోడ్లు ప్రతి గ్రామంలో రోడ్లు నీటి సౌకర్యం 24 గంటల కరెంటు రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారని 14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వల్ల ప్రజలకు ఒరిగింది ఏమి లేదని రమణయ్య విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు నైతిక విలువలు మరిచి వ్యక్తిగత దూషణలు చేస్తే మేము కూడా అంతకంటే రెట్టింపు స్థాయిలో దూషణలు చేస్తామని మీరు భరించలేరని మీరు ఎన్ని నటన కార్యక్రమాలు చేసి ఎన్ని నాటకాలు ఆడి మీరు ఏ స్టేజికి నుంచి ఏ స్టేజ్ కి వచ్చారో తెలంగాణ ప్రజలందరికీ తెలుసునని ఇప్పటికైనా మీరు పద్ధతులు మార్చుకోకుంటే ప్రజా అగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# ఏపీ సర్కార్ బంపర్ ఆఫర్

# పేదల పట్టాల కోసం జీవో 30

విజయవాడ, మార్చి 18

భుత్వ స్థలాలలో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జీవో నెంబర్ 30ను విడుదల చేసింది. పట్టాలు కావాలనుకుంటే గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. అలా దరఖాస్తు చేసుకున్నవారికి అధికారుల పరిశీలన తరువాత పట్టా ఇస్తారు. 2019 అక్టోబర్ 15 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో బీపీఎల్‌కు దిగువన ఉన్న కుటుంబాలు అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చింది. జిల్లా కలెక్టర్లు తహసీల్దార్లకు ఆదేశాలు ఇచ్చారు. తహసీల్దార్లు వీఆర్వోలతో అభ్యంతరం లేని ఆక్రమణలపై పరిశీలన చేయిస్తున్నారు. అలాగే తహసీల్దార్లు వీఆర్వోలు, గ్రామ, వార్డు సర్వేయర్లతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు.

ఆక్రమించుకున్న ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న ఇళ్లలో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న కుటుంబాలను అధికారులు గుర్తిస్తున్నారు. అనంతరం నిబంధనల ప్రకారం అర్హులకు ఇళ్ల స్థలాలకు అధికారికంగా కన్వేయన్స్ డీడ్ మంజూరుకు సిద్ధం చేస్తున్నారు. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం ఇచ్చేలా అర్హులను గుర్తించేందుకు వీఆర్వోలు సర్వే చేస్తున్నారు. జీవితంలో ఒకేసారి ఉచిత ఇంటి పట్టా ఇచ్చేలా విధి విధానాలు రూపొందించారు.

అర్హులు

1. ప్రభుత్వ భూముల్లో ఆర్‌సీసీ, ఆస్బెస్టాస్ పై కప్పులు, ఇటుక గోడలతో నిర్మాణాలను పరిగణిస్తారు.

2. లబ్ధిదారుని కుటుంబంలో ఏ ఒక్కరికీ రాష్ట్రంలో సొంత ఇంటి స్థలం, ఇళ్లు ఉండకూడదు.

3. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ హౌసింగ్ స్కీమ్‌ల్లో లబ్ధిదారుగా ఉండకూడదు.

4. మహిళలు మాత్రమే క్రమబద్ధీకరణకు అర్హులు.

5. బీపీఎల్ కుటుంబ వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.20 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.1.44 లక్షలు మించకూడదు.

6. వ్యవసాయ భూమి 10 ఎకరాల లోపు ఉండాలి.

7. ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు వర్తించదు.

8. నాలుగు చక్రాల సొంత వాహనం ఉండకూడదు.

9.150 గజాలు దాటితే డబ్బులు చెల్లించాలి

పరిశీలన తరువాత అర్హులకు 150 గజాల లోపు డి-పట్టా జారీ చేస్తారు. రెండేళ్ల తరువాత ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తారు. పదేళ్ల కాలపరిమితితో ఫ్రీ హోల్డ్ హక్కులు కల్పించేలా కన్వేయన్స్ డీడ్ ఇస్తారు. 151 గజాలపైన ఉంటే, ఆ లబ్ధిదారులకు ప్రాథమిక భూమి విలువలో నిబంధనల ప్రకారం నిర్ణీత ధరకు కేటాయిస్తారు. రెండు నెలల్లో డబ్బులు ప్రభుత్వానికి చెల్లిస్తే లబ్ధిదారు పేరుతో ఆ భూమిని కేటాయిస్తారు.

దరఖాస్తు ఇలా చేసుకోవాలి

దరఖాస్తును గ్రామ, వార్డు సచివాలయాల్లో అవసరమైన పత్రాలు జత చేసి దరఖాస్తులు అందజేయాలి. ఆధార్ కార్డు, కరెంట్ బిల్లు, రేషన్ కార్డు తదితర సంబంధిత వాటి జిరాక్స్ కాపీలను దరఖాస్తుకు జత చేయాలి. వచ్చిన దరఖాస్తులపై వీఆర్వో, తహసీల్దారు, ఆర్డీవో విచారించి ఉన్నతాధికారులకు నివేదిస్తారు. జిల్లా అధికార కమిటీ తుది నిర్ణయం తీసుకుంటుంది. అప్పుడు దరఖాస్తు చేసుకున్న అర్హులకు పట్టాలు ఇస్తారు. అయితే దరఖాస్తు చేసుకోకపోతే మాత్రం, వాటిని ఆ స్థలాలను ఆక్రమణగా గుర్తించి తొలగిస్తారు. అందుకే అభ్యంతరం లేని ఆక్రమణ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేవారు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతుంది.

# తెలంగాణ సాయుధ పోరాటంలో తుపాకీ పట్టిన తొలిమహిళ మల్లు స్వరాజ్యం.

-నేడు ఆమె వర్ధంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, స్వాతంత్ర సమరయోధురాలు మల్లు స్వరాజ్యం.. ప్రస్తుత సూర్యాపేట జిల్లాలోని కర్విరాల కొత్తగూడెంలో ఓ భూస్వామ్య కుటుంబంలో 1931లో మల్లుస్వరాజ్యం జన్మించారు. వీరికి వందలాది ఎకరాల భూమి కలదు వీరిది భూస్వామ్య కుటుంబం. ఐదో తరగతి వరకే చదువుకున్న ఆమె.. తన సోదరుడు భీమిరెడ్డి నర్సింహారెడ్డి అడుగుజాడల్లో పోరాట పంథాలోకి వచ్చారు. 1945-48 మధ్య మహోజ్వలంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తుపాకీ చేతబట్టి ఎందరో మహిళలకు ప్రేరణగా నిలిచారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రజల్ని కదిలించేలా సభలు నిర్వహించేవారు. ఆనాటి రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా బతుకమ్మ పాటలతో ఉగ్రూతలూగించే ఉపన్యాసాలతో మహిళల్ని చైతన్యపరచడంలో కీలక పాత్ర పోషించారు. ఆమె నైజాం సర్కార్‌కి వ్యతిరేకంగా పోరాడారు.



దొరల దురహంకారంపై తన పాటలతో ప్రజలను చైతన్యపరిచారు. ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో స్వరాజ్యం పనిచేశారు. సాయుధ పోరాటంలో తుపాకీ పట్టిన తొలిమహిళగా స్వరాజ్యం పేరుతెచ్చుకున్నారు. మహిళా కమాండర్‌గా పనిచేశారు. ఆమెను పట్టించిన వారికి నైజాం సర్కార్ పదివేల రివార్డు కూడా ప్రకటించింది. సాయుధ పోరాట కాలంలో మల్లు స్వరాజ్యంతో పాటు మూడువందల మంది మహిళలు మేజర్ జైపాల్ సింగ్ ఆధ్వర్యంలో సాయుధ శిక్షణ పొందారు. 75 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ, ప్రజాప్రస్థానంలో ఆమె రెండు సార్లు (1978, 1983లలో) తుంగతుర్తి శాసనసభ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. మిర్యాలగూడ పార్లమెంటుకు పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన మద్యపాన వ్యతిరేక పోరాటంలో మల్లు స్వరాజ్యం ప్రముఖ పాత్ర పోషించారు. అఖిల భారత మహిళా సంఘం (ఐద్వా) నాయకురాలిగా అనేక మహిళా సమస్యలపై పోరాటాలు చేశారు. మల్లు స్వరాజ్యం భర్త మల్లు వెంకట నర్సింహారెడ్డి (వీఎన్ ) ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నల్లగొండ జిల్లా సీపీఎం కార్యదర్శిగా పనిచేశారు. ఆయన2004 డిసెంబర్ 4న మరణించారు. వీరికి ఒక కుమార్తె పాదూరి కరుణ, ఇద్దరు కుమారులు మల్లు గౌతంరెడ్డి (వైద్యుడు), మల్లు నాగార్జున రెడ్డి (న్యాయవాది) ఉన్నారు. కుమార్తె భాజపాలో ఉండగా.. చిన్న కుమారుడు నాగార్జున రెడ్డి సూర్యాపేట జిల్లా సీపీఎం కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఆమె ఆత్మకథ నా మాటే తుపాకీ టూటా (నా మాట ఒక బుల్లెట్) హైదరాబాద్ బుక్ ట్రస్ట్ 2019లో ప్రచురించింది. స్వరాజ్యం తన 91వ ఏట 19 మార్చి 2022న హైదరాబాద్‌లో బహుళ అవయవ వైఫల్యంతో మరణించింది. ఆమె శరీరం వైద్య పరిశోధన కోసం నల్గొండలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు దానం చేయబడింది.

# బెట్టింగ్ యాప్స్ ద్వారా 500 కోట్లు లూటీ చేస్తున్న సెలబ్రిటీస్!

హైదరాబాద్, మార్చి 18,

పోలీస్ డిపార్ట్మెంట్ బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేస్తున్న సెలెబ్రిటీలపై చాలా తీవ్రమైన యాక్షన్ తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే హర్ష సా, బన్నీ సన్నీ యాదవ్ వంటి వారి కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టారు. త్వరలోనే యాంకర్ శ్యామల, బిగ్ బాస్ కంటెస్టెంట్స్ విష్ణు ప్రియ టేస్టీ తేజ వంటి వారిపై పోలీసులు కేసు నమోదు చేసారు. వీరితో పాటు రీతూ చౌదరి, కిరణ్ గౌడ్, పరేషాన్ బాయ్స్ ఇమ్రాన్, ఇలా మొత్తం మీద 11 మంది టాప్ సెలబ్రిటీస్ పై కేసులు నమోదు చేసారు. వీరిపై త్వరలోనే కఠినమైన యాక్షన్ తీసుకునే అవకాశం ఉంది. చిన్న పిల్లల జీవితాలతో ఆడుకునే ఇలాంటి మహమ్మారి యాప్స్ ని ప్రమోట్ చేయడం చాలా తప్పు కదా, సెలెబ్రిటీస్ తప్పు అని తెలిసి కూడా ఎందుకు ప్రమోట్ చేస్తున్నారు అంటే, అందుకు కారణం డబ్బు. ఒక సినిమా లేదా ఒక సీరియల్ చేస్తే వీళ్లకు ఎన్ని కోట్లు వస్తాయో తెలియదు కానీ, బెట్టింగ్ యాప్స్ కి ప్రమోట్ చేస్తే 500 కోట్ల రూపాయిల వరకు సంపాదించుకోవచ్చు అట. హర్ష సాయి అలా 500 కోట్ల రూపాయిల డీల్ ని రీసెంట్ గానే కుదురించుకున్నాడట. ఇతనికి యూట్యూబ్ లో కోటి మందికి పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఇక ఆ రేంజ్ లో రెమ్యూనరేషన్ డిమాండ్ చేయకుండా ఎందుకు ఉంటాడు చెప్పండి?, ఇవన్నీ పోలీస్ డిపార్ట్మెంట్ దృష్టికి వెళ్లడంతో వెంటనే యాక్షన్ తీసుకోవడం మొదలు పెట్టారు. కేసు ఇలా నమోదు అయ్యింది, అలా ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ రీతూ చౌదరి 'చసే నో టూ బెట్టింగ్ యాప్స్' అంటూ ఒక వీడియో ని చేసి అప్లోడ్ చేసింది. ముందు నుండే ఇలాంటి క్యాంపైన్స్ ఎందుకు రన్ చేయలేదు?, దెబ్బ పడితే కానీ నొప్పి తెలియలేదు అన్నమాట. ఇప్పుడు దీనిపై ఫుల్ నెగటివ్ క్యాంపైన్ నడుస్తుంది కాబట్టి, ఎవ్వరూ చేయడం లేదు, భవిష్యత్తులో వేడి తగ్గిన తర్వాత మళ్ళీ బెట్టింగ్ యాప్స్ ని ప్రమోట్ చేయరని గ్యారంటీ ఏమిటి. డబ్బు మనిషి చేత ఎలాంటి పనిని అయినా చేయిస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీసుల చర్యలు ఎలా ఉండబోతున్నాయి అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారిన అంశం

# టెస్లా అమ్మకానికి కార్లు సిద్ధం

ముంబై మార్చి 18, ప్రపంచ కుబేరుడు అయిన ఎలాన్ మస్క్ సంస్థ అయిన టెస్లా కంపెనీ కార్ల అమ్మకానికి భారత్ లో రంగం సిద్ధం అయింది. ఇందులో భాగంగా ఇప్పటికే ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ లోని సుమారు 4వేల చదరపు అడుగులకు పైగా ఆస్తిని లీజుకు తీసుకుంది. ఇందులోనే టెస్లా కొత్త కార్ల షో రూం ప్రారంభించనుంది. ఈ షో రూం నెలవారీ అద్దె కోసం రూ.35,26,665 చెల్లిస్తుంది. కంపెనీ రూ. 2,11,59,990సెక్యూరిటీ డిపాజిట్ కూడా చెల్లించింది. ఈ నేపథ్యంలో టెస్లా ఇండియాలోకి ప్రవేశం అనేది లాంఛనం అని చెప్పవచ్చు.




దీంతో దీనికి సంబంధించి అన్ని సన్నాహాలు చేస్తుంది సంస్థ. తాజాగా ఇండియాలో రెండు ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాల కోసం సర్టిఫికేషన్, హోమోలోగేషన్ ప్రక్రియను కూడా ప్రారంభించింది. దేశంలో కార్లను అమ్మే ముందు సర్టిఫికేషన్, హోమోలోగేషన్ ప్రక్రియ తప్పనిసరి. అందుకనే టెస్లా ఇండియా మోటార్ అండ్ ఎనర్జీ ప్రై. లిమిటెడ్ ఇండియాలో మోడల్ వై, మోడల్ 3 కార్ల హోమోలోగేషన్ ప్రక్రియ కోసం దరఖాస్తు చేసుకుంది. హోమోలోగేషన్ అనేది ఒక వాహనం రోడ్డు మీద ప్రయాణించడానికి యోగ్యమైనదని.. ఇండియాలో తయారు చేసిన లేదా దేశంలోకి ఇంపోర్ట్ చేసుకున్న అన్ని వాహనాలకు విధించిన నిబంధనలకు అనుగుణంగా ఉందని ధృవీకరించే ప్రక్రియ. కేంద్ర మోటారు వెహికల్ రూల్స్ కు అనుగుణంగా ఉద్గారం, సేఫ్టీ, రోడ్డు యోగ్యత పరంగా వెహికల్ ఇండియా మార్కెట్ అవసరాలకు సరిపోతుందని సదరు ప్రభుత్వ శాఖ నిర్ధారించాలి. ప్రపంచంలోనే భారత్ మూడో అతి పెద్ద కార్ల మార్కెట్. అమెరికాన్ కంపెనీ టెస్లా అడుగుపెట్టడానికి ట్రై చేస్తూనే ఉంది. దీనికి సంబంధించిన ఇరుపక్షాల మధ్య ఒప్పందాలు పూర్తయ్యాయి. కాబట్టి త్వరలోనే టెస్లా కార్లు మన దేశంలోకి అమ్మకానికి రాబోతున్నాయి. అయితే టెస్లా తయారీ ప్లాంట్ ఇండియాలో ప్రారంభిస్తారా?.. లేదా? అనే దానికి సంబంధించిన వివరాలు ప్రస్తుతానికి అందుబాబులో లేవు. ప్రస్తుతం అమెరికాలో టెస్లా చౌకైన కారు.. 'మోడల్ 3' ధర ఫ్యాక్టరీ స్థాయిలో దాదాపు 35,000 డాలర్లు (భారత మార్కెట్లో సుమారు రూ.30.4 లక్షలు). ఇండియాలో దిగుమతి సుంకాలను 15-20 శాతానికి తగ్గించడంతో పాటు, రోడ్ ట్యాక్స్, ఇన్సూరెన్స్ వంటి అదనపు ఖర్చులతో కలిపి ఆన్-రోడ్ ధర 40,000 డాలర్లు లేదా దాదాపు రూ. 35నుంచి 40 లక్షలుగా తయారైంది. టెస్లా మోడల్ వై ధరలు రూ.70 లక్షల నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# 5 కే రన్ ప్రారంభించిన మంత్రి జూపల్లి

రంగారెడ్డి

నిత్య వ్యాయామంతోనే ఆరోగ్యం సాధ్యమని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కూకట్పల్లి ఆల్విన్ కాలనీ తులసి వనం వద్ద అవని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5 కే రన్ కార్యక్రమాన్ని మంత్రి, టూరిజం శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్న జీవితంలో ఏ పని చేయాలన్నా ఆరోగ్యమే ప్రథమం. అందుకే ప్రతి ఒక్కరూ నిత్యం వ్యాయామం చేయాలి, అని సూచించారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని, ఆరోగ్య ప్రాధాన్యతను ప్రజల్లో పెంచేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. అలాంటి సంస్థలకు ప్రభుత్వ సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

# నకిలీ ఇంటి పట్టాల కేసు కంచికేనా....?

## పలువురు అమాయకులపై అప్పట్లో కేసులు నమోదు

బద్వేలు బద్వేల్ లో భూభాగోతం రెండు సంవత్సరాల క్రితం వెలుగులోకి వచ్చింది అప్పట్లో కొందరు వైసీపీ నేతలు రెవిన్యూ సిబ్బందితో కుమ్మక్కై డీకేటీ పట్టా భూములకు సైతం నకిలీ పట్టాలు తయారు చేయించి విక్రయాలు చేశారు కోట్లాది రూపాయల సొమ్ము చేసుకున్నారు దీనిపై అప్పటి ఆర్డీవో దృష్టి పెట్టడంతో 17 మందిపై కేసు నమోదు అయింది నిందితులనుంచి పెద్ద ఎత్తున నకిలీ పట్టాలు రెవెన్యూ స్టాంపులు స్వాధీనం చేసుకున్నారు ఆ తరువాత ఈ కేసు మరుగున పడింది బద్వేల్ లో భూ అక్రమాలపై తాజాగా కూటమి ప్రభుత్వం చర్యలకు దిగింది ఈ నేపథ్యంలో నకిలీ పట్టాల కేసులపై దృష్టి సారించినిందితులకు శిక్ష పడేలా చేయాలని బాధితులు సంబంధిత అధికారులను కోరుతున్నారుబద్వేల్ పట్టణం బద్వేలు గోపవరం మండల కలయిక పట్టణానికి సంబంధించి గోపవరం మండలం మడకలవారిపల్లె రెవెన్యూ పొలం ఎక్కువగా ఉంది ఎక్కువ శాతం ప్రభుత్వ భూములు ఇంటి స్థలాలు ఉన్నాయి పట్టణం నానాటికి విస్తరిస్తుంది చుట్టుపక్కల గ్రామీణ ప్రజలు తమ పిల్లల చదువుల కోసం వృత్తి వ్యాపారాల రిత్యా బద్వేల్ పట్టణానికి వచ్చి నివాసం ఉంటున్నారు దీంతో స్థలాల ధరలకు రెక్కలు వచ్చి డీకేటి భూములు కూడా లక్షల రూపాయలు పలుకుతున్నాయి ఈ క్రమంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో డీకేటి భూములకు నకిలీ పట్టాలు విక్రయించి భూముల వివాదాలకుతెర లేపారు

# రేవంత్ ఆగ్రహం వెనుక... ఏంటీ

హైదరాబాద్, మార్చి 18,

మా జర్నలిస్టు సంఘాలను నేను అడుగుతా ఉన్న. ఎవరు జర్నలిస్టో మీరే చెప్పండి. జాబితాలు తయారు చేయండి. ప్రభుత్వానికి అందించండి. మా జాబితాలో లేని వ్యక్తులు ఎవరైనా జర్నలిస్టులమని చెబితే కఠిన చర్యలు తీసుకుంటాం. బట్టలిప్పి నడిబజార్లో నిలబెడతాం" ఇవీ శనివారం నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు.అధికారాన్ని కోల్పోయిన తర్వాత భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియాను మరింతగా బలోపేతం చేసింది. మెజారిటీ యూట్యూబ్ ఛానల్స్ ను భారత రాష్ట్ర సమితి హైర్ చేసుకుంది. పలు వెబ్ సైట్ లను కూడా నిర్వహిస్తోంది. యూట్యూబ్ ఛానల్స్, వెబ్ సైట్ లు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కథనాలను ప్రసారం చేస్తున్నాయి. అయితే ఇవి ఒక పరిధి వరకు ఉంటే బాగానే ఉండేది. కానీ జర్నలిజ ముసుగులో.. ఒక పార్టీకి డబ్బా కొట్టుకుంటూ.. చేస్తున్న వ్యవహారం ఏవగింపుగా మారింది. ఫలితంగా సోషల్ మీడియాను నియంత్రించాలనే డిమాండ్ తెరపైకి వస్తోందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ వరంగల్ సభలో వేగంగా మీడియాను తొక్కేస్తా అని మాటలు మాట్లాడారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి అసలు జర్నలిస్టులు ఎవరో చెప్పాలని జర్నలిస్టు సంఘాలను అడుగుతున్నారు. దీనిని బట్టి పాత్రికేయ ముసుగులో జరిగే విద్వేషం ప్రసారం అవుతుందో అర్థం చేసుకోవచ్చు. కాకపోతే అధికారంలో ఉన్న వాళ్లకు ఈ నొప్పి తీవ్రత తెలియడంతో వారు స్వరం పెంచుతున్నారు. గతంలో కేసీఆర్.. ఇప్పుడు రేవంత్ రెడ్డి వ్యక్తులు మాత్రమే మారారు..మీడియాకు లక్ష్మణ రేఖ కచ్చితంగా ఉండాలి. ఇటీవల మోహన్ బాబు కుటుంబంలో జరిగిన వివాదంలో పాత్రికేయులు ఇష్టానుసారంగా వ్యవహరించారు. జల్ పల్లి లో మోహన్ బాబు ఇంటి గేట్లు తీయడమే ఆలస్యం.. వెంటనే లోపలికి వెళ్లిపోయారు. దీంతో మోహన్ బాబు విచక్షణ కోల్పోయి ఓ విలేకరిని కొట్టాడు. ఈ విషయంలో మోహన్ బాబును సమర్థించడం లేదు.. అలాగని విలేకరిని వెనకేసుకు రావడం లేదు. ఆ విలేఖరి వార్త ముసుగులో



ఒక సెలబ్రిటీ వ్యక్తిగత జీవితాన్ని బయటపెట్టాలని చూడడం అత్యంత దారుణం. ఎందుకంటే ఎవరికైనా సరే ఒక వ్యక్తిగత జీవితం అంటూ ఉంటుంది. అందులోకి ప్రవేశిస్తామంటే బయట వ్యక్తులకు ఇలాంటి సన్మానమే జరుగుతుంది. అది మోహన్ బాబు కావచ్చు.. కెసిఆర్ కావచ్చు.. రేవంత్ రెడ్డి కావచ్చు.. సోషల్ మీడియా ఉన్నాదం వల్ల పడుతున్న బాధ వారికి మాత్రమే తెలుసు. అయితే ఇక్కడ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక విధంగా.. అధికార పక్షంలో ఉన్నప్పుడు మరొక విధంగా వారు వ్యవహరించడమే విధి వైచిత్రి. ఇప్పుడిక సోషల్ మీడియాను నియంత్రించే అధికారం ప్రభుత్వాలకు లేదు. ఒకవేళ ఉన్నా నియంత్రణ అనేది సాధ్యం కాదు. ఎందుకంటే భావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకోవడం ఒకరకంగా హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుంది. అలాంటప్పుడు కోరలు చాచిన సోషల్ మీడియాలో మార్పులు తీసుకురావడం పైనే ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. ఇక జర్నలిస్ట్ ను ప్రభుత్వం గుర్తించే విషయంలోనూ అనేక నిబంధనలు ఈసారి తెరపైకి రావచ్చు. ఎందుకంటే శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు అంత పదునుగా ఉన్నాయి మరి. దీనిపై విధి విధానాలు చర్చించడానికి త్వరలోనే ముఖ్యమంత్రి జర్నలిస్టు సంఘాల పెద్దలతో భేటీ అయ్యే అవకాశం కొట్టి పారెయ్యలేనిది.

# రేవంత్ ధైర్యం ఏమిటీ

హైదరాబాద్, మార్చి 16,

కొన్ని సందర్భాల్లో రాహుల్ గాంధీ ? రేవంత్ రెడ్డికి కాస్త గ్యాప్ ఉన్నట్టు కనిపిస్తున్నప్పటికీ.. మిగతా సందర్భాల్లో పాలు, పంచదార లాగే సాగిపోతోంది. పార్టీపై రేవంత్ రెడ్డి ఒకరకంగా పూర్తిస్థాయిలో పట్టు సాధించారని చెప్పవచ్చు. కొన్ని శాఖల మీద మాత్రం ఇప్పటికీ.. ఇద్దరు ముగ్గురు మంత్రుల మీద కూడా రేవంత్ రెడ్డి పెత్తనం సాధించలేకపోతున్నారు. ఇది ఒకరకంగా ప్రభుత్వానికి ఇబ్బంది కలిగిస్తున్నప్పటికీ.. అధిష్టానం ఒత్తిడి వల్లే ఇదంతా జరుగుతోందని సమాచారం.. ఇక రేవంత్ రెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా దాదాపు ఏడాది పరిపాలనను పూర్తిచేసుకున్నారు. విజయవంతంగా రెండో సంవత్సరంలోకి అడుగుపెట్టారు. పథకాల విషయంలో కొన్ని అమలు చేస్తున్నప్పటికీ.. మిగతా వాటికి సంబంధించి అమలు అంతంతమాత్రమే జరుగుతోంది. ఈ క్రమంలో ప్రభుత్వంపై ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి ఆరోపణలు చేస్తోంది. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని.. ఇప్పుడు అమలు చేయడంలో విఫలమవుతున్నారని మండిపడుతోంది. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐదు సంవత్సరాల నుంచి పరిపాలన సాగించలేరని.. వచ్చేసారి భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో ఇదే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ వేదికగా శనివారం స్పష్టత ఇచ్చారు..ఇప్పటికే ఏడాది పాటు పరిపాలన విజయవంతంగా పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. వచ్చేసారి జరిగే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని.. తను ముఖ్యమంత్రి అవుతానని నిండు శాసనసభ వేదికగా ప్రకటించారు. " అనుమానమే లేదు.. ఇంకో కష్టపడి ఇక్కడ దాకా వచ్చాను. నేరుగా ముఖ్యమంత్రి అయ్యాను. ఏడాదిపాటు పరిపాలన విజయవంతంగా పూర్తి చేశాను. ఇంకా నాలుగు సంవత్సరాల పాటు పరిపాలన సాగించాల్సి ఉంది. వచ్చే టర్మ్ కూడా నేనే ముఖ్యమంత్రి అవుతానని" రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనకు అంత కాన్ఫిడెన్స్ ఎక్కడిది? అనే ప్రశ్న తెలంగాణ రాజకీయాలలో వ్యక్తమౌతోంది. రేవంత్ రెడ్డి పై భారత రాష్ట్ర సమితి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తున్నప్పటికీ.. ప్రభుత్వపరంగా లోటుపాట్లు కనిపిస్తున్నప్పటికీ.. రెండోసారి కూడా ముఖ్యమంత్రి అవుతానని ప్రకటించడం రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరుస్తోంది. అయితే భారత రాష్ట్ర సమితి క్షేత్రస్థాయిలో బలం కోల్పోయిందని.. కాంగ్రెస్ పార్టీ బలాన్ని అలాగే ఉ ంచుకుందని.. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించిందని.. వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీ మధ్యనే పోటీ ఉంటుందని.. అందువల్లే రేవంత్ రెడ్డి ఆ తరహా వ్యాఖ్యలు చేశారని తెలుస్తోంది. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి తన తరఫున అభ్యర్థిని పోటీలో దించలేదు. అందువల్లే రేవంత్ రెడ్డి అలాంటి వ్యాఖ్యలు చేసి ఉంటారని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి.. తన నాయకత్వాన్ని అధిష్టానం ముందు ఉంచి.. ముఖ్యమంత్రి అవ్వాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఒకవేళ రెండవ సారి కూడా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే? తెలంగాణ రాష్ట్రంలో వరుసగా రెండోసారి ముఖ్యమంత్రి అయిన రెండవ వ్యక్తిగా రేవంత్ రెడ్డి నిలుస్తారు. ఎందుకంటే 2014, 2018 ఎన్నికల్లో కేసీఆర్ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి విజయం సాధించి ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రిగా కెసిఆర్ రెండుసార్లు ప్రమాణ స్వీకారం చేశారు. దాదాపు తొమ్మిది సంవత్సరాలపాటు పరిపాలన సాగించారు.

## బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి అరెస్ట్

హైదరాబాద్

బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర రెడ్డిని పోలీసులు అరెస్టు చేసారు. మంగళవారం ఉదయం బీజేవైఎం కార్యకర్తలు అసెంబ్లీ ముట్టడికి వచ్చారు. వారికి మద్దతు ప్రకటించేందుకు వచ్చిన బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసారు. మహేశ్వర రెడ్డి తో పాటు బీజేవైఎం కార్యకర్తలను అరెస్ట్ చేసారు. బీజేఎల్పీ నేత ను బోయినపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రభుత్వం 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని వేలం వేస్తున్న తీరును నిరసిస్తూ అసెంబ్లీ ముట్టడి జరిగింది.

## ఆడపిల్లకు స్కూటీలు ఇవ్వాలి

హైదరాబాద్

శాసనమండలి లో ప్రతిపక్ష నేత మధుసూదన చారి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలి. మాట తప్పడం , మడమ తిప్పడం కాంగ్రెస్ పార్టీ నైజం. అన్ని వర్గాలను వంచించినట్టు విద్యార్థులను మోసం చేశారు. స్టేషన్ ఘన్పూర్ సభలో మేం ఇచ్చిన హామీలు అమలు చేయలేమని చేతులెత్తేసింది కాంగ్రెస్ పార్టీ. డిగ్రీ, ఆపై చదివే విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వాలి. ఇచ్చిన హామీలు సమీక్షించుకోండి. దేశంలో అనేక పార్టీలు అనేక హామీలు ఇస్తాయి..కానీ చెప్పని హామీలు సైతం అమలు చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ది మాత్రమే. ఇచ్చిన హామీలు అమలు చేయండి లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదు. కేసీఆర్ ప్రభుత్వం అనేక సమస్యలకు పరిష్కారం చూపింది. మళ్లీ సమస్యలకు కేంద్రంగా తెలంగాణ మారుతుంది. ఆడపిల్లలకు వెంటనే స్కూటీలు ఇవ్వాలని అన్నారు.

ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు అయ్యింది. నిన్న తులం బంగారం ఇయ్యమని శాసనమండలి సాక్షిగా చెప్పారు. నేడు ఆడపిల్లలకు స్కూటీలు ఎగ్గొట్టే పని చేస్తున్నారు. లక్ష 50 వేల కోట్ల అప్పు చేశారు హామీలు విస్మరించారు. ప్రియాంక గాంధీకి పోస్ట్ కార్డులు రాస్తున్నారు విద్యార్థినీలు. ఇప్పటికైనా ఆడపిల్లలకు స్కూటీలు ఇవ్వాలని అన్నారు.

## చైన్ స్నాచింగ్ గ్యాంగ్ ను అరెస్టు చేసిన పూతలపట్టు పోలీసులు

చిత్తూరు

ఒంటరి మహిళ మెడలో బంగారు చైనులు చోరీలు, ద్విచక్రవాహనాల చోరీలు, ఆలయాలు మరియు ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు అంతర్ జిల్లా దొంగల ముఠాను పూతలపట్టు పోలీసులు అరెస్ట్ చేసారు. నిందితులనుంచి 35 లక్షల విలువ గల 316 గ్రాముల బంగారు ఆభరణాలు, 3 కిలోల 150 గ్రాముల వెండి వస్తువులు, రెండు ద్విచక్రవాహనాలు, ఒక టి.వి. స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు హేమ చంద్ర పై సుమారు 60 కేసులు ఉన్నాయి. 20 వారెంట్ లు పెండింగ్ లో ఉన్నాయి.మరో నిందితుడు సురేష్ పై సుమారు 27 కేసులు ఉన్నాయని పోలీసులు వెల్లడించారు.ఫిర్యాదు అందిన 10 రోజులలో నిందితులను అరెస్ట్ చేసి 35 లక్షల విలువ గల సొత్తును స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించిన పూతలపట్టు పోలీసులను జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు అభినందించారు.

## శాసన మండలిలో రాజకీయ విద్యా ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు

### పెంచుతూ రెండు వేరు వేరు బిల్లులు శాసన మండలిలో ప్రవేశపెట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్

మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖతెలంగాణ ఉద్యమ సమయంలో మన ఆకాంక్షలు తెలంగాణ ఏర్పడితే బడుగు బలహీన వర్గాలకు మనం ఆనాడు మన నాయకురాలు సోనియాగాంధీ చెప్పడం జరిగింది.తెలంగాణ ఏర్పడితే ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురవుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు న్యాయం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకోవడం జరిగింది.వెనుకబడిన తరగతులు ఈ దేశ ప్రజాస్వామ్యం లో వెన్నె ముఖ లాంటి వారు వెన్నెముక ఉంటే మనిషి ఏవిధంగా బలంగా ఉంటారో ఆయా వర్గాలను బలోపేతం చేసుకోవడానికి రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర సందర్భంగా ఈ దేశంలో కుల గణన జరగాలని చెప్పారు.జిత్నా ఆజాధి ఉత్నే ఇస్సేదారి అంశాన్ని చెప్పిన సందర్భంలో దేశంలో ఈ డిమాండ్ ను పార్లమెంట్ వేదికగా, వివిధ రాష్ట్రాల్లో గళాన్ని వినిపిస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మా పార్టీ అధ్యక్షుడు సహచర మంత్రులు, శాసన సభ్యులు, శాసన మండలి కలిసి దేశానికి ఆదర్శంగా ఉండేలా షెడ్యూల్ 9 లో చేర్చే విధంగా రాజ్యాంగ సవరణ చేయాలి.2017 లో అప్పటి టీఆర్ఎస్ 37 శాతం ప్రతిపాదనలు చేయడం జరిగిందిచట్టాల్లో ఉన్న అప్పటి పరిస్థితుల కారణంగా అది రాలేదు.2019 జనవరి 12 న ఈ డబ్ల్యూ ఎస్, రిజర్వేషన్ల కోసం 50 శాతం రిజర్వేషన్లు కాప్ ఎత్తివేస్తూ 103 రాజ్యాంగ సవరణ చేయడం జరిగింది.రాష్ట్రంలో కూడా ఇందిరా సహని ఇతర కేసుల్లో రాష్ట్రంలో కూడా ప్రామాణిక సర్వే ద్వారా లెక్కలు వేసి డెడికెటెడ్ కమిషన్ బీసీ కమిషన్ వేసింది.150 ఇళ్లకు ఒక ఎన్యుమరేటర్ ను వేయడం జరిగింది,

# కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం..!

## షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్

**అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదంపై హర్షం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు**

**బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐతో పాటు అన్నిరాజకీయ పార్టీలను కలుపుకొని ఢిల్లీకి ..**

**షాద్ నగర్ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం బీసీ కుల గణన చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం కుల గణన పూర్తి చేసి శాసనసభలో బిల్లు ప్రవేశ పెట్టి బిల్లులు తీర్మానం ఆమోదించిన సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల చైర్మన్వీర్లపల్లి శంకర్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శంకర్ మాట్లాడుతూ.. బీసీ కుల గణన బిల్లుతో రాజకీయ, విద్య, ఉపాధి రంగాలకు దోహదపడుతుందని బీసీ కుల గణన బిల్లు చారిత్రాత్మకమని ఆనందం వ్యక్తం చేశారు. బీసీ కుల గణన పూర్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, అదేవిధంగా సహకరించిన అఖిలపక్ష నాయకులకు కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. వీలైనంత త్వరగా ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ దగ్గరకు వెళ్లి అవసరమైతే రాజ్యాంగ సవరణ చేసైనా బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించుకుందాం' అని తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి పిలుపునిచ్చిన నేపథ్యంలో తమందరం రాజకీయాలకు పార్టీలకు అతీతంగా ఏకతాటి పైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐతో పాటు అన్నిరాజకీయ పార్టీలను కలుపుకొని ఢిల్లీకి పోతామన్నారు. ఏ వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని చెప్పారు. బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లను సాధించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం వహిస్తారని పేర్కొన్నారు. తమిళనాడు తరహాలో రిజర్వేషన్లను సాధిద్దామని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో సాహసోపేతంగా బీసీ బిల్లును తెలంగాణ సభ్యులు ఆమోదింప చేశారని ఎన్ని రాజకీయ అవరోధాలు ఎదురైనా పట్టించుకోకుండా బీసీల అభ్యున్నతికి పాటుపడ్డారని గుర్తు చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బీసీ బిల్లును ఆమోదింప చేశామని ఇక తరువాయి ఢిల్లీకి వెళ్లి సత్ఫలితాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక ఈ బానిస బతుకులు వద్దని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ధన్యవాదాలు తెలియజేశారు.

అసెంబ్లీలో ప్రస్తావిస్తా..

షాద్ నగర్ నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో జీరో అవర్ లో ప్రస్తావించేందుకు సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే శంకర్ మీడియాతో స్పష్టం చేశారు. ముఖ్యంగా కంసాన్పల్లి లో గల వశం వీర్య కేంద్రం అభివృద్ధి గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకురానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దాదాపు 50 ఎకరాలకు పైగా స్థలం కేటాయించడం జరిగిందని, ఆ తర్వాత గత ప్రభుత్వం కొంత నిధులు కేటాయించారని అయినప్పటికీ పశువు వీరకేంద్రం వృధాగా పడి ఉందని ఇది అమల్లోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అసెంబ్లీలో ప్రస్తావించనున్నట్లు తెలిపారు.

త్వరగా ఆర్ఓబి పనులు పూర్తి చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని చెప్పారు. అదేవిధంగా లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం పూర్తి చర్యలు చేపట్టాలని కోరే విధంగా తాను అసెంబ్లీలో ప్రస్తావించబోతున్నట్లు తెలిపారు తనతో పాటు పెరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కూడా ఈ అంశాన్ని లేవనెత్తేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. జీరో అవర్లో ఈ విషయాలను ప్రస్తావిస్తామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జంగా నరసింహ యాదవ్, చలివేంద్రం పల్లి రాజు, హరినాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కే చెన్నయ్య, మున్సిపల్ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి, ఓబీసీ చైర్మన్ చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు గంగ్రతి బాలరాజు గౌడ్, రఘునాయక్, అగనూరు బస్వం, అనసూయ, నుశ్రత్ బేగం, సయ్యద్ ఖదీర్, ముబారక్, జంగారి రవి, నలమోని శ్రీధర్, కర్రోళ్ళ సురేందర్, శ్రీహరి గౌడ్, లింగారెడ్డిగూడెం అశోక్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

==========================

## పన్ను బకాయిల వసూలు కోసం అధికారుల వినూత్న నిరసన

చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లో మున్సిపాలిటీ బకాయిలు చెల్లించడం లేదని పెట్రోల్ బంక్ ముందు చౌటుప్పల్ మున్సిపల్ అధికారులు, సిబ్బంది వినూత్న నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. : మున్సిపల్ టాక్స్ కలెక్షన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లో మూడు సంవత్సరాలుగా రెండు లక్షల 74 వేల రూపాయల టాక్స్ చెల్లించలేదని మున్సిపల్ పరిధిలోని రఫీక్ పెట్రోల్ బంక్ ముందు నిరసన వ్యక్తం చేసిన చౌటుప్పల్ మున్సిపల్ అధికారులు, సిబ్బంది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుధాకర్,మున్సిపల్ ప్రత్యేక అధికారి దీవ... పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ఎవరైనా ఇక మీదట మున్సిపల్ టాక్స్ లు సకాలంలో చెల్లించకుండ బకాయిలు ఎగవేత చేసే వారి షాపు లు, ఇంటి ముందు ఇలాగే నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు..

## శ్యామలపై కేసులు పెట్టాలి

తిరుపతి

బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేసిన వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల పై ఏపీ లోనూ కేసులు నమోదు చేయాలి. బెట్టింగ్ యాప్స్ బాధితులు రాష్ట్రంలో చాలామంది ఉన్నారు. శ్యామలపై హత్యా నేరము కింద కేసు నమోదు చేయాలని జనసేన నేత కిరణ్ రాయల్ అన్నారు. .శ్యామల వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధా, లేక బెట్టింగ్ యాప్స్ కు అధికార ప్రతినిధినా. శ్యామలను వైసీపీ నుంచి సస్పెండ్ చేయాలని అన్నారు.

## పేద మధ్యతరగతి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ తో జేబులకు చిల్లు.

బిజెపి సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్: ఖమ్మం వెంకటేశం

కోహెడ ప్రనాదు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ప్రవేశ పెడితే గగ్గోలు పెట్టిన నాటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, నేడు అదే పాలసీని సీఎం గా అమలు చేస్తూ ప్రజలను దోచుకోవడం ఏమిటని?

బిజెపి సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ ఖమ్మం వెంకటేశం ప్రశ్నించారు.

కోహెడలో పత్రిక సమావేశంలో ఖమ్మం వెంకటేశం మాట్లాడుతూ. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎల్ఆర్ఎస్, పేరు మీద 1000 చెల్లించిన వారి ప్లాట్ల వద్దకు ఆరు నెలల నుండి రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ఫొటో తీసి రిపోర్ట్ తయారు చేసి నేడు పంచాయతీ కార్యదర్శులతో ఒక్కో వ్యక్తి నుండి ఎల్ఆర్ ఎస్, పేరుమీద పిజు గుంటకు 10 వేల నుండి 20 వేల వరకు దండు కొంటున్నారు మారో విచిత్ర ఏమిటంటే కోహెడలో ఇంటి పర్మిషన్ తీసుకొన్న సమయంలో ఎల్ ఆర్ ఎస్, రెగ్యులేషన్ పేరుమీద లక్షల రూపాయలను ప్రభుత్వం దోచుకొన్న కుటుంబాలకు సైతం మళ్ళీ ఎల్ఆర్ ఎస్, పిజు చెల్లించాలని వేధించడం ఇదేనా ప్రజా ప్రభుత్వం అని మండి పడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వ సామాన్య మధ్యతరగతి కుటుంబాలను పీడించి తీసుకొన్న డబ్బులను దోచుకోవడానికి ప్రజలు మీకు అధికారం కట్టబెట్టారా? లేక ప్రజలను ఉద్ధరించడానికి అధికారం ఇచ్చారా? గుర్తు పెట్టుకొని ప్రజల బాగుకోసం ఎల్ఆర్ఎస్, పేరుమీద దోచుకోవడం ఆపాలని ప్రభుత్వాన్ని కోరారు లేనిపక్షంలో పెద్దఎత్తున బిజెపి నేతృత్వంలో ఉద్యమాలకు స్వీకారం చుట్టవలసి వస్తుందని అన్నారు ఎల్ఆర్ఎస్, పేరుమీద పంచాయతీ కార్యదర్శులు తరచు డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేయడం ఆపాలని కోరారు.

# డెడికెటేడ్ కమిటి రిపోర్టు బయటపెట్టాలి

## బీసీ రిజర్వేషన్ల బిల్లు పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్

బీపీ మండల్ కమిషన్ నివేదికను ఇందిరాగాంధీ 10 ఏళ్ల పాటు అమలు చేయలేదు,వి.పి సింగ్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 1990లో అమలు చేశారు అప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడు బీసీల గురించి ఆలోచన చేయలేదు. పార్లమెంటులో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా ప్రసంగం చేశారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్చిన్నం అవుతుందని రాజీవ్ గాంధీ వాదించారు. రూ. 4300 కోట్లతో 2011లో అప్పటి యూపీఏ ప్రభుత్వం చేయించింది కానీ ఆ నివేదికను ఇప్పటివరకు బయట పెట్టలేదు, ఆ నివేదిక గురించి రాహుల్ గాంధీ, సోనియాగాంధీ ఎందుకు మాట్లాడలేదు? బీసీ వర్గీకరణ కోసం మోడీ ప్రభుత్వం వేసిన జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అసలు ఈ 42 శాతం అన్న లెక్కకు కాంగ్రెస్ పార్టీ ఏ ప్రాతిపదికన వచ్చిందో సమాధానం చెప్పాలి. ఏ కారణం చేత 42 శాతమని నిర్ణయానికి వచ్చారు ఎందుకు చెప్పడం లేదు? అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల పాటు కాలయాపన చేసి తమ పోరాటాలతో ప్రభుత్వం డెడికేటెడ్ కమిషనన్ ను నియమించింది. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ప్రభుత్వం ఎందుకు బహిర్గతం చేయడం లేదు, నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలి. కులాల వారీగా, గ్రామాల వారిగా బీసీ జనాభాను ప్రభుత్వం ఎందుకు ప్రకటించడం లేదు? బీసీ లెక్కలు తప్పు చెప్పడం వల్ల భవిష్యత్తు తరాలకు ఇబ్బంది అవుతుంది. బిల్లులో కేటగిరీ వారీగా రిజర్వేషన్లను ప్రభుత్వం ఎందుకు పెట్టలేదు, ఏ గ్రూపుకు ఎంత రిజర్వేషన్లు కేటాయిస్తారన్న వివరాలు లేవని అన్నారు.

న్యాయపరమైన చిక్కుల్లో ఈ చట్టాలు ఇరుక్కోవద్దన్నది తమ అభిమానం. చిన్న చిన్న విషయాల మీద ఎవరైనా కోర్టుకు వెళ్తే చట్టాలను కొట్టివేసే ప్రమాదం ఉంది. బీసీ సబ్ ప్లాన్ ను ప్రభుత్వ రూపొందించాలి. బీసీలకు ఏటా రూ 20 వేల కోట్ల మేర బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి గత ఏడాది కేవలం 9200 కోట్లను మాత్రమే కేటాయించిన ప్రభుత్వం. ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీలకు కూడా రిజర్వేషన్లు కల్పిస్తే అభివృద్ధిలో దేశం అమెరికాను దాటిపోయేదని అన్నారు.

మనంతల మనమే 50 శాతం జనాభాను అవకాశాలకు ఇన్ని సంవత్సరాల పాటు దూరం పెట్టడం బాధాకరం. బిసి, ఎస్సీ, ఎస్టి, మహిళలకు అవకాశాలు దక్కితేనే సంపూర్ణ స్వరాజ్యం సాధ్యమవుతుంది ఎంతోమంది పోరాట వీరులు, త్యాగదనులు ఉన్నటువంటి బీసీ వర్గాలకు అందాల్సిన అవకాశాలు ఇంకా అందలేదు. ఉద్యోగ అవకాశాల్లో జాతీయస్థాయిలో 27 శాతం రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఇప్పటికీ కూడా 23% ఎప్పుడు భర్తీ కాలేదు. యూపీఎస్సీలో 27% బీసీలకు రిజర్వేషన్లు ఉన్నా కూడా ఎప్పుడూ 8 శాతం అవకాశాలు కూడా దక్కలేదు. బీసీ వర్గాలు ఆర్థిక అసమానతలు కూడా ఎదుర్కొంటున్నారు. దేశంలో 50% జనాభా ఉన్న బీసీల వద్ద కేవలం 15% మాత్రమే సంపద ఉంది. ఈ అసమానతలను సరి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. భిన్న వృత్తుల సమూహారమైన బీసీ వర్గాలకు ప్రభుత్వాలు అండగా నిలవాలి. కుల వృత్తుల వారు సంప్రదాయ ఆదాయ వనరులను కోల్పోయారు. అయినప్పటికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ఆర్థిక సాధికారత కల్పించడానికి కృషి చేయకపోవడం బాధాకరమనిఅన్నారు.

# వేములవాడలో వింత ఆచారం

కరీంనగర్, మార్చి 18,

వేములవాడలో ప్రతియేటా మహాశివరాత్రి తర్వాత శివ కళ్యాణ మహోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈనెల 16 ప్రారంభమైన శివ కళ్యాణ మహోత్సవాలు 20 వరకు కొనసాగుతాయి. సోమవారం రాజన్న సన్నిధిలో శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దివ్య కళ్యాణం కన్నుల పండువలా నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి శివపార్వతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.రాష్ట్రంలోని మిగతా శైవ క్షేత్రాల్లో కారణాగమము అనుసరించి మహాశివరాత్రి పర్వదినం రోజునే శివకళ్యాణోత్సవాలు నిర్వహిస్తారు. వేములవాడలో మాత్రం స్మార్థ వైదిక పద్ధతిని అనుసరించి మహాశివరాత్రి జాతర అనంతరం కామదహనం మరుసటి రోజున పార్వతీ రాజరాజేశ్వరుల వివాహం జరుపుతారు. ఈ శివ కళ్యాణానికి శివపార్వతులుగా పిలువబడే జోగినీలు, హిజ్రాలు, దారణ చేసుకున్న శివ పార్వతులు పెద్ద సంఖ్యలో వేములవాడ కు చేరుకుని శివుడితో పరిణయం ఆడుతారు.శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామి కళ్యాణం సందర్భంగా శివపార్వతులు శివుడిని పెళ్ళి చేసుకుంటారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన శివపార్వతులు కళ్యాణ వేదిక ముందు స్త్రీపురుష వయోభేదం లేకుండా త్రిశూలమే భర్తగా భావిస్తు రుద్రాక్ష మాలనే తాళిబొట్టుగా పరిగణిస్తు త్రిశూలానికి బాసికం కట్టి రుద్రాక్ష ను మెడలో వేసుకుని తమకు తాము అక్షింతలు వేసుకుంటు శివుడితో పెళ్ళి అయినట్లు భావిస్తారు.ఇంట్లో, ఒంట్లో బాగలేనివారు ముందుగా జంగమయ్య వద్ద దారణ చేసుకుని శివపార్వతులుగా మారి శివ కళ్యాణ తంతును నిర్వహిస్తారు. ఏళ్ళ తరబడి వేములవాడలో ఈ ఆచారం కొనసాగుతుంది.శివకళ్యాణోత్సవానికి రాని శివపార్వతులు శ్రీరామ నవమి రోజున జరిగే సీతారాముల కళ్యాణానికి హాజరవుతారు. ఆ రోజున రాజన్న సన్నిధిలో ఓ వైపు సీతారాముల కళ్యాణం జరుగుతుంటే అదే శుభముహూర్తాన శివపార్వతులు శివుడితో వివాహం అయినట్లు బావిస్తారు. త్రిశూలానికి బాసికం కట్టి రుద్రాక్షను మెడలో వేసుకుని తమకు తాము అక్షింతలు, తలంబ్రాలు వేసుకుని శివుడితో వివాహం అయినట్లు పరిగణిస్తారు.ఆరోజు వేలాదిమంది శివపార్వతులు రావడం సీతారాముల కళ్యాణానికి కొంత ఇబ్బందిగా మారడంతో ఆలయ అధికారులు పూజారులు శివపార్వతుల కళ్యాణాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి తర్వాత శ్రీరామనవమికి ముందు శివ కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. అయితే శివపార్వతులు ఈ శివ కళ్యాణానికి కొంతమంది, శ్రీరామ నవమికి మరి కొంత మంది వచ్చి కళ్యాణోత్సవంలో పాల్గొనడం అనాదిగా కొనసాగుతుంది.

# భద్రాద్రి రాములోరి కల్యాణ తలంబ్రాలు హోండెలివరీ, టీజీఎస్ఆర్టీసీ ఏర్పాట్లు

ఖమ్మం మార్చి 18,

శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం సీతారామచంద్రుల కల్యాణ తలంబ్రాలను భక్తుల ఇళ్లకు నేరుగా చేర్చాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఎప్పటి లాగానే ఈ ఏడాది కూడా తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో భద్రాద్రి రాములోరి కల్యాణ తలంబ్రాలను హోండెలివరీ చేసే పవిత్ర కార్యానికి ఆర్టీసీ శ్రీకారం చుట్టింది.రాములోరి తలంబ్రాలు కావాల్సిన భక్తులు టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాలతో పాటు వెబ్‌సైట్ లో రూ.151 చెల్లించి వివరాలను నమోదు చేసుకోవాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. సీతారామచంద్రుల కల్యాణోత్సవం అనంతరం ఈ తలంబ్రాలను భక్తులకు ఆర్టీసీ హోండెలివరీ చేస్తుంది.ప్రతి ఏటా శ్రీరామనవమి నాడు....భద్రాచలం సీతారాముల కల్యాణం కన్నుల పండుగగా జరుగుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో భక్తులు రాములోరి కల్యాణం కన్నులారా చూసేందుకు భద్రాద్రి వెళ్తుంటారు. సీతారాముల కల్యాణం వీక్షించిన అనంతరం తలాంబ్రాలు ఇంటికి తెచ్చుకోవడం ఆనవాయితీ. అయితే భద్రాద్రి వెళ్లకపోయినా రాములోరి కల్యాణ తలంబ్రాలు పొందేందుకు టీజీఎస్ఆర్టీసీ ఏర్పాట్లు చేసింది. టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ రాములోరి కల్యాణ తలంబ్రాలు హోండెలివరరీ చేస్తుంది.హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో సోమవారం భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్‌ను టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఆవిష్కరించి.. తలంబ్రాల బుకింగ్‌ను ప్రారంభించారు.భద్రాద్రిలో ఏప్రిల్ 6న అంగరంగ వైభవంగా జరిగే శ్రీరామనవమి వేడుకలకు వెళ్లలేని భక్తులు ఈ సేవల్ని వినియోగించుకోవాలని టీజీఎస్ఆర్టీసీ కోరుతోందని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని లాజిస్టిక్స్ కౌంటర్లతో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. సంస్థ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా భక్తుల వద్ద నేరుగా ఆర్డర్లను స్వీకరిస్తారని తెలిపారు. తలంబ్రాల సేవను పొందాలనుకునే భక్తులు టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ ఫోన్ నంబర్లైన 040-69440069, 040-69440000ను సంప్రదించాలని సూచించారు.

దాతలకు ఉచితంగా టిక్కెట్లు

దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం రామాలయంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహిస్తారు. రాములోరి కల్యాణం, లోక కల్యాణంగా భావిస్తారు. ప్రతీయేటా భద్రాచలం దేవస్థానంలోని మిథిలా స్టేడియంలో జరిగే ఈ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారు. ఈ క్రమంలో స్వామివారి కల్యాణం వీక్షించేందుకు టికెట్లకోసం భక్తులు పోటీ పడుతుంటారు. అయితే, ఈసారి దాతలకు ఉచితంగా రాములోరి కల్యాణం టికెట్లు ఇవ్వనున్నారు.ఈ సంవత్సరం ఏప్రిల్ 6న శ్రీరామనవమి సందర్భంగా మిథిలా స్టేడియంలో సీతారాముల కల్యాణంను వైభవంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే, సీతారామ చంద్రస్వామి దేవస్థానానికి రూ.50లక్షలకుపైగా విరాళాలు ఇచ్చిన భక్తులకు శ్రీరామనవమి సందర్భంగా (ఏప్రిల్ 6న) మిథిలా స్టేడియంలో జరిగే సీతారాముల కల్యాణంలో పాల్గొనేందుకు ఉచితంగా రెండు టిక్కెట్లు ఇస్తున్నట్లు ఈవో రమాదేవి తెలిపారు. వారికోసం ప్రత్యేకంగా ఒక సెక్టార్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అయితే, మార్చి 26లోపు రూ.50లక్షలకుపైగా విరాళాలు ఇచ్చిన భక్తులు దేవస్థానంలో లేఖను అందజేయాలని ఈవో సూచించారు.ఏప్రిల్ 6న రాములోరి కల్యాణం సందర్భంగా ఏప్రిల్ 4 నుంచి 7వ తేదీ వరకు దేవస్థానం తరపున కాటేజీలు, గదులు ఇవ్వలేమని, బుకింగ్ ఉండదని, భక్తులు ఈ విషయాన్ని గమనించాలని ఈవో కోరారు. ఇదిలాఉంటే.. తెలంగాణ ఎండోమెంట్ ట్రిబ్యునల్ చైర్మన్, హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి మండా వెంకటేశ్వరరావు సీతారాముల కల్యాణానికి రూ.13వేల విలువైన 500 గ్రాముల ముత్యాల తలంబ్రాలను ఈవోకు అందజేశారు.

# పదవ తరగతి పరీక్షలు పకద్బాందిగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి,

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఈ నెల 21వ తేది నుండి వచ్చే నెల 4వ తేదీ వరకు జరుగుతున్న 10వ తరగతి పరీక్షల నిర్వహణపై విద్యా, రెవెన్యూ, పోలీస్, వైద్య, విద్యుత్, పంచాయతి రాజ్, మున్సిపల్, ట్రెజరి, సమాచార, ఆర్టీసీ, రవాణా, పోస్టల్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలు నిర్వహణకు 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 121 పాఠశాలలకు చెందిన 1725 మంది బాలురు,1724 మంది బాలికలు మొత్తం 3449 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

ఉదయం.9:30 నుండి మధ్యాహ్నం12:30 వరకు జరుగుతాయని చెప్పారు. విద్యార్థులను ఒక గంట ముందు నుండే పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తారని, విద్యార్థులు చివరి నిమిషం వరకు వేచియుండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.

పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లును తహశీల్దార్లు పరిశీలించి ధ్రువీకరణ నివేదికలు అందచేయాలని తెలిపారు.

చీఫ్ సూప రింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, సిట్టింగ్ స్క్వాడ్లు, ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నారని తెలిపారు చెప్పారు. సెంటర్ కస్టోడియన్లు, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 10 వ తరగతి పరీక్షల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పరీక్షలు ప్రారంభం నుండి ముగిసే వరకు విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశ్న, జవాబు పత్రాలను ద్విచక్ర వాహనాలపై కాకుండా క్లోజ్డ్ వాహనాలలో పోలీస్ భద్రత నడుమ తరలించాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారు లను ఆదేశించారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని. మున్సిపల్, పంచాయతి అధికారు లను ఆదేశించారు. ప్రతి కేంద్రంలో అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు ఏర్పాటుతో పాటు మొబైల్ సేవల వాహనం ఏర్పాటు చేయాలని వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర ముందులు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు.

పరీక్ష కేంద్రాలలో, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి వ్యర్థాలు లేకుండా పరిశుభ్రం చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. పరీక్షల విధులు నిర్వహించు సిబ్బందికి సైతం కేంద్రాలలోకి సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యులేటర్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదని, నిశిత పరిశీలన తదుపరి విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు అనింతించాలని తెలిపారు. తనిఖీకి వచ్చే అధికారులను సైతం సెల్ ఫోన్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల లోపలికి సెల్ ఫోన్స్, ఎలట్రానిక్ పరికరాలు అనుమతించడం వల్ల ఫోటోలు తీసి ప్రశ్నపత్రాలను లీక్ చేసే అవకాశం ఉంటుందని తద్వారా ఎందరో విద్యార్థులు ఇబ్బందులు పడతారని ఆయన పేర్కొన్నారు. బెంచీలు, ఫ్యాన్లు, లైటింగ్ సౌకర్యం ఉండాలని, ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని ఏదైనా సమస్య ఉంటే వెంటనే తక్షణమే అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# అసెంబ్లీలో ఏం జరగబోతోంది...

హైదరాబాద్, మార్చి 16

కేసీఆర్ పాపాల చిట్టా అంతా బయటపెడుతారా. ఇది ఇంటర్వెల్ మాత్రమేనని 19, 20 తేదీల్లో జరిగే సమావేశాల్లో ఇంకా చెబుతానన్నారు. ఇక అప్పు వద్దు అప్పు చేసి పప్పుకూడా కూడా వద్దంటున్నారు సీఎం. ఆదాయం పెంచి పేదలకు పంచాలన్న ఆలోచనతోనే ఉన్నామని, అబద్ధాల పునాదులపై పాలన నడిపించదలుచుకోలేదంటున్నారు. . కౌంటర్ ఎటాక్ చేస్తానంటున్నారు. రంగంలోకి దిగితే ఎలా ఉంటుందో చూపిస్తానంటున్నారు. లెక్కలతో సహా వస్తానంటున్నారు. లెక్క తేల్చేస్తానంటున్నారు. సభలోనే తేల్చుకుందామంటున్నారు. నిజానిజాలు బయటపెడుదామంటున్నారు. ఈనెల 19, 20 తేదీల్లో పాపాల చిట్టా విప్పుతానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడంతో ఏం జరుగుతోంది? ఎలా డీకోడ్ చేస్తారన్న ఉత్కంఠ రాజకీయవర్గాల్లో పెరుగుతోంది.ఒక అబద్ధాన్ని పదే పదే ప్రచారం చేస్తే చాలా మంది అదే నిజం అనుకుంటారు. ఇప్పుడు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారంపై ప్రభుత్వం ఇదే అభిప్రాయంతో ఉంది. అసత్యాలను, అర్ధ సత్యాలను తిప్పికొట్టేందుకు మాస్టర్ ప్లాన్ తో ఉంది. ఏ పని మొదలు పెట్టినా అందులో ఏదో ఒకటి తప్పు పట్టడం, తప్పు జరగకముందే జరుగుతాయని ప్రచారాలు చేయడాన్ని సీఎం రేవంత్ సీరియస్ గా తీసుకున్నారు. ఇప్పటికే అసెంబ్లీలో, బయట ఇదే ఇష్యూను ప్రస్తావిస్తున్నారు. అందరి లెక్కలు ముఖ్యంగా మాజీ సీఎం కేసీఆర్ లెక్కలన్నీ సభలోనే తేల్చేస్తానంటున్నారు. పంటలు ఎండిపోతున్నాయని, 15 నెలల్లోనే విపరీతంగా అప్పులు చేశారని, మూసీ పునరుజ్జీవం పేరుతో దోపిడీకి తెరలేపుతున్నారని, ఫ్యూచర్ సిటీలో పేరుతో భూపందేరం నడుస్తోందని, ఒక్కటేమిటి ఇలా ఎన్నో అంశాలపై విపరీతంగా ప్రచారాలు చేస్తున్న పరిస్థితి. వీటికి ఎప్పటికప్పుడు కౌంటర్లు ఇస్తున్నా.. ప్రతిపక్షానికి డోస్ సరిపోవడం లేదని అధికార పక్షం అనుకుంటోంది. ఎగ్జాంపుల్ సన్న ధాన్యానికి బోనస్ ఇవ్వడం వల్లే రబీ సాగు పెరిగిందని, గత రబీకన్నా ఎక్కువ సాగైందని వివరించాల్సిన పరిస్థితి. రబీలో 35 లక్షల ఎకరాల్లో వరి సాగైతే, ఈసారి 55 లక్షల ఎకరాలు సాగైందని చెబుతున్నారు. ప్రతి ప్రశ్నకు, ఆరోపణలకు ఓపికంగా సమాధానం, వివరణ ఇచ్చుకుంటూ ముందుకెళ్తున్నారు అధికార పార్టీ నేతలు. అయితే ఇలాగే వదిలేస్తే మ్యాటర్ చాలా దూరం వెళ్తుందనుకుంటున్నారు. అందుకే అన్నిటికీ ఒకేసారి చెక్ పెట్టేలా రంగం రెడీ చేశారంటున్నారు.నిజానికి ప్రధాన ప్రతిపక్ష నేత అంటే బాధ్యత బాగానే ఉంటుంది. సభలోపల, బయట చాలానే వర్క్ ఉంటుంది. ప్రజా సమస్యలను ప్రస్తావించడం, ప్రభుత్వ నిర్ణయాలపై సలహాలు, సూచనలు చేయడం ఇలాంటి పరిస్థితి. సీన్ కట్ చేస్తే ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ మాత్రం మళ్లీ ఫాంహౌజ్ కే పరిమితం అవుతున్నారు. బయటకు రావడం లేదు. ఇటీవల అసెంబ్లీకి ఒక్కరోజు హాజరై వెళ్లిపోయారు. అనర్హత వేటు పడకుండా జస్ట్ అటెండెన్స్ వేయించుకున్నారన్న విమర్శలు కూడా వచ్చాయి. ఈ వ్యవహారంపై సీఎం రేవంత్ సభలో లేటెస్ట్ గా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.శాసన సభ్యులు కూడా ప్రభుత్వ ఉద్యోగులేనని సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తూనే కేసీఆర్ అసెంబ్లీకి గత 15 నెలల్లో కేవలం రెండు రోజులే వచ్చి అటెండెన్స్ వేయించుని వెళ్లారన్నారు.ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ 57 లక్షల 84 వేల 124 రూపాయలు జీతభత్యాలు తీసుకున్నారన్నారు. నియోజకవర్గ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఎక్కడా పర్యటనలకు కూడా వెళ్లలేదని, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట కూడా మాట్లాడలేదని గుర్తు చేశారు. రాజకీయాల్లో వర్క్ ఫ్రమ్ హోం, వర్క్ ఫ్రమ్ ఫామ్ హౌస్ వంటిది ఏమైనా ఉందా? అని కౌంటర్ ఇచ్చారు.నిజానికి కేసీఆర్ ను అసెంబ్లీకి రప్పించాలని హైకోర్టులో పిల్ కూడా దాఖలైంది.



ప్రధాన ప్రతిపక్ష నేతగా బాధ్యతలకు దూరంగా ఉండడం కరెక్ట్ కాదని, ఆయన్ను సభకు వచ్చేలా చూడాలంటూ ఇటీవలే పిటిషన్ వేశారు. ఇంకోవైపు 15 నెలల నుంచి కేసీఆర్ కు ఇచ్చిన పదవిని సరిగ్గా నిర్వర్తించడం లేదని, ఇచ్చిన బాధ్యతను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని.. దాంతో ఇన్ని రోజులుగా ఆయనకు ఇచ్చిన జీతాలను రికవరీ చేయాలని కాంగ్రెస్ నేతలు స్పీకర్ ను కలిసి కంప్లైంట్ కూడా ఇచ్చారు.అప్పులు భారీగా చేస్తున్నారన్న ప్రచారాలకు సీఎం రేవంత్ ఘాటుగానే రియాక్షన్ ఇచ్చారు. ఖుల్లం ఖుల్లాగా క్లారిఫై చేశారు. అటు ప్రతిపక్ష నేత కేసీఆర్ లక్ష కోట్ల ఆస్తులపైనా కౌంటర్ ఇచ్చారు. మరి రెండ్రోజుల్లో సీఎం సభలో ఏం తేల్చబోతున్నారు? ఆస్తుల లెక్కల్ని డీకోడ్ చేస్తారా? సీఎం బయటపెట్టబోయే కేసీఆర్ పాపాల చిట్టా ఏంటి? బీఆర్ఎస్ ను కౌంటర్లకు ఫుల్ స్టాప్ ఎలా పెట్టించబోతున్నారన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది.ప్రభుత్వం అడ్డగోలుగా అప్పులు చేస్తోందంటూ ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని చెప్పిన సీఎం రేవంత్.. గత ప్రభుత్వం చేసిన అప్పులు, వాటికి చెల్లించిన వడ్డీలతో సహా లెక్కలు క్లియర్ కట్ గా చెప్పేశారు. 2023 డిసెంబర్ 1 నాటికి అప్పులు 6,69,257 కోట్ల అప్పులు, చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు 40,154 కోట్లు, ఇతర పెండింగ్ బిల్లులు 1,09,740 కోట్లు ఉన్నాయన్నారు. ఇవన్నీ కలిపితే మొత్తం అప్పులు 8,19,151 కోట్లు అయ్యాయన్నారు. ఇక తమ ప్రభుత్వం 1,53,359 కోట్ల అప్పులు చేసిందని, ఇందులో కేసీఆర్ చేసిపెట్టిన అప్పుకు 15 నెలల్లో చెల్లించింది 88,591 కోట్లు, వడ్డీలకు 64,768 వేల కోట్లు ఇచ్చామన్నారు. ఇవన్నీ పోతే తమ ప్రభుత్వం చేసిన అప్పు 4,682 కోట్లు మాత్రమే అని క్లారిఫికేషన్ ఇచ్చారు.సీఎం పదేపదే ఢిల్లీ వెళ్తున్నారంటూ బీఆర్ఎస్ ప్రచారం చేస్తోంది. వాటికి కూడా సీఎం గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 15 నెలల్లో 32 సార్లు ఢిల్లీకి వెళ్లి మూడుసార్లు ప్రధాన మంత్రిని కలవడాన్ని గుర్తు చేస్తున్నారు. అటు ఫామ్ హౌస్ లో క్యాప్సికం పండిస్తే ఎకరాకు కోటి రూపాయల ఆదాయం వస్తుంటే.. అదే ఫార్ములా రైతులు, యూత్ కు చెప్పాలని సవాల్ చేస్తున్నారు సీఎం.తెలంగాణ ఆదాయాన్ని పెంచి, ప్రజలకు పంచాలనే ఆలోచనతో ఉన్నామంటున్నారు సీఎంసో గ్రౌండ్ క్లియర్ గా ఉంది. మ్యాటర్ రెడీగా ఉంది. ఇప్పుడు వచ్చింది ఇంటర్వెల్ మాత్రమే. పిక్చర్ అబీ బాకీ హై అంటున్నారు సీఎం. కేసీఆర్ ఆస్తుల చిట్టాను బయటికి తెస్తారా? గత పదేళ్ల పాలనలో జరిగినవి మరింతగా సాక్ష్యాలతో బయటపెడుతారా? మరి 19, 20 తేదీల్లో ఏం జరుగుతుందో చూడాలి.

# మైనర్ బాలికను అపహరించి వ్యభిచారం చేయించేందుకు యత్నిస్తున్న ముఠా అరెస్టు



హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)మార్చి18:లినగరంలోని ఓ మైనర్ బాలికను అపహరించి అత్యాచారానికి పాల్పడిన అనంతరం వ్యభిచారం చేయించేందుకు యత్నిస్తున్న ఆరుగురు సభ్యుల ముఠా అరెస్టు. ఇందులో ఒక మైనర్ బాలికతో సహా ఒక మహిళ, నలుగురు వ్యక్తులను మీల్స్‌కాలనీ పోలీసులు మంగళవారం అరెస్టు చేసారు. వీరి నుండి పోలీసులు ఒక కిలో ఎనిమిది వందల గ్రాముల గంజాయితో పాటు ఒక కారు, 75వేల రూపాయల నగదు, నాలుగు సెల్ ఫోన్లతో పాటు ప్రధాన నిందితురాలి ఇంటి వద్ద భారీ స్థాయిలో కండోమ్ ప్యాకేట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.లి పోలీసులు అరెస్టు చేసిన నిందితుల వివరాల ప్రకారం ముస్కు లత, ల్యాదేళ్ళ గ్రామం, దామెర మండలం, వరంగల్ జిల్లా, మైనర్ బాలిక, వరంగల్ శంభుని పేటకు చెందిన అబ్దుల్ అఫ్నాన్, షేక్‌సైలాని బాబా, మహ్మద్ అల్తాఫ్, మీర్జా ఫైజ్ బేగ్ ఆలియాస్ వదూద్ లను పోలీసులు అరెస్టు చేసారు. ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ ఈ 11వ తేదిన మైనర్ బాలిక కనిపించడం లేదని వచ్చిన ఫిర్యాదుపై మీల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి సదరు బాలికను ములుగు క్రాస్ రోడ్డు వద్ద గుర్తించి బాలికనకు పోలీసుల సంరక్షణలో తీసుకోని విచారించగా తనను కొంత మంది వ్యక్తులు అపహరించి,గంజాయి త్రాగించిన అనంతరం అత్యాచారానికి పాల్పడినట్లుగా సదరు బాలిక పోలీసులకు వెల్లడిరచడంతో అప్రమత్తమైన పోలీసులు పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు సెంట్రల్ డిసిపి షేక్ సలీమా పర్యవేక్షణలో వరంగల్ ఏసిపి అధ్వర్యంలో మూడు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసిన నిందితులను పట్టుకొని విచారించగా. ఈ వ్యవహరంలో ప్రధాన నిందితురాల్కెన ముస్కు లత, ల్యాదేళ్ళ గ్రామంలో వ్యభిచార వృత్తిని కొనసాగిస్తూ, తల్లిదండ్రులు మరణించడంతో మరో మైనర్ నిందితురాలికి తన ఇంటిలోనే ఆశ్రయం కల్పించింది. ప్రధాన నిందితురాలు వ్యభిచార వృత్తి కొనసాగిస్తుండంతో తన వృత్తిలో అవసరమైన కొత్త మహిళలు లేదా బాలికలను తీసుకొచ్చి ఈ వ్యభిచారం నిర్వహించడం ద్వారా పెద్ద మొత్తం డబ్బు వస్తాయని దానిలో నీకు కొంత డబ్బు ఇస్తానని మైనర్ నిందితురాలకి తెలపడంతో, దీనికి సిద్దపడిన మైనర్ నిందితురాలు తన స్నేహితరాలితో పరిచయమయి బాధిత బాలికను లక్ష్యంగా చేసుకొని మైనర్ నిందితురాలు ఇంస్టాగ్రాం ద్వారా బాధిత బాలికతో పరిచయం పెంచుకోవడమే కాకుండా బాలిక స్కూల్ వెళ్ళే సమయంలో నిందితురాలు బాధిత బాలికను కలవడంత పాటు కొన్ని మైనర్ నిందితురాలి ప్రియుడ్కెన నిందితుడు అబ్దుల్ అఫ్నాన్‌తో కలిసి బాలికను తీసుకవెళ్ళి మద్యం, గంజాయిని త్రాగటం అలవాటు చేసారు. నిందితురాలిపై మరింత నమ్మకం కలిగేందుకు బాలికకు షాపింగ్ మాల్స్‌కు తీసుకవెళ్ళి బట్టలను ఇప్పించడంతో వీరిపై నమ్మకం కలగడంతో సదరు బాధిత బాలిక వీరిని నమ్మి ఈ నెల 11వ తేదిన మైనర్ బాలికను నిందితురాలు తన ప్రియుడుతో మరో ఇద్దరు నిందితుల్కెన షేక్‌సైలాని బాబా, మహ్మద్ అల్తాఫ్‌లతో కలిసి కారులో బయలుదేరి గంజాయి విక్రయాలు చేసే మీర్జా ఫైజ్ బేగ్ వద్ద గంజాయిని కొనుగొలు చేసి నర్సంపేట శివారు ప్రాంతంలో నిందితుల్లో ఒకడ్కెన షేక్‌సైలాని బాబాకు చెందిన ఓ పురాతన ఇంటిలో బాధిత బాలికను తీసుకవెళ్ళి గంజాయి త్రాగించి షేక్ సైలాని బాబా బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం బాలికను నువ్వు రేపటి నుండి మేము చేప్పినట్లుగా వినాలి లేకుంటే నువ్వు గంజాయి త్రాగుతుండగా, అత్యాచారం చేసేది సెల్‌ఫోన్లో చిత్రికరించామని (వాస్తవంగా వీడియా తీయలేదు).ఈ వీడియోను బయట పెడటామని బెదిరించి సదరు మైనర్ బాలికను ములుగు క్రాస్ రోడ్డు వదిలి అక్కడి నుండి పారిపోయారని నిందితులు పోలీసుల ఎదుట అంగీకరించారు. నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా,వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, మీల్స్ కాలనీ ఇన్స్‌స్పెక్టర్ వెంకటరత్నం,ఎస్.ఐలు శ్రీకాంత్, సురేష్‌లతో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# మైహోమ్స్ జూపల్లి రామేశ్వరావుపై చర్యలు తీసుకోవాలి: న్యాయవాది కమతం నాగార్జున



సూర్యపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) మార్చి 18:సూర్యపేట జిల్లా మేళ్లచెరువు రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 876లో10 ఎకరాల ప్రభుత్వ భూమికి ఫోర్జరీ పత్రాలతో సేల్ డీడ్ నిర్వహించారని మైహోమ్ సిమెంట్స్ చైర్మన్ జూపల్లి రామేశ్వరావు, ప్రభుత్వ భూమి రిజిస్టర్ కు సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం న్యాయవాది కమతం నాగార్జున హుజూర్ నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు ల కు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని ఏ విధంగా ఫోర్జరి పత్రాలతో రిజిస్ట్రేషన్ నిర్వహించారో ఆ భూమిలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాల వివరాలు, గ్రామపంచాయతీ పన్ను ఎగవేతపై ఆధారాలతో లిఖితపూర్వకంగా వినతి పత్రం ఆర్డీవోకు అందజేసినట్లు ఆయన తెలిపారు మైహోమ్ సిమెంట్స్ అధినేత జూపల్లి రామేశ్వరరావు బంధువు రౌతు భుజంగరావు పేరిట మేళ్లచెరువు రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 876 లో గల 10ఎకరాల ప్రభుత్వ భూమికి ఫోర్జరీ పత్రాలు సృష్టించారని ఆరోపించారు. ఈ సర్వే నెంబర్లు మొత్తం 446 ఎకరాల ప్రభుత్వ బంచారాయి భూమి ఉండగా, 10 ఎకరాల ప్రభుత్వ భూమి హైదరాబాద్ కు చెందిన రౌతుభుజంగరావు అనే వ్యక్తి మైహోమ్ అధినేత జూపల్లి రామేశ్వరావుకు విక్రయించినట్లుగా రెవిన్యూ, సబ్ రిజిస్టర్ అధికారులను తప్పుదోవ పట్టించి ప్రభుత్వ భూమికి సెల్ డిడ్ చేశారని సేల్ డిడ్ నిర్వహించిన ప్రభుత్వ భూమిని లావుని పట్టాగా మైహోమ్ సిమెంట్స్ పేరిట రెవిన్యూ రికార్డులు,పహానిలలో అధికారులు నమోదు చేశారని ఎటువంటి క్రయవిక్రయాలకు అవకాశం లేని, నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూమికి ఫోర్జరీ పత్రాలు సృష్టించి అట్టి భూమిని కబ్జా చేసి మైహోమ్ సిమెంట్ పరిశ్రమ ప్రధాన గేటు నిర్మించారని, అట్టి అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని ఫిర్యాదు లో పేర్కొన్నాడు. 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేయడమే కాకుండా, అక్రమ నిర్మాణాలు చేపట్టి గ్రామపంచాయతీకి పన్ను కూడా చెల్లించడం లేదని న్యాయవాది నాగార్జున ఆరోపించారు. ప్రస్తుతం ఈ పది ఎకరాలకు దక్షిణ హద్దుగా ఉన్న డొంకదారిని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని, అట్టి అక్రమ నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేయాలని ఆయన ఆర్డిఓ ను కోరారు ప్రభుత్వ భూమికి సేల్ డీడ్ నిర్వహించిన మైహోమ్స్ అధినేత జూపల్లి రామేశ్వరరావు సహా మరో 6 మందిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. మైహోమ్ సిమెంట్స్ యాజమాన్యం నుండి 10 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని న్యాయవాది నాగార్జున డిమాండ్ చేశారు.

# స్టోర్ బియ్యాన్ని వివిధ ప్రాంతాలకు తరలిస్తున్న ముఠాను కఠినంగా శిక్షించాలి : బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు



మణుగూరు, మార్చి 18 (భారతశక్తి):మణుగూరు నుండి టన్నుల కొద్దీ పిడిఎస్ బియ్యాన్ని ముఠాలుగా ఏర్పడి ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న వారిని కఠినంగా శిక్షించాలని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ మణుగూరు నుండి వెళ్తున్న స్టోర్ బియ్యం ఇతర ప్రాంతాల్లో పట్టుబడుతున్నాయన్నారు. అందులో భాగంగా సోమవారం కూడా అశ్వాపురంలో స్టోర్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పేద మధ్య తరగతి కుటుంబాలకు మేలు చేసేవిధంగా రూపాయి కే కిలో బియ్యం పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ యొక్క పథకాన్ని నీరుగార్చి పేద ప్రజలకు అందవలసిన స్టోర్ బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్న ముఠాను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. పిడిఎస్ పక్కదారి పట్టించే ముఠాలకు ఎవరైతే కొమ్ముకాస్తున్నారో వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు స్పందించి స్టోర్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ కుంట లక్ష్మణ్, మండల కో కన్వీనర్ బొలిశెట్టి నవీన్, పట్టణ కోకన్వీనర్ నూకరపు రమేష్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, ముద్దంగుల కృష్ణ, అక్కి నరసింహారావు, ఆవుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాలలు ఉన్నత ప్రామాణాల విద్యకు నిలయాలు: జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్



మణుగూరు, మార్చి 18 (భారతశక్తి): సింగరేణి పాఠశాలలు ఉన్నత ప్రమాణాల విద్యకు నిలయాలని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ అన్నారు. మంగళవారం పివి కాలనీలోని సింగరేణి పాఠశాలలో టెన్త్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జియం, విశిష్ట అతిథిగా స్కూల్ కరస్పోండెంట్ అండ్ డిజిఎం (పర్సనల్)లు పాల్గొన్నారు. అనంతరం జిఎం మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులకు సకల సౌకర్యాలతో పాటు వైజ్ఞానిక, సృజనాత్మకతతో కూడిన ఉన్నత విద్యను భోధిస్తుందని కొనియాడారు. సింగరేణి పాఠశాలలో చదివిన విద్యార్థులు నేడు వివిధ రంగాలలో రాణిస్తూ ఉన్నత స్థానాల్లో తమ ప్రతిభను చాటుతు ఎంతో కీర్తిగడిస్తు న్నారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావంతో ఉన్నత చదువులు చదువుతూ, ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధిస్తూ గొప్ప విద్యావంతులుగా ఎదిగి తాము చదువుకున్న పాఠశాల పేరు ప్రతిష్టలు మరింతగా పెంచాలని సూచించారు. 100% ఫలితాలతో పాటు వంద శాతం 10/10 ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. సమయం ఎంతోవిలువైనది కాబట్టి సెల్ ఫోన్ లకు, టివి లకు దూరంగా ఉండాలని, సమయాన్ని వృధా చేయకుండా చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని. 10వ తరగతి పరీక్షలకు సంసిద్ధంగా ఉన్న విద్యార్థులతో పాటు వచ్చే సంవత్సరం పదవ తరగతిలో ప్రవేశించనున్న విద్యార్థిని విద్యార్థులు కూడా శ్రద్ధగా చదువుతూ పై చదువులలో జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రథమ శ్రేణి ర్యాంకులు సాధించడం ద్వారా గొప్ప విద్యావంతులుగా ఎదిగి తల్లిదండ్రులు కన్న కలలు నిజం చెయ్యాలని, సమాజానికి, దేశానికి స్ఫూర్తిదాయకమైన సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా సి అండ్ఎండి బలరామ్ నాయక్, సెక్రెటరీ ఎడ్యుకేషన్ శ్రీనివాస్ లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలలో మెరుగైన మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాక్షింస్తూ విద్యార్థులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారని పాఠశాల కరెస్పాండెంట్ డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అతిథులచే హాల్ టికెట్, పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం స్వరూపరాణి, ఆర్ కల్యాణి, ఎన్ అనురాధ, ఎం కృష్ణబాబు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు



మణుగూరు, మార్చి 18 (భారతశక్తి): మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం మూడో రోజు దీక్షలను సామాజిక కార్యకర్త కర్నే రవి పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా కర్నె రవి మాట్లాడుతూ ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలన్నారు. ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్లు లో వర్గీకరణ వర్తింపజేసేలా అమలు చేయాలని ఆర్డినెన్స్ జారి చేసి మాదిగ మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బోయిళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహా జననేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రిలే నిరాహారదీక్షలు కొనసాగించడం జరుగుతుందన్నారు. ఎస్సి వర్గీకరణ చట్టబద్ధత చేసిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ దీక్షలో మండల ఇన్చార్జి కొమ్ము హుస్సేన్, మండల అధ్యక్షులు మోదుగు వెంకటేశ్వరరావు, ఉసికల కొండయ్య, కుమారస్వామి, పోడుతూరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలలో మనోధైర్యాన్ని పెంచుతున్న.. కరాటే మొగలి కృషి అభినందనీయం: డాక్టర్ అంబేద్కర్ ఐటిఐ కరస్పాండెంట్ కే .వెలన్ కుమార్



భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 18 (భారతశక్తి):సమాజంలో నిస్సాత్కు గురి అవుతున్న ఆడపిల్లలకు మనోధైర్యం కల్పిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వేదికగా తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాల్లో 15వ సారి టైక్వాండో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం ఉర్దూ గర్ల్లో నిర్వహించిన ఆంధ్ర ,తెలంగాణ రాష్ట్రాలలో 15వసారి నిర్వహించిన టైక్వాండో కుంపు కరాటే ప్రోగ్రాం కి ముఖ్య అతిథులుగా టైక్వాండో చైర్మన్ టి బలరాం చౌదరి , డాక్టర్ అంబేద్కర్ ఐటిఐ కరస్పాండెంట్ కే .వెలన్ కుమార్ , జిల్లా అధ్యక్షులు నిట్ట ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... ఆడపిల్లలలో మనోధైర్యాన్ని కల్పిస్తూ.. గ్రామీణ ప్రాంతంలో ఆడపిల్లలను ఒక వేదికగా కల్పిస్తూ వారికి మనోధైర్యం కల్పిస్తున్న టైక్వాండో మాస్టర్ మొగిలి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వేయ ప్రాసాలతో కలిగిన పిల్లలకు ఉచిత భోజన సదుపాయాలు కల్పించిన టైక్వాండో నిర్వహణకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్స్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ యుగంధర్ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు నిట్ట ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ కవ్వాల నగేష్, కనుగుంట్ల కుమార్, ట్రెజరర్ దానియ విజయరాజు, లయన్ బాలు, కమిటీ మెంబర్ రైల్వే జే.ఈ. మంగలి ఎల్లయ్య ,పనికేల సుదర్శన్ ,జి సాయి, సిద్దు, శ్రావణ్, ప్రసాద్, భానుచందర్, రామకోటి తదితరులు పాల్గొని మొగిలి మాస్టర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



బూర్గంపాడు, మార్చి 18 (భారతశక్తి):మండల పరిధిలోని సారపాక, గాంధీనగర్ లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి సూచన మేరకు బర్మావత్ రాంబాబు నాయక్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పుకొని తమ కాళ్లపై తాము నిలబడి తమ ఆర్థికస్థితిగతులను మెరుగు పరుచుకునేందుకు యువతకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సహాయాన్ని అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన సందర్భంగా చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కొట్టే అనిల్, యువజన నాయకులు చల్ల అజయ్, భుక్య లక్ష్మణ్, గూగుల్ శంకర్, రఘు, ఇనపనూరి గోపి, రాగ జీ నరేష్, వెంకట్, జీవకుమార్, రాజ్ కుమార్, దాసరి కృష్ణ, మాలోత్ బాలాజీ, రామ్ రెడ్డి, గాలపాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కుష్ఠ వ్యాధి గుర్తింపునకు ఇంటింటి సర్వే

భగత్‌నగర్, మార్చి 19: కుష్ఠ వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఇంటిలో సర్వే నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు.



కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్ఠ వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 30వ తేదీ వరకు కుష్ఠ వ్యాధి గుర్తింపు ఉద్యమంలో పాల్గొనాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రికార్డులను తనిఖీ చేశారు. ఫార్మసీ స్టోర్స్‌లో మందుల నిల్వలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్యాధికారి (లెప్రసీ అండ్ ఎయిడ్స్) డాక్టర్ సుధ, పీవో ఎంసీహెచ్ డాక్టర్ సనా జవేరియా, లెప్రసీ న్యూక్లియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిక్కత్, డాక్టర్ నజియా, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ లింగారెడ్డి, ప్రకాశ్. డీపీవో స్వామి పాల్గొన్నారు.

# స్పీకర్‌ను అవమానించడం హేయమైన చర్య

వేములవాడ టౌన్, మార్చి 18 : శాసనసభ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నాయకురాలా ఖబద్దార్ అంటూ వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీ నివాస్ బీఆర్ఎస్ నాయకులపై ఘాటు వ్యాఖ్యలుచేశారు. శాసన సభ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యల కు నిరసనగా వేములవాడ ము న్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ ఆర్టీసీ బస్టాండు ముందు జగదీ శ్వర్‌రెడ్డి, కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా విచ్చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మా ట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలోని నాయకులైన జగ దీశ్వర్‌రెడ్డి, కేటీఆర్ మాట్లాడే మాటలు అహంకా రపూరితమైనవన్నారు. వాళ్లకు గవర్నర్ అంటే గౌరవం లేదని, స్పీకర్ అంటే లెక్కలేదని విమ ర్శించారు. మంత్రులుగా పని చేసిన అనుభవం ఉండి రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాల్సిన వారు స్పీకర్ చైర్‌ను అవమానపరచడం హేయ మైన చర్యని మండిపడ్డారు. దళితబిడ్డ అయిన స్పీకర్‌ను అవమాన పరచడంతో యావత్ దేశం తెలంగాణ వైపు చూసి నివ్వెరపోయిందని అన్నా రు.

# దాహం తీరేదెట్లా?

కోటపల్లి, మార్చి 18 : కోటపల్లి మండలం షట్‌పల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో సుమారు 30 కుటుంబాలు ఉ ంటాయి. ఈ కాలనీకి తాగు నీరు సరఫరా చేసే బోరు బావి ఆరు నెలల క్రితం పాడైపోయింది. అలాగే మిషన్ భగీరథ పైప్‌లైన్ కూడా పనిచేయకపోవడంతో కాలనీవాసులు సమీపంలోనున్న వ్యవసాయ బోరుబావిపై ఆధారపడాల్సి వస్తున్నది. ఒకే ఒక్క వ్యవసాయ బావి ఉండడం వల్ల పనులన్నీ వదులుకొని అక్కడికి చేరుకొని తాగు నీటి కోసం పోటీ పడుతూ గొడవలు పెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొంది. అప్పుడప్పుడూ గ్రామ పంచాయతీ ట్యాంకర్ ద్వారా నీరు తీసుకొస్తుండగా, కాలనీ మొత్తానికి సరిపోవడం లేదని ఎస్సీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగు నీటి కోసం పడరాని పాట్లు పడుతున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. వేసవి ప్రారంభంలోనే పరిస్థితి ఇలా ఉంటే.. ముున్ముందు ఎలాగని వారు ఆందోళన చెందుతున్నారు.

ఎస్సీ కాలనీ వరకు మిషన్ భగీరథ పైప్‌లైన్ ఉన్నప్పటికీ నీరు సరఫరా కావడం లేదు. అధికారులు పైప్‌లైన్‌కు మరమ్మతులు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. తాగునీరు సరఫరా అవుతుందని అధికారులు చెబుతుండగా, చుక్క నీరు అందడం లేదని కాలనీ వాసులు స్పష్టం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని తాగు నీటి సమస్యకు సత్వరమే పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

ఈ ఫొటోలోని దివ్యాంగుడి పేరు మాసు మల్లయ్య. ఇతనిది కోటపల్లి మండలం షట్‌పల్లిలోని ఎస్సీ కాలనీ. నెలల తరబడి తాగు నీరు సరఫరా కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. నిత్యం తన వాకర్ సాయంతో సమీపంలోని వ్యవసాయ పంప్‌సెట్ వద్దకు వెళ్లి తాగు నీరు తెచ్చుకుంటున్నాడు. బోరుబావి పనిచేయక.. మిషన్ భగీరథ నీరు రాక ఈ దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సమస్య పరిష్కరించాలని కాలనీవాసులంతా వేడుకున్నా పట్టించుకునే నాథుడు లేకుండా పోయాడని వాపోతున్నాడు.

# వసతి గృహాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి

కోటపల్లి : ప్రభుత్వ వసతి గృహాల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టు కోటపల్లి తహసీల్దార్(రాఘవేంద్రరావు, ఎంపీడీవో లక్ష్మయ్య ( , ఎస్సై రాజేందర్ అన్నారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలకేంద్రంలోని ఎస్సీ హాస్టల్, కేజీబీవీ ఆశ్రమ పాఠశాలను సందర్శించిన వారు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.

ఎస్సీ హాస్టల్‌లో సమస్యలను కలెక్టర్ దృష్టికి సమస్యలు తీసుకువెళ్లి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. 10వ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. బాలికలు ఉన్న వసతి గృహాల్లో మహిళ కానిస్టేబుళ్లను ఇన్‌చార్జిగా నియమించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నవీన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సందీప్ పాల్గొన్నారు.

# ఐసీడీఎస్ కు బడ్జెట్లో కోతలు, కార్పొరేట్ సంస్థలకు రూ.16 లక్షల కోట్ల బ్యాంక్ రుణాల రద్దు: సంకే రవి సీపీఎం జిల్లా కార్యదర్శి

మంచిర్యాల టౌన్ మార్చి 18 (భారత శక్తి): కేంద్రంలోని బీజేపీ,మోడీ ప్రభుత్వానికి కార్పొరేట్ సంస్థల అధిపతులపై ఉన్న ప్రేమ కనీసం పేదలకు సేవలందిస్తున్న ఐసీడీఎస్ అంగన్వాడి ల పట్ల లేకపోవడం చోచనీయం అని సిపిఎం జిల్లా కార్యదర్శి తెలిపారు. కార్పొరేట్ సంస్థలు బ్యాంక్ ల వద్ద తీసుకున్న రుణాల్లో రూ:16 లక్షల కోట్ల రుణాలు రద్దు చెయ్యడం.మరో ప్రక్క కేంద్ర బడ్జెట్ లో ఐసీడీఎస్ కు నిధులు తగ్గించడం దుర్మార్గం.దేశ వ్యాప్తంగా కోట్లాది మంది పేదలకు సేవలందిస్తున్న ఐసీడీఎస్ సంస్థను నిర్వీర్యం చెయ్యడం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తుంది.ఇందులో భాగంగానే జాతీయ నూతన విద్య విధానం,రోజుకో క్రొత్త యాప్ లు,ఎన్నికల్లో అనేక వామీలిచ్చిన రాష్ట్రంలోనీ కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుంది.లక్షలాది రూపాయల వేతనాలు,అల వెన్సులు తీసుకుంటున్న ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యే వరకు కూడ వారు చేస్తున్న పని వివరాలు,ప్రజలకు సేవలందిస్తున్నార లేదా? అనే వివరాలను తెలిజెయ్యడం కోసం వారి చుట్టు %జజజ% కెమెరాలు,పోన్ యాప్ లు ఎందుకు పెట్టడం లేదని సీపీఎం ప్రశ్నిస్తున్నాది.ఈ కార్యక్రమంలో సంకే రవి సీపీఎం మంచిర్యాల



జిల్లా కార్యదర్శి,గుమస అశోక్,దూలం శ్రీనివాస్ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు,మరియు సీఐటీయూ నాయకులు దుంపల రంజిత్ కుమార్,జి .ప్రకాష్,చల్లురి దేవదాసు, ఎం.బ్రమయ్య జిల్లా అధ్యక్షులు %ూ×ూఔఖ%,పాయిరాలా రాములు రజక సంఘం జిల్లా కార్యదర్శి.అంగన్వాడి యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# లే అవుట్లు, ప్లాట్ల అనుమతులకు సంబంధిత శాఖల అధికారుల నివేదికలు స్పష్టంగా సమర్పించాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మార్చి 18: లే అవుట్లు, ప్లాట్ల అనుమతులకు సంబంధిత శాఖల అధికారుల నివేదికలు స్పష్టంగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో తెలంగాణ బి -పాస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో లే అవుట్లు, ప్లాట్ల అనుమతులకు ఆయా శాఖల అధికారుల నివేదికలను సమర్పించాలని అన్నారు. ఆయా లే అవుట్లు సంబంధిత అధికారులు పరిశీలించి పూర్తి నివేదికలు అందజేయాలని తెలిపారు. రెవిన్యూ, విద్యుత్, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, నీటిపారుదల, మున్సిపల్, టౌన్ ప్లానింగ్ తదితర శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, పంచాయతీ రాజ్ ఈఈ దుర్గా ప్రసాద్, రోడ్లు భవనాల శాఖ ఈఈ రవి శంకర్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, డిటిసిపిఓ సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కెఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆట వస్తువుల పంపిణీ.



మందమర్రి టౌన్, మార్చి 18 (భారత శక్తి):మందమర్రి విలేజ్ రామకృష్ణాపూర్ లోని కేఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు కలకుంట్ల సందీప్ రావు పుట్టినరోజు సందర్భంగా గ్రామీణ యువకులకు క్రీడా సామాగ్రిని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాలుగు గ్రామాల యువకులకు అందించడం జరిగింది అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కే.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు చేయడానికి ఎప్పుడు ముందు ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎనగందుల సత్యనారాయణ జంజీరాల వెంకటేష్.రాము. బచ్చలి ప్రవీణ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫిజిక్స్, ఎకనామిక్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మార్చి 18: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలలో భాగంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫిజిక్స్, ఎకనామిక్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళవారం రోజున ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫిజిక్స్, ఎకనామిక్స్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 38 కేంద్రాలలో 8423 మంది విద్యార్థులకు గాను 8243 మంది విద్యార్థులు హాజరు కాగా, 180 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. ఇందులో 7140 మంది విద్యార్థులు జనరల్ అభ్యర్థులకు గాను 6999 మంది హాజరు అయ్యారని, 141 మంది గైర్ హాజరు అయ్యారని, వొకేషనల్ కోర్సులో 1283 మందికి గాను 1244 మంది హాజరు కాగా 38 మంది విద్యార్థులు గైర్ హాజరయ్యారని తెలిపారు. ఈ రోజు జరిగిన పరీక్షలలో ఏ విద్యార్థి కూడా మాల్ ప్రాక్టీసు క్రింద బుక్ చేయబడలేదని తెలిపారు.



# నీళ్లు సాధించేదాకా పోరాటం

పెద్దపల్లి, మార్చి 18 యావత్ రాష్ట్రానికే నీటి కుండగా పేరుగాంచిన గోదావరి తీరం నేడు కాంగ్రెస్ సర్కారు కుట్ర పూరిత రాజకీయాలతో ఎడారిగా మారిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆందోళన వ్యక్తం చేశారు. సాగు, తాగునీళ్లను సాధించుకునే వరకూ పోరాడుతామని స్పష్టం చేశారు. 'గోదావరి తల్లి కన్నీటి గోస' మహాపాదయాత్రతో యావత్ తెలంగాణను కదిలిస్తుందని, కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలిగిస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, తెలంగాణ ఉద్యమకారుడు బొడ్డు రవీందర్ ఆధ్వర్యంలో గోదావరి తల్లి కన్నీటి గోసను కండ్లగడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు విశిష్టతను వివరిస్తూ, కాంగ్రెస్ సరారు నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ 180 కిలో మీటర్ల మహా పాదయాత్ర చేపట్టారు.

%ఈ నెల 22 వరకు సాగనున్న ఈ యాత్రను సోమవారం ఉదయం గోదావరిఖని గోదావరి తీరంలో కోరుకంటి చందర్, బొడ్డు రవీందర్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధుకర్, నడిపల్లి దివాకర్‌రావుతో కలిసి కొప్పుల ప్రారంభించారు. మొదటి రోజు 30 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారు. రాత్రి 9గంటల వరకు పెద్దపల్లికి చేరుకున్నారు. యాత్ర పొడవునా ప్రజలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ప్రారంభ కార్యక్రమంలో కొప్పుల మాట్లాడుతూ.. వృథాగా సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను ఒడిసి పట్టి తెలంగాణ బీళ్లకు మళ్లించిన అపర భగీరథుడు కేసీఆర్ అయితే, కడుపు మంటతో కాళేశ్వరంపై నిందలు వేసి రైతుల కన్నీటికి సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు కారణమైందని దుయ్యబట్టారు. కాళేశ్వరం అంటే కాంగ్రెస్ చెప్పే కట్టు కథ కాదని, మూడు బరాజ్‌లు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్‌హౌస్‌లు, 200 కిలో మీటర్ల సొరంగాలు, 1530 కిలో మీటర్ల గ్రావిటీ కెనాళ్లు, 98కిలో మీటర్ల ప్రెజర్‌మెంట్స్, 141 టీఎంసీలను 530 మీటర్ల ఎత్తుకు ఎత్తిపోయడం, 240 టీఎంసీల ఉపయోగంతో ప్రాజెక్టును గొప్పగా నిర్మించినట్లు వివరించారు.

ఒక్క మేడిగడ్డలో పిల్లర్ కుంగినంత మాత్రాన ప్రాజెక్టు పోదని, ప్రతి రైతన్న పంట పొలంలో కాళేశ్వరం ఉంటుందన్నారు. కేసీఆర్ గుర్తులను చెరిపేస్తానంటున్న రేవంత్‌రెడ్డి కాళేశ్వరంతో పండిన పంటల గుర్తులు, రైతులు గుండెల్లో ఉన్న స్థానాన్ని చెరిపేయలేరని చెప్పారు. కేసీఆర్‌పై రేవంత్‌రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను యావత్ తెలంగాణ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని, తగిన సమయంలో ఆయనకు, కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతారన్నారు. మహాపాదయాత్రతో రామగుండంలో అగ్గి రాజుకున్నదని, ఈ ఉ ద్య మం రాష్ట్రవ్యాప్తంగా సాగుతుందన్నారు.

ఇది చిన్న పోరాటమే కావచ్చు కానీ, దాని వెనుక న్యాయం ఉంటే రాష్ట్రమంతటా అంటుకుంటుందని, అదే మహోద్యమం అవుతుందన్నారు. కేసీఆర్ అండదండలతో నీళ్ల సాధించే వరకూ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసిన కోరుకంటి చందర్, బొడ్డు రవీందర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మూల విజయరెడ్డి, కౌశిక్ హరి, రఘువీర్‌సింగ్, నడిపెల్లి అభిషేక్‌రావు, ఉప్పు రాజ్ కుమార్, నారాయణదాస్ మారుతి, బొడ్డుపల్లి శ్రీనివాస్, జేవీ రాజుతో పాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కాళేశ్వరంపై కక్షగట్టి ఉన్న నీళ్లను కిందికి వదిలి లేని కరువును కాంగ్రెస్ తీసుకువచ్చింది. రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. ఎండిన పొలాల్లో రైతులు పశువులను మేపుతున్నారు.

# పెంచికల్‌పేట్ అడవుల్లో వేట

కుమ్రం భీం ఆసిఫాబాద్, మార్చి 18: కాగజ్‌నగర్ ఫారెస్ట్ డివిజన్ పరిధిలోని పెంచికల్‌పేట్ అడవుల్లో వన్యప్రాణులకు రక్షణ కరువవుతున్నది. వేటగాళ్లు అటవీ జంతువులను వెంటాడి చంపడం కలకలం రేపుతున్నది. కేవలం రెండు రోజుల వ్యవధిలో రెండు ఘటనలు వెలుగులోకి రాగా, స్థానికంగా చర్చనీయాంశమవుతున్నది. శుక్రవారం పెంచికల్‌పేట్ మండలం అగర్‌గూడ వద్ద అధికారులు తనిఖీ చేస్తుండగా, బైక్‌లపై వస్తున్న పెంచికల్‌పేట్‌కు చెందిన అప్పాజి, అప్పాజి వెంకటేశ్, మేకల రమేశ్, ఒడ్డుగూడెంకు చెందిన బింకరి తిరుపతిని ఆపి పరిశీలించారు.

వారి వద్ద రెండు గొడ్డళ్లు లభించాయి. వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా, బొక్కివాగు సమీపంలోని అగర్‌గూడ అటవీ ప్రాంతంలో విద్యుత్ తీగలు అమర్చి ఒక నీలుగాయిని చంపి వండుకొని తిన్నట్లు ఒప్పుకున్నారు. ఈ ఘటనపై అటవీ అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు. ఇందులో మరికొంత మంది పాల్గొని ఉంటారని అటవీ అధికారులు భావిస్తున్నారు.

ఇక శనివారం రాత్రి లోడ్‌పల్లి శివారు.. కొత్తవాడ సమీపంలోని అటవీ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న అటవీ అధికారులకు అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు



ఎదురుపడ్డారు. వారిని తనిఖీ చేయగా మాంసంతో కూడిన సంచులు లభించాయి. నిందితులు పరారవుతుండగా, అటవీ అధికారులు వారిని వెంబడించి పట్టుకొని విచారణ చేపట్టారు. చుక్కల దుంపిని చంపినట్లు వారు ఒప్పుకున్నట్లు తెలిసింది. వారి వద్ద నుంచి చుక్కల దుప్పి చర్మాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో గొర్ల శేఖర్, బొల్లబోయిన గంగయ్య, ఆత్రం శంకర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఎస్‌వో వేణుగోపాల్ తెలిపారు.

రక్షణ కరువు

కాగజ్‌నగర్ అటవీ డివిజన్‌లో యేటేటా పులుల సం చారం పెరుగుతోంది. పులులను సంరక్షించేందుకు అటవీ అధికారులు చర్యలు చేపడుతున్నారు. పులులతో పాటు వన్యప్రాణాలకు హాని కలిగించవద్దని అటవీ గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అయితే, పులులకు కావాల్సిన ఆహారంగా శాఖాహార జంతువుల సంతతిని పెంచేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నప్పటికీ వేటగాళ్ల బారి నుంచి మాత్రం వాటిని కాపాడలేకపోతున్నారన్న ఆరోపణలున్నాయి.

# చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మార్పీఎస్

ఎమ్మిగనూరు

ఎస్సీ వర్గీకరణ అమలు కు ఏర్పాటైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా ఏక సభ్య కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహళ్లి మహదేవ్ మాదిగ ల ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణం నందు ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాడు నేడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో జరిగిన ఉద్యమానికి అండగా నిలబడడమే కాకుండా ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన ఘనత చంద్రబాబుకు దక్కిందన్నారు. మంత్రిమండలిలో ఆమోదించిన వర్గీకరణ నివేదికను తక్షణమే అసెంబ్లీలో చర్చకు తీసుకువచ్చి, జాతీయఎస్సీ కమిషన్ అభిప్రాయానికి పంపి వెంటనే ఆర్డినెన్స్ తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ లో వర్గీకరణను అమలు చేసి ఎస్సీ 59 ఉప కులాలకు విద్యా, ఉ ద్యోగ అవకాశాలు కల్పించి సామాజిక న్యాయం చేయాలని కోరారు. చంద్రబాబుకు కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు రుణపడి ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు హాలహర్వి యోబు మాదిగ, బూదూరు ప్రకాశం మాదిగ, ఎమ్మిగనూరు సాల్మన్ మాదిగ, బనవాసి దేవేంద్రప్ప మాదిగ, గుడికల్ ఏసుదాసు మాదిగ, ఎమ్మిగనూరు నతానీయేలు మాదిగ, మూగతి గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు దేవపాల్ మాదిగ, నరసప్ప మాదిగ, చిన్న భీమన్న మాదిగ, ఆరెకంటి జయరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ముక్కలు ముక్కలుగా మహిళ మృతదేహం

అనకాపల్లి

బయ్యవరంలో ముక్కలు ముక్కలుగా మహిళ మృతదేహం కలకలం రేపింది. కశింకోట మండలం బయ్యవరంలో ఈ దారుణ ఘటన జరిగింది. గుర్తు తెలియని ఓ మహిళను దుండగులు హతమార్చారు. శరీర భాగాలను నడుము నుండి కింద పార్టు వరకు వేరు చేసి దుపట్లో చుట్టి జాతీయ రహదారి పక్కన పడేసినట్లు అనుమానం. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి పోలీసులు పరిశీలించారు. దుపట్లో ఒక చేయి, కాళ్లు ఉన్నట్లు గుర్తించారు. హత్యకు గురైన మహిళ వయసు సుమారు 40 ఏళ్లు ఉంటుందని కశింకోట సీఐ స్వామి నాయుడు వెల్లడించారు. క్లూస్ టీమ్ ఘటనాస్థలంలో ఆధారాలను పరిశీలించింది.

==========================



# పరుగుల ‘చిరు’త.. వైభవ్ సూర్యవంశీ

ఐపీఎల్ యువ క్రీడాకారుల కారా?నా! ఎంతోమంది యువ క్రికెటర్లను ప్రపంచానికి పరిచయం చేసిన వేదిక. ఈ సీజన్‌లో అందరి కళ్లూ రాజస్థాన్ రాయల్స్ టీమ్ సభ్యుడైన ఓ టీనేజ్ క్రికెటర్ మీద ఉన్నాయి. అతడే 13 ఏళ్ల వయసున్న వైభవ్ సూర్యవంశీ. అండర్-19, దేశవాళీ మ్యాచుల్లో ఇప్పటికే తన దూకుడైన బ్యాటింగ్ శైలితో పరుగుల ‘చిరు’తగా క్రీడాభిమానుల దృష్టిని ఆకర్షించాడు. ఐపీఎల్ మెగా వేలంలో ఈ టీనేజర్‌ను రాజస్థాన్ రాయల్స్ ఏకంగా రూ.1.10 కోట్లకు కొనుగోలు చేసింది.

క్రికెట్‌లో ఓనమాలు దిద్దించిన నాన్న

వైభవ్ స్వగ్రామం బిహార్‌లోని తాజ్‌పూర్ గ్రామం. తనకు నాలుగేళ్ల వయసున్నప్పుడు తొలిసారి బ్యాట్ పట్టుకున్నాడు. తొమ్మిదేళ్ల వయసు నుంచి ప్రొఫెషనల్ క్రికెట్ ఆడటం ప్రారంభించాడు. వైభవ్‌కు మొదట క్రికెట్‌లో వాళ్ల నాన్న సంజీవ్ సూర్యవంశీనే ఓనమాలు దిద్దించాడు. కుమారుడి కల నెరవేరడం కోసం తనకున్న పొలాన్ని కూడా అమ్మేశాడు. వైభవ్ కూడా అంకిత భావంతో క్రికెట్‌లో రాణిస్తూ వాళ్ల నాన్న తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకుసాగుతున్నాడు.

సొగసైన షాట్లు సొంతం!

వైభవ్ లెఫ్ట్‌హ్యాండ్ బ్యాటింగ్‌తో పవర్‌ఫుల్ హిట్టర్‌గా పరుగుల వరద పారిస్తున్నాడు. పృథ్వీషా, శిఖర్ ధావన్‌ను తలపించేలా ఇతడి బ్యాటింగ్ శైలి ఉంటుంది. స్వేర్ డ్రైవ్, డీప్ మిడ్-వికెట్‌పై పుల్, క్లాసిక్ కవర్ డ్రైవ్ వంటి షాట్లు ఇతడి అమ్ముల పొదిలో అస్త్రాలుగా ఉన్నాయి. ఆస్ట్రేలియా- 19 టీమ్ మీద టెస్టులో 62 బంతుల్లోనే 104 పరుగులు సాధించాడు. ఆ విభాగంలో రెండో అతివేగవంతమైన టెస్ట్ సెంచరీ బాదిన యువ క్రికెటర్‌గా రికార్డు సాధించాడు. విజయ్ హజారే ట్రోఫీ 2024లో 42 బంతుల్లోనే 71 పరుగులు సాధించాడు. ఈ మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనతో భారత్ తరఫున అతి పిన్నవయసులో లిస్ట్ ఎ క్రికెట్‌లో అర్ధశతకం బాదిన క్రికెటర్‌గా రికార్డు తన సొంతం చేసుకున్నాడు. వైభవ్‌కు బౌలింగ్ చేసే నైపుణ్యమూ ఉంది. లెఫ్ట్ ఆర్మ్ లెగ్ స్పిన్ వేయగలడు.

సచిన్, యువరాజ్ సింగ్ రికార్డు బ్రేక్...

వైభవ్ సూర్యవంశీ కేవలం 12 ఏళ్ల వయసులో బిహార్ తరఫున రంజీల్లో అరంగేట్రం చేశాడు. దేశవాళీ ఫస్ట్-క్లాస్ టోర్నమెంట్‌లో అతిపిన్న వయస్కులైన అరంగేట్ర ఆటగాళ్ల జాబితాలో సచిన్ తెందుల్కర్, యువరాజ్ సింగ్ రికార్డును బ్రేక్ చేసి వార్తల్లో నిలిచాడు. 2024లో ముంబయి, ఛత్తీస్‌గఢ్‌తో జరిగిన రెండు ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌ల్లో 31 పరుగులు చేశాడు. రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేయడానికి ముందే, సూర్యవంశీ ఇండియా బి అండర్-19 జట్టు తరఫున క్వాడ్రాంగులర్ అండర్-19 సిరీస్‌లో ఆడాడు. అక్కడ ఆరు ఇన్నింగ్స్‌ల్లో 177 పరుగులు సాధించాడు. వాటిలో రెండు అర్ధశతకాలున్నాయి. అలాగే వినూ మన్కడ్ ట్రోఫీలోనూ చక్కగా రాణించాడు. అయిదు మ్యాచుల్లో 78.60 సగటుతో 393 రన్స్ చేశాడు. అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో ఎనిమిదో స్థానంలో నిలిచాడు.

రాజస్థాన్ రాయల్స్ దూరదృష్టి...

యశస్వి జైస్వాల్, సంజుశాంసన్ లాంటి అద్భుత ఓపెనర్లు, అనుభవజ్ఞులైన మిడిలార్డర్ ఉన్న రాజస్థాన్ రాయల్స్ టీమ్‌లో వైభవ్‌కు ఈ సీజన్‌లో వెంటనే ఆడే అవకాశం రాకపోవచ్చు. ఇప్పటికిప్పుడు ప్లేయింగ్ ఎ లెవన్‌లో చోటు దక్కకున్నా... రానున్న రోజుల్లో వైభవ్‌కు బ్యాటింగ్ చేసే అవకాశం రావొచ్చు. వైభవ్‌లాంటి దూకుడైన, అద్భుతమైన ప్లేయర్‌ను రాజస్థాన్ రాయల్స్ చాలా ముందుచూపుతో భవిష్యత్ అవసరాల దృష్ట్యా వేలంలో దక్కించుకుంది అని చెప్పుకోవచ్చు. ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ పర్యవేక్షణలో ఈ టీనేజర్ మరింత నైపుణ్యాన్ని సాధించి, తన టెక్నిక్‌ను ఇంకా మెరుగుపర్చుకుని మేటి క్రికెటర్‌గా ఎదిగే అద్భుత అవకాశం ఉంది. ఇది తన క్రీడా భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుంది. వైభవ్ సూర్యవంశీ ఇప్పటికే దేశవాళీ క్రికెట్‌లో దుమ్మురేపుతున్నాడు. అండర్ -19లోనూ తనేంటో నిరూపించుకున్నాడు. బ్యాటింగ్‌లో నిలకడగా ఇదే ఫామ్, దూకుడు కొనసాగిస్తే రానున్న రోజుల్లో టీమ్‌ఇండియాలో సంచలన బ్యాటర్‌గా ఎదిగే అవకాశం ఉంది.

# రోహిత్ శర్మకు నీతా అంబానీ ఖరీదైన కారు గిఫ్ట్? నిజమెంత?

దాదాపు పుష్కరకాలం తర్వాత భారత క్రికెట్ జట్టు ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. దీంతో అటు క్రికెటర్లలోనూ, ఇటు క్రికెట్ అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు సైతం క్రికెటర్లపై ప్రశంసలు కురిపించారు. ఈక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీ.. టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మకు ఖరీదైన బుగాటీ కారును గిఫ్ట్‌గా ఇచ్చారంటూ పోస్టు ఒకటి వైరల్‌గా మారింది. ఇంతకీ ఇందులో నిజమెంత?



ముంబయి ఇండియన్స్ ఐపీఎల్ జట్టుకు సుదీర్ఘకాలం పాటు రోహిత్‌శర్మ కెప్టెన్‌గా సేవలందించిన సంగతి తెలిసిందే. ఆ జట్టుకు రిలయన్స్ యజమానిగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలో ముంబయి ఇండియన్స్ లవర్స్ అనే ఫేస్‌బుక్ పేజీ నుంచి కారు గిఫ్ట్‌కు సంబంధించిన పోస్టు వెలువడింది. ఇది చూసిన వాళ్లంతా నిజమేననుకొని నమ్మి విపరీతంగా షేర్ చేశారు. తర్వాత అది ఫేక్ అని తేలింది. కానీ, సోషల్‌మీడియాలో ఇప్పటికీ ఫేక్ ప్రచారమే విపరీతంగా సర్క్యులేట్ అవుతోంది.

రోహిత్ శర్మకు నీతా అంబానీ గిఫ్ట్‌గా ఇస్తున్న చిత్రాలు పూర్తిగా ఏఐతో రూపొందించినవని తేలింది. అదెలాగంటే?

ఖరీదైన కారు గిఫ్ట్‌కు సంబంధించి మెయిన్ స్ట్రీమ్ మీడియాలో ఎక్కడా వార్తలు రాలేదు. రిలయన్స్ నుంచి కూడా ఎలాంటి ప్రకటనా వెలువడలేదు.

ఫేస్‌బుక్ పేజీలో రోహిత్, నీతా అంబానీకి సంబంధించిన రెండు చిత్రాలు నిశితంగా గమనిస్తే.. ఎవరైనా ఇట్టే అవి ఫేక్ అని చెప్పొచ్చు.

రెండు చిత్రాల్లో రోహిత్ వేసుకున్న జెర్సీలో తేడా గమనించొచ్చు. ఒక దానిపై డ్రీమ్ 11, ఇంకో దానిపై కేవలం ఇండియా అని మాత్రమే ఉంది.

ఇక నీతా అంబానీ ధరించిన చీరలోనూ చిన్నపాటి తేడా గుర్తించొచ్చు. చీర రంగు ఇంచుమించు ఒకేలా ఉన్నప్పటికీ.. అంచుల్లో రంగు వేర్వేరుగా ఉంది.

రెండు చిత్రాల్లో ఉన్న కారు రంగులు కూడా వేర్వేరుగా ఉన్నాయి.

ఇవికాకుండా సైట్ ఇంజిన్ అనే ఏఐ డిటెక్షన్ టూల్‌లో ఈ చిత్రాన్ని వెరిఫై చేసినప్పుడు 97 శాతం ఏఐ జనరేట్ చేసిన ఇమేజ్ అని ఫలితం ఇచ్చింది.

ఏఐతో జాగ్రత్త

ఇటీవలకాలంలో ఉచిత ఏఐ జనరేటెడ్ టూల్స్ పెద్దఎత్తున అందుబాటులోకి వచ్చాయి. దీంతో ప్రతిఒక్కరూ ఈతరహా ఇమేజ్‌లను కృత్రిమంగా సృష్టించగలుగుతున్నారు. సరదా కోసం జనరేట్ చేసిన ఇలాంటి చిత్రాలు.. నిజమని నమ్మేవాళ్లూ ఉన్నారనడానికి ఇదే తాజా ఉదాహరణ. కాబట్టి సోషల్‌మీడియాలో వచ్చే ప్రతిదాన్నీ విశ్వసించొద్దు. ఏమాత్రం అనుమానం ఉన్నా ధ్రువీకరించుకున్నాకే ఇతరులకు ఫార్వర్డ్ చేయండి.

# కేకేఆర్‌కు కెప్టెన్‌గా ఉండటం గర్వకారణం.. ఆ సవాల్‌కు సిద్ధం: అజింక్య రహానే

ఐపీఎల్ 2025 లో కోల్‌కతా నైట్‌రైడర్స్ (డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. గత సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో టైటిల్ సాధించిన కోల్‌కతా.. గత మెగా వేలంలో శ్రేయస్‌ను రిటైన్ చేసుకోలేదు. రూ.1.50 కోట్లకు దక్కించుకున్న సీనియర్ ఆటగాడు అజింక్య రహానె కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. గతంలో రహానెకు కేకేఆర్ తరఫున ఆడిన అనుభవం ఉంది. తనకు సారథ్య బాధ్యతలు అప్పగించడంపై రహానె సంతోషం వ్యక్తంచేశాడు. కేకేఆర్‌కు కెప్టెన్‌గా ఉండటం తనకు గర్వకారణమని పేర్కొన్నాడు. టైటిల్ నిలబెట్టుకోవడం సవాల్‌తో కూడుకున్నదని, ఆ సవాలుకు తాము సిద్ధంగా ఉన్నట్లు కేకేఆర్ కెప్టెన్ తెలిపాడు.



‘ఈ అద్భుతమైన ఫ్రాంఛైజీకి కెప్టెన్‌గా ఉండటం నాకు గర్వంగా ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మేనేజ్‌మెంట్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. కెప్టెన్సీ అనేది సవాలుతో కూడుకున్నది. మేం గత సీజన్‌లో టైటిల్ సాధించాం. దాన్ని నేనెప్పుడూ సాధారణ విషయంగానే చూస్తా. చంద్రకాంత్ సర్ (హెడ్ కోచ్) ముంబయి కోచ్‌గా ఉన్నప్పుడు కలిసి పనిచేశాం. ఆయన ఎలాంటి పద్ధతులు పాటిస్తాడో నాకు తెలుసు. చాలా క్రమశిక్షణతో, ఫోకస్‌తో ఉంటాడు. ప్రతిఒక్కరి నుంచి ఉత్తమ ప్రదర్శన ఎలా రాబట్టాలో ఆయనకు తెలుసు. మా ఆటగాళ్లతో నాకు మంచి కమ్యూనికేషన్ ఉంది. మైదానంలో తమ భావాలను వ్యక్తీకరించడానికి వారికి స్వేచ్ఛనిస్తా. అందరినీ అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తా. మళ్లీ టైటిల్‌ను కాపాడుకోవడం సవాలుతో కూడకున్నదే. కానీ, మళ్లీ విజేతగా నిలిచేలా మేం ఆడతాం. ఈ సీజన్‌లో మేం కచ్చితంగా ఉత్తమంగా రాణిస్తాం’ అని రహానె వివరించాడు. ఐపీఎల్ 2025 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. ఈడెన్ గార్డెన్స్‌లో జరిగే ఆరంభ పోరులో కోల్‌కతా, బెంగళూరు జట్లు తలపడనున్నాయి.

# అది ఎలా సాధ్యమో ధోనీ చేసి చూపిస్తున్నాడు: హర్భజన్ సింగ్




భారత మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లకు వీడ్కోలు పలికినా ఐపీఎల్‌లో మాత్రం కొనసాగుతున్న విషయం తెలిసిందే. 43 ఏళ్ల వయసులోనూ అతను ఫిట్‌నెస్‌ను కాపాడకుంటూ ఐపీఎల్ ద్వారా అభిమానులను అలరిస్తున్నాడు. మార్చి 22 నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్ 2025 )సీజన్‌లోనూ ధోనీ ఆడుతున్నాడు. మహీ ఫిబ్రవరిలోనే చెన్నైకి చేరుకొని రెగ్యులర్‌గా ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఇటీవల భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ , ధోనీ ఓ వివాహ వేడుకలో కలుసుకున్నారు. సీఎస్కే మాజీ సారథితో జరిగిన సంభాషణను తాజాగా హర్భజన్ వివరించాడు.

‘నేను ధోనీని ఇటీవల మా స్నేహితుడి కుమార్తె వివాహ వేడుకలో కలిశాను. చాలా ఫిట్‌గా, దృఢంగా కనిపించాడు. ‘ఈ వయసులో ఏం చేస్తున్నావు (ఫిట్‌నెస్‌ను ఉద్దేశించి), కష్టమే కదా’ అని అడిగాను. ‘అవును.. ఈ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం కష్టమే. కానీ, నేను చేయాలనుకుంటున్నది ఇదే. నేను దానిలో ఆనందాన్ని పొందుతాను. ఫిట్‌గా ఉంటూ ఆడాలనుకుంటున్నాను’ అని చెప్పాడు. ఏడాది పొడవునా ఎలాంటి క్రికెట్ ఆడకుండా ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం అనేది చాలా కష్టం. కానీ, అది ఎలా సాధ్యమో ధోనీ చేసి చూపిస్తున్నాడు. అతను ఇతరుల కంటే మెరుగ్గా ఏదో చేస్తున్నాడు. ధోనీ నామమాత్రంగా జట్టు లో కొనసాగడం లేదు. తన బ్యాటింగ్‌తో బౌలర్లందరిపై ఆధిపత్యం చెలాయిస్తున్నాడు. ఒకట్రెండు నెలలుగా అతను ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఎన్ని ఎక్కువ బంతులు ఆడితే ఆ స్థాయిలో సిక్సర్లు వస్తాయి. ధోనీ చెన్నైలో ప్రతిరోజూ 2-3 గంటలు బ్యాటింగ్ చేస్తాడు. ఈ వయసులో కూడా గ్రౌండ్‌కి మొదటగా వచ్చి అందరికంటే చివరగా వెళ్లే వ్యక్తి ధోనీయే. అదే అతనికి ఇతరులకు ఉన్న తేడా’ అని హర్భజన్ తెలిపాడు.

# బెంగళూరు బెంగ తీరేనా

కొన్నిసార్లు సీజనంతా బాగా ఆడి ఆఖరి మెట్టుపై బోల్తా కొడుతుంది. కొన్నిసార్లు ఆరంభం నుంచే చేతులెత్తేస్తుంది. కొన్నిసార్లు పడుతూ లేస్తూ సాగి చివరికి నిరాశతోనే లీగ్‌ను ముగిస్తుంది. ఇదీ ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు క(వ్య)థ. మరి ఈసారైనా బెంగళూరు బెంగ తీరేనా.. తొలి టైటిల్ కోసం ఆ జట్టు నిరీక్షణకు తెర పడేనా?

“పద్దెనిమిదేళ్లుగా ఐపీఎల్ ఆడుతున్నా. ఆర్సీబీ అంటే చాలా ఇష్టం. ఈసారి మా జట్టు ఎంతో బావుంది. నైపుణ్యం గల ఆటగాళ్లు చాలామంది ఉన్నారు. సుదీర్ఘ కాలం కెప్టెన్‌గా ఉండగల సత్తా పాటీదార్ సొంతం. విజయం సాధించడానికి

కావాల్సిన లక్షణాలు అతడికున్నాయి”

బ్యాటర్‌గా విరాట్ కోహ్లి తన కెరీర్లో ఎన్నో సాధించాడు. కెప్టెన్‌గా గొప్ప విజయాలందుకున్నాడు. ఆటగాడిగా రెండు ప్రపంచకప్‌లు అందుకున్నాడు. రెండు ఛాంపియన్స్ ట్రోఫీలూ అతడి ఖాతాలో ఉన్నాయి. కానీ అతడికి ఐపీఎల్ కప్పు మాత్రం ఒక తీరని కలే. ఐపీఎల్ ఆరంభం నుంచి ఒకే జట్టుతో కొనసాగుతున్న ఏకైక ఆటగాడిగా రికార్డు నెలకొల్పిన విరాట్.. ఇప్పటిదాకా ఒక్కసారి ఐపీఎల్ కప్పును మాత్రం అందుకోలేకపోయాడు. ఆటగాడిగా, కెప్టెన్‌గా తన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. 2022లో కోహ్లి నుంచి కెప్టెన్సీ అందుకున్న డుప్లెసిస్ కూడా గత మూడేళ్లు జట్టు ప్రదర్శనను మెరుగుపరచలేకపోయాడు. అతడి స్థానంలో ఇప్పుడు యువ ఆటగాడు రజత్ పాటీదార్ పగ్గాలందుకున్నాడు. మరి అతడి సారథ్యంలో అయినా జట్టు రాత మారుతుందేమో అని అభిమానులు ఎదురు చూస్తున్నారు.



బలాలు: కొత్త కెప్టెన్ రజత్ పాటీదార్ గత కొన్నేళ్లలో ఐపీఎల్‌లోనే కాక దేశవాళీ క్రికెట్లోనూ తన ప్రదర్శనను ఎంతో మెరుగుపరుచుకున్నాడు. అతను గత సీజన్లో కొన్ని మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడాడు. కెప్టెన్‌గా తనదైన ముద్ర వేయాలని చూస్తున్న రజత్ నుంచి ఇంకా మెరుగైన ప్రదర్శనను చూడొచ్చు. ఇక కోహ్లి ఐపీఎల్ ముంగిట ఫామ్ అందుకోవడం శుభసూచకం. ఛాంపియన్స్ ట్రోఫీలో అతను అదరగొట్టిన సంగతి తెలిసిందే. సీనియర్ పేసర్ భువనేశ్వర్, ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్య ఆర్సీబీలోకి రావడం కలిసొచ్చే విషయమే. మళ్లీ బెంగళూరు ఆటగాడిగా మారిన పడిక్కల్ ఫామ్‌లో ఉన్నాడు.



# భారీ లాభాల్లో సూచీలు..

# సెన్సెక్స్ 1100ం.. నిఫ్టీ 22,800 పైకి

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు దేశీయంగా ఫైనాన్షియల్, మెటల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. దీంతో వరుసగా రెండోరోజూ సూచీలు లాభపడ్డాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 1200 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ 22,800 ఎగువన ముగిసింది. అన్ని రంగాల షేర్లు లాభాల్లో ముగిశాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌లో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్క సెషన్‌లో రూ.6.85 లక్షల కోట్లు పెరిగి రూ.400.03 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 74,608.66 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,169.95) లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 75,385.76 గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1131.31 పాయింట్లు లాభపడి 75,301.26 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 325.55 పాయింట్ల లాభంతో 22,834.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 27 బలపడి 86.54గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో జొమాటో, ఐసీఐసీఐ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, ఎల్అండ్‌టీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్ నష్టాలు చవిచూశాయి. అతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.11 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు ధర 3034 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

కారణాలు ఇవే..

నిన్నటి అమెరికా మార్కెట్లతో పాటు, నేడు ఆసియా మార్కెట్లలో ర్యాలీ కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్లలోనూ అది ప్రతిబింబించింది. చైనా ఉద్దీపన చర్యల కారణంగా హాంకాంగ్ హాంగ్‌సెంగ్ 2 శాతం మేర లాభంతో మూడేళ్ల గరిష్ఠానికి చేరింది.

అమెరికాతో కొనసాగుతున్న వాణిజ్య యుద్ధాల నేపథ్యంలో చైనా తీసుకున్న ఉద్దీపన చర్యలకు దిగింది. వినియోగాన్ని పెంచేందుకు అక్కడి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీంతో ఆ దేశం నుంచి మెటల్‌కు డిమాండ్ పెరుగుతుందనే అంచనాలతో ఆ రంగ స్టాక్స్ లాభపడ్డాయి.

వాణిజ్య యుద్ధభయాలతో చాలాకాలంగా మార్కెట్లు నష్టాల్లోనే ట్రేడయ్యాయి. వరుస నష్టాల నేపథ్యంలో చాలా కంపెనీల స్టాక్స్ ఆకర్షణీయంగా ఉన్నాయని విశ్లేషకులు తమ అభిప్రాయాలు వ్యక్తంచేయడం మార్కెట్‌కు కలిసొచ్చింది.

భారత వాణిజ్యలోటు మూడున్నర ఏళ్ల కనిష్ఠానికి దిగడం మార్కెట్‌కు సెంటిమెంట్‌ను బలపరిచింది. 2025 ఆర్థిక సంవత్సరంలో క్యూ3లో జీడీపీ వృద్ధి 6.2 శాతంగా నమోదు కావడం, పారిశ్రామిక ఉత్పత్తి (%××ూ%)లో 5.1 శాతం పెరుగుదల, స్థూల పన్ను వసూళ్లలో 16 శాతం పెరుగుదల, రిటైల్ ద్రవ్యోల్బణం 3.6 శాతానికి తగ్గడం సానుకూల అంశాలు మార్కెట్ ర్యాలీకి కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# త్వరలో పెరగనున్న టాటా మోటార్స్ వాహన ధరలు

2025, ఏప్రిల్ నుంచి ఎలక్ట్రిక్ వాహనాలతో సహా తన ప్రయాణీకుల వాహన ధరలను పెంచాలని యోచిస్తున్నట్లు టాటా మోటార్స్ ఈరోజు(మంగళవారం) తెలిపింది. పెరుగుతున్న ఖర్చుల ప్రభావాన్ని పాక్షికంగా భర్తీ చేయడానికి ఈ ధరల సర్దుబాటు చేపట్టబోతున్నట్లు సంస్థ పేర్కొంది. మోడల్, వేరియంట్‌ను బట్టి పెంపు పరిధి మారుతుందని టాటా మోటార్స్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఏడాది జనవరిలోనే, కంపెనీ తన ప్రయాణీకుల వాహన పోర్ట్‌ఫోలియో ధరలను 3 శాతం వరకు పెంచింది. టాటా మోటార్స్ వివిధ రకాల ప్యాసింజర్ వాహనాలను విక్రయిస్తోంది. వాటిలో రూ.5 లక్షల నుంచి రూ.25.09 లక్షల




ధరల(ఎక్స్-షోరూమ్ దిల్లీ) వరకు ఎలక్ట్రిక్ వాహనాలు కూడా ఉన్నాయి. టాటా మోటార్స్ తన వాణిజ్య వాహనాల శ్రేణి ధరలను సైతం వచ్చే నెల నుంచి 2 శాతం వరకు పెంచనున్నట్లు సోమవారం తెలిపింది. మారుతి సుజుకీ ఇండియా కూడా తన మొత్తం మోడల్ శ్రేణి ధరలను వచ్చే నెల నుంచి 4 శాతం వరకు పెంచాలని యోచిస్తున్నట్లు ఇప్పటికే తెలిపింది.



# మైక్రో రిటైర్మెంట్.. ఉద్యోగ జీవితంలో కొత్త ట్రెండ్

సాధారణంగా 60 ఏళ్లకు ఎవరైనా రిటైర్ అవుతారు. పనిచేసే ఓపిక ఉంటే ఆపై మరికొన్నేళ్లు కూడా ఉద్యోగంలో కొనసాగడానికి ప్రయత్నించేవారు. ఇదంతా ఒకప్పటి మాట. ఇప్పుడు కాలం మారింది. ఉద్యోగ జీవితంలో కొత్త ట్రెండ్ పుట్టుకొచ్చింది. అదే మైక్రో రిటైర్మెంట్. అంటే కెరీర్‌లో బ్రేక్ తీసుకుని కొన్నాళ్లు జీవితాన్ని ఆస్వాదించడం. తర్వాత మళ్లీ ఓ కొత్త ఉద్యోగంలో చేరిపోవడం. ముఖ్యంగా జనరేషన్ జెడ్ ఉద్యోగుల్లో ఈ ట్రెండ్ కనిపిస్తోందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

సుదీర్ఘకాలం పాటు ఉద్యోగం చేసే వారు మధ్యలో కొంత విరామం కోరుకోవడం సహజమే. సహేతుక కారణం ఉంటే సంస్థలే ఉద్యోగి సెలవులకు అంగీకరిస్తాయి. స్వల్ప విరామం తర్వాత మళ్లీ అదే ఉద్యోగంలో చేరొచ్చు. ఇలాంటి సందర్భాల్లో ఉద్యోగానికి భద్రతా ఉంటుంది. 13-28 ఏళ్ల వయసున్న జనరేషన్ జెడ్ (1997-2012 మధ్య జన్మించిన వారు) ఉద్యోగులు మాత్రం అందుకు విరుద్ధం. ఉద్యోగ జీవితానికి కొన్నాళ్ల పాటు పూర్తిగా విరామం తీసుకోవడం. మళ్లీ నచ్చినప్పుడు కొత్త ఉద్యోగం వెతుక్కోవడం. గ్యాప్ తర్వాత వారి ఉద్యోగానికి భద్రత ఉండదు. అయితే, మైక్రో రిటైర్మెంట్ కాలాన్ని జీవితాన్ని ఆస్వాదించడంతో పాటు కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడంపైనా జనరేషన్ జెడ్ యువత దృష్టి పెడుతున్నారట.

ఎందుకీ రిటైర్మెంట్?

ఒకప్పటి జనరేషన్లతో పోలిస్తే జనరేషన్ జెడ్ ఉద్యోగులు కాస్త భిన్నం. వీరు ఎదుగుతున్న కాలంలో ప్రపంచంలో చాలా మార్పులు వచ్చాయి. వీరిలో మానసిక ఆరోగ్యం పట్ల, వర్క్ లైఫ్ బ్యాలెన్స్ పట్ల శ్రద్ధ ఎక్కువ. వీరిలో చాలా మంది కొవిడ్ మహమ్మారిని చూసిన తర్వాత ఉద్యోగంలో చేరిన వారే అధికం. దీంతో మునుపటి తరంలా కెరీర్‌ను కొనసాగించడం వీరికి ఇష్టముండదు. ఒత్తిడిని అధిగమించేందుకే ఇలా కెరీర్‌లో కొంత గ్యాప్ తీసుకుంటున్నారని నిపుణులు చెబుతున్నారు.

ట్రెండింగ్‌లోకి ఇలా..

మైక్రో రిటైర్మెంట్ ట్రెండ్ విస్తృతం అవ్వడానికి సోషల్ మీడియానే కారణం. టిమ్ ఫెర్రీస్ అనే అమెరికన్ రచయిత 2007లో రచించిన 'ది ఫోర్ అవర్ వర్క్‌వీక్' పుస్తకంలో తొలుత మైక్రో రిటైర్మెంట్ గురించి ప్రస్తావించారు. సోషల్‌మీడియా పుణ్యమా అని నేడు విస్తృతంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'వయసులో ఉన్నప్పుడే ఎంజాయ్ చేయాలి బ్రో' అంటూ కొందరు చేస్తున్న వీడియోలు ఇతరులపై ప్రభావం చూపుతున్నాయి. ఈ బ్రేక్ వల్ల జీవితాన్ని ఆస్వాదించడంతో పాటు కొత్త విషయాలు నేర్చుకోవడానికి వీలవుతుందని ఆరు నెలలు మైక్రో రిటైర్మెంట్ తీసుకున్న అన్నాబెల్ డెనిసెంకో అనే టిక్‌టాక్ క్రియేటర్ పేర్కొన్నారు. ఒకందుకు మంచిదే అయినప్పటికీ.. సమయాన్ని ఎంత తెలివిగా వాడుకున్నామన్న దానిపై ఈ గ్యాప్ ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ ట్రెండ్ వల్ల ఉద్యోగి రాజీనామా వల్ల ఏర్పడిన ఖాళీని భర్తీ చేయడానికి కంపెనీలు నానా తంటాలు పడుతున్నాయని 'బ్లూమ్‌బెర్గ్' నివేదిక పేర్కొంది.

గమనిక: ఈనాడు.నెట్‌లో కనిపించే వ్యాపార ప్రకటనలు వివిధ దేశాల్లోని వ్యాపారస్తులు, సంస్థల నుంచి వస్తాయి. కొన్ని ప్రకటనలు పాఠకుల అభిరుచిననుసరించి కృత్రిమ మేధస్సుతో పంపబడతాయి. పాఠకులు తగిన జాగ్రత్త వహించి, ఉత్పత్తులు లేదా సేవల గురించి సముచిత విచారణ చేసి కొనుగోలు చేయాలి.



# స్టార్‌లింక్‌కు భారత్‌లో స్పెక్ట్రమ్ పన్ను?

శాటిలైట్ ఇంటర్నెట్ సేవల కోసం అపర కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ (తో దేశీయ అగ్రగామి టెలికాం సంస్థలు ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. దీంతో మరికొద్ది రోజుల్లో భారత్‌లో స్టార్‌లింక్ (%ఞ్ఖతీశ్రీఱఅ%) సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. అయితే, దీనికి అనుమతులిచ్చేందుకు కేంద్రం కఠిన షరతులు విధించినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. తాజాగా 'పన్ను' సవాళ్లు కూడా ఎదురవుతున్నట్లు తెలుస్తోంది.

భారత్‌లో స్టార్‌లింక్ (%ఞ్ఖతీశ్రీఱఅ%) సేవలకు స్పెక్ట్రమ్ పన్ను విధించే అవకాశాలున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనం వెల్లడించింది. ఈ పన్ను విధిస్తే దేశంలో శాట్‌కామ్ వెంచర్‌కు సర్వీస్ ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. దేశీయ నెట్‌వర్క్ ప్రొవైడర్లయిన రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియాకు కొన్నేళ్ల క్రితమే ఈ స్పెక్ట్రమ్ పన్నును రద్దు చేసిన సంగతి తెలిసిందే.

దేశంలో స్టార్‌లింక్ సేవల ద్వారా కంపెనీకి వచ్చే సర్దుబాటు చేసిన స్థూల ఆదాయం (ఏజీఆర్)పై దాదాపు 3శాతం స్పెక్ట్రమ్ వినియోగ రుసుము విధించే అంశంపై కేంద్రం యోచిస్తున్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. " వేలానికి బదులుగా శాటిలైట్ ఆపరేటర్లకు నేరుగా స్పెక్ట్రమ్‌ను కేటాయిస్తున్నందున.. ఈ వినియోగ ఛార్జీలు వర్తిస్తాయి. అంటే.. టెల్కోలు చెల్లించే 8శాతం లైసెన్సు ఫీజు మాత్రమే కాకుండా.. శాట్‌కామ్ ఆపరేటర్లు స్పెక్ట్రమ్ కోసం అదనపు ఛార్జీలు కట్టాల్సి ఉంటుంది. అది ఏజీఆర్‌పై 3శాతం కంటే ఎక్కువ కూడా ఉండొచ్చు. ఇందుకు సంబంధించిన తుది రేట్లపై చర్చలు జరుగుతున్నాయి" అని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

ప్రస్తుతం ఈ ఛార్జీలు, శాటిలైట్ స్పెక్ట్రమ్ కేటాయింపు కాలవ్యవధి వంటి అంశాలు ట్రాయ్ వద్ద చర్చల దశలో ఉన్నాయి. వీటి అనంతరం స్పెక్ట్రమ్ కేటాయింపు కోసం ట్రాయ్ తన ప్రతిపాదనలను టెలికాం విభాగానికి పంపుతుంది. అక్కడ పరిశీలన తర్వాత డిజిటల్ కమ్యూనికేషన్స్ కమిషన్‌కు పంపిస్తారు. డీసీసీ అనుమతులు పొందిన తర్వాత కేబినెట్ ఆమోదించాల్సి ఉంటుంది.

# ఆరోగ్య బీమా సంస్థలో వాటా కొనుగోలు చేయనున్న ఎల్ఐసీ

ప్రభుత్వ రంగానికి చెందిన జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ ఆరోగ్య బీమా రంగంలోకి అడుగుపెట్టాలని చాలా కాలంగా ఎదురుచూస్తోంది. ఈ మేరకు సన్నాహాలు మొదలుపెట్టింది. అందులో భాగంగా ఆరోగ్య బీమా సంస్థలో వాటా కొనుగోలు చేయాలని చూస్తోంది. ఈ విషయాన్ని కంపెనీ సీఈఓ సిద్ధార్థ మొహంతి ) మంగళవారం తెలిపారు. అయితే ఏ కంపెనీలో వాటా కొనుగోలు చేయనున్నారనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు.

బీమా సంస్థ కొనుగోళ్లకు సంబంధించిన చర్చలు చివరి దశలో ఉన్నాయని మొహంతి తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు మార్చి 31న వెల్లడించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఆరోగ్య బీమా సంస్థలో మెజారిటీ వాటా అయిన 51 శాతం లేదా అంత కంటే ఎక్కువ వాటాను కొనుగోలు చేయబోదని వెల్లడించారు. ఎల్ఐసీ విలువ, బోర్డు నిర్ణయాలు ఇతరత్రా అవకాశాల్ని పరిగణనలోకి తీసుకొని ఈ వాటా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం జీవిత బీమా సంస్థలు పాలసీ తీసుకున్న వ్యక్తులు ఏదైనా కారణంతో ఆసుపత్రిలో చేరితే ఎటువంటి ఆరోగ్య బీమా కవరేజ్‌లను అందించడం లేదు. ఎల్ఐసీ బీమా సంస్థ వివరాల్ని ప్రకటించకపోయినప్పటికీ.. మణిపాల్‌సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్‌లో ఎల్ఐసీ వాటా కొనుగోలు చేయనున్నట్లు ఇప్పటికే వార్తలు వచ్చాయి.



# రజనీకాంత్‌ని కలిసిన పృథ్వీరాజ్ సుకుమారన్..

: మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో రానున్న చిత్రం 'లూసిఫర్ 2: ఎంపురాన్ (రాజు కన్నా గొప్పవాడు)'. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ఇది రూపొందింది. తాజాగా ఆయన అగ్ర కథానాయకుడు రజనీకాంత్‌ను కలిశారు. ఈవిషయాన్ని తెలుపుతూ సోషల్ మీడియాలో ఆ ఫొటోను షేర్ చేశారు. ప్రస్తుతం అది వైరల్‌గా మారింది.



'లూసిఫర్2' ట్రైలర్‌ను రజనీకాంత్‌కు చూపించినట్లు పృథ్వీరాజ్ తెలిపారు. ఒక అభిమానిగా ఈ క్షణాలు ఎప్పటికీ గుర్తుంటాయని అన్నారు. "లూసిఫర్2: ఎంపురాన్' ట్రైలర్‌ను అందరికంటే ముందు రజనీకాంత్‌కు చూపించాను. ఆయన ఈ వీడియో చూశాక చెప్పిన మాటలు నేను మర్చిపోలేను. ఈ ఆనందాన్ని మాటల్లో వర్ణించలేను. ఎప్పటికీ ఆయనకు వీరాభిమానినే'' అని రాసుకొచ్చారు. పృథ్వీరాజ్ గతంలోనూ ఎన్నో సందర్భాల్లో రజనీకాంత్‌పై తనకున్న అభిమానాన్ని వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. తాను ఈ లెజెండ్ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. ఒకసారి ఆ అవకాశం వచ్చినా డేట్స్ సర్దుబాటు చేయలేక డైరెక్ట్ చేయలేకపోయినట్లు తెలిపారు.

ఇక 'లూసిఫర్2' భారీ అంచనాల మధ్య మార్చి 27న ప్రేక్షకుల ముందుకురానుంది. 2019లో విడుదలై ఘన విజయం సాధించిన 'లూసిఫర్'కు సీక్వెల్‌గా ఇది రూపొందింది. ఒక నటుడిగా తన కెరీర్లో 'లూసిఫర్2: ఎంపురాన్' ఓ గొప్ప అధ్యాయమని మోహన్‌లాల్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.

# 'అర్జున్‌రెడ్డి' లాంటి సినిమాలో మరోసారి నటిస్తారా.. షాలినీ పాండే ఏమన్నారంటే

సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వచ్చిన 'అర్జున్ రెడ్డి' (%జాతీయబఅ =వసఎఎ%) సినిమా మంచి స్పందనను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇందులో ప్రీతి పాత్రలో నటి షాలినీ పాండే అందరినీ మెప్పించారు. అయితే ఆ సినిమాలోని నటీనటుల పాత్రలను కొందరు విమర్శించారు. హీరోయిన్ పాత్ర బలహీనంగా ఉందని కొందరు పోస్టులు పెట్టారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో షాలినీ మాట్లాడుతూ అలాంటి పాత్ర మరోసారి వస్తే అంగీకరిస్తారా అనే ప్రశ్నకు సమాధానమిచ్చారు.



'డబ్బా కార్టెల్' సిరీస్‌లో బలమైన మహిళగా కనిపించిన తర్వాత కూడా షాలినీ మరోసారి 'అర్జున్ రెడ్డి' లాంటి సినిమాను అంగీకరిస్తారా అనే ప్రశ్నకు స్పందిస్తూ.. "నేను కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో నటించిన సినిమా అది. ఇప్పుడు దాని గురించి ఆలోచిస్తే అమాయకంగా అనిపిస్తోంది. నా పాత్ర మరింత బలంగా చేయొచ్చేమో అని అనుకుంటున్నా. మరోసారి అలాంటి పాత్ర వస్తే నో చెప్పను. దానిపై మరింత అవగాహన పెంచుకొని నటిస్తాను. అప్పటికంటే ఇప్పుడు నటిగా పరిణితి చెందాను కాబట్టి భిన్నంగా చేయడానికి ప్రయత్నిస్తాను. నిజాయతీగా చెప్పాలంటే దర్శకుడితో మాట్లాడి కొన్ని మార్పులు చేయించుకొని అంగీకరిస్తా" అని చెప్పారు.

ఇటీవల 'డబ్బా కార్టెల్' సిరీస్‌లో షాలినీ రాజి అనే పాత్రలో కనిపించారు. హితేశ్ భాటియా దర్శకత్వంలో క్రైమ్ థ్రిల్లర్ వెబ్‌సిరీస్‌గా ఇది రూపొందింది. షబానా అజ్మీ, జ్యోతిక కీలక పాత్రల్లో నటించారు. ప్రస్తుతం ఇది నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.

# నాన్న చనిపోయినప్పుడు ఏడుపు రాలేదు.. అదొక్కటే ఆలోచన: తమన్

ప్రస్తుతం అగ్ర హీరోల సినిమాలకు సంగీతం అందిస్తూ బిజీగా ఉన్నారు తమన్ . తాజాగా ఆయన ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన కెరీర్ ప్రారంభ రోజుల నుంచి తాజాగా విడుదలైన సినిమాల వరకు కొన్ని విషయాలు పంచుకున్నారు. 'మజిలీ' లాంటి ఫీల్ గుడ్ మూవీస్‌కు వారం రోజుల్లో సంగీతం అందించినట్లు తెలిపారు. అనుభవంతోనే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. తనకు 11 ఏళ్లు ఉన్నప్పటినుంచే వర్క్ చేయడం ప్రారంభించినట్లు తెలిపారు. బాలకృష్ణ నటించిన 'భైరవద్వీపం'కు డ్రమ్స్ వాయించినందుకు రూ.30 ఇచ్చినట్లు చెప్పారు.



ఈ సందర్భంగా తండ్రి గురించి చెబుతూ తమన్ లఒకింత భావోద్వేగానికి గురయ్యారు. "నాకు 11 ఏళ్లు ఉన్నప్పుడు మా నాన్న మరణించారు. అప్పుడు మా చెల్లి రెండో తరగతి చదువుతోంది. ఆయన మృతదేహాన్ని అంబులెన్స్‌లో తీసుకొచ్చినప్పుడు నా కంటి వెంట ఒక్క చుక్క నీరు రాలేదు. అందరూ ఏడుస్తున్నారు. నేను మాత్రం ఏడవలేదు. అమ్మను, చెల్లిని ఎలా చూసుకోవాలనే ఆలోచనలోనే ఉండిపోయా. అంత చిన్న వయసులో అంత పరిణతి ఎలా వచ్చిందో నాకు ఇప్పటికీ అర్థంకాదు. ఆ రోజు మా కుటుంబాన్ని పరామర్శించడానికి శివమణి వచ్చారు. ఆయన్ని చూసి ఎమోషనల్ అయ్యాను. మా నాన్నకు వచ్చిన ఎల్ఐసీ డబ్బులు మా అమ్మ నన్ను నమ్మి నాకు ఇచ్చింది. వాటితో సంగీత పరికరాలు కొన్నా. 11 ఏళ్ల వయసు నుంచి మ్యూజిక్‌పై దృష్టిపెట్టా. బాలు గారు, శివమణితో పాటు ఇండస్ట్రీలో ఉన్న ఎంతోమంది నాకు సాయం చేశారు. అదంతా మా నాన్న మంచితనం. ఇప్పుడు మా అమ్మ వయసు 74 ఏళ్లు. ఆమెను కాలు కింద పెట్టకుండా చూసుకుంటున్నా" అని తెలిపారు.

యూట్యూబ్‌లో పాటలకు వచ్చే వ్యూస్ గురించి తమన్ మాట్లాడుతూ.. "కచ్చితంగా కోట్లలో వ్యూస్ రావాలనే ఉద్దేశంతో వర్క్ చేయను. మంచి సంగీతం అందించాలని వందశాతం ప్రయత్నిస్తాను. ఒక మెలోడీ సాంగ్‌కు అత్యధికంగా 100 మిలియన్ల వ్యూస్ వస్తాయని అందరూ అనుకుంటారు. కానీ ఒక్కోసారి అంతకు మించిన వ్యూస్ వస్తాయి. 'గేమ్ ఛేంజర్' పాటలు అనుకున్న మేర అంచనాలను చేరుకోలేకపోయాయి. ఎందుకంటే అందులోని ఏ పాటలోనూ హుక్ స్టెప్ లేదు. దీంతో ఆడియన్స్‌కు రీచ్ కాలేదు. 'రా మచ్చా..', 'నానా హైరానా', 'జరగండి జరగండి..' ఈ పాటల్లో ఒక్కదాంట్లో కూడా హుక్ స్టెప్ లేదు. అందుకే వ్యూస్ రాలేదు. ఒక్క పాటలో మంచి స్టెప్ ఉంటే ప్రేక్షకులు దానికి కనెక్ట్ అవుతారు".

"అల వైకుంఠపురంలో' ప్రతి పాటకు హుక్ స్టెప్ ఉంది. అందుకే వాటికి అన్ని వ్యూస్ వచ్చాయి. ముఖ్యంగా ఈ సినిమాలోని బుట్టబొమ్మా పాటకు 900 మిలియన్లకు పైగా వ్యూస్ వచ్చాయి. పాటలను ప్రేక్షకులకు చేరువ చేయడం సినిమా కోసం వర్క్ చేసిన అందరి బాధ్యత. ఇప్పటివరకూ 170 సినిమాలకు సంగీతం అందించాను. 'అరవింద సమేత' సినిమాలో పెనిమిటీ సాంగ్ కంపోజ్ చేయడం కోసం చాలా కష్టపడ్డాను. ఇన్నేళ్ల నా కెరీర్‌లో అదే కష్టమైన పాట" అని తమన్ చెప్పారు.



# తెలుగు చిత్ర పరిశ్రమ గొప్పదనం అదే

"దేశ భాషల్లో తెలుగు గొప్పది. ఎంతోమంది ఇతర భాషలకు చెందిన నటులు ఇక్కడ రాణిస్తున్నారు. వాళ్లని అదే స్థాయిలో స్వీకరిస్తున్నాం. అదే తెలుగు పరిశ్రమ గొప్పతనం'' అన్నారు ఎంపీ రఘునందన్‌రావు. ఆయన ముఖ్య అతిథిగా 'షణ్ముఖ' విడుదలకి ముందస్తు వేడుక జరిగింది. ఆది సాయికుమార్ కథానాయకుడిగా నటించిన చిత్రమిది. అవికాగోర్ ( కథానాయిక. షణ్ముగం సాప్పని దర్శకుడు. తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేశ్ యాదవ్ నిర్మాతలు. ఈ చిత్రం ఈ నెల 21న రానుంది ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకలో రఘునందన్‌రావు మాట్లాడుతూ "పేరులోనే ఎంతో ప్రత్యేకత ఉంది. ఆది కెరీర్‌ని మలుపు తిప్పే సినిమా కావాలని కోరుకుంటున్నా. గొప్ప నటుడు సాయికుమార్ వారసుడిగా ఆదికి మంచి పేరు ఉంది. ఈ చిత్రం విజయవంతమై, అందరికీ మంచి పేరు తీసుకు రావాలని కోరుకుంటున్నా" అన్నారు. ఆది సాయికుమార్ మాట్లాడుతూ "అందరం కష్టపడి చేసిన ఓ మంచి ప్రయత్నం ఈ సినిమా. అవికాతో కలిసి నటించడం సంతోషంగా ఉంది. ఈ సినిమా ఓ అద్భుతమైన ప్రయాణం" అన్నారు.

అవికాగోర్ మాట్లాడుతూ "అందరం కష్టపడి ఓ మంచి సినిమాని చేశాం. హీరో ఆది డ్యాన్స్‌కి, ఫైట్స్‌కి అభిమానులు ఉన్నారు. ఆ చిత్రంలో ఆయన నటనని చూసి అందరూ ఫిదా అవుతార"న్నారు. దర్శకుడు మాట్లాడుతూ "ఇది నా కలల చిత్రం. మంచి పేరుతో, అందుకు తగ్గ కథతో ఈ సినిమాని రూపొందించాం'' అన్నారు. "దర్శకుడు షణ్ముగంతో 'శాసనసభ' సినిమా చేసేటప్పుడు పరిచయం ఏర్పడింది. ఆయన కోసమే ఈ సినిమా చేశా" అన్నారు రవి బస్రూర్. ఈ కార్యక్రమంలో రచయిత సతీశ్ ఆకేటి, ఎడిటర్ ఎం.ఎ.మాలిక్, నటులు చిరాగ్, కృష్ణుడు, సిద్ధురెడ్డి, అంబటి అర్జున్, రమేశ్ యాదవ్, మనోజ్ నందం తదితరులు పాల్గొన్నారు.



# పుట్టినరోజున పరిచయగీతం

%'కన్నప్ప' ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. అందులో భాగంగానే వరుసగా పాటల్ని విడుదల చేస్తోంది చిత్రబృందం. ఈ నెల 19న మూడో పాటని విడుదల చేస్తున్నట్టు చిత్రబృందం సోమవారం వెల్లడించింది. మోహన్‌బాబు పోషించిన మహాదేవ శాస్త్రి పాత్రని పరిచయం చేసే పాట ఇదని సినీ వర్గాలు తెలిపాయి. మంచు విష్ణు ప్రధాన పాత్రధారిగా తెరకెక్కుతున్న చిత్రమే 'కన్నప్ప'. ప్రభాస్, అక్షయ్ కుమార్, ప్రీతి ముకుందన్, మోహన్‌లాల్, ముఖేశ్‌రిషి, కాజల్ కీలక పాత్రలు పోషించారు. ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకుడు. మోహన్‌బాబు ఈ చిత్రాన్ని నిర్మించడంతోపాటు నటించారు. ఈ నెల 19న ఆయన పుట్టినరోజు. ఆ సందర్భంగానే మహాదేవ శాస్త్రి పరిచయ గీతాన్ని విడుదల చేస్తున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మరోసారి సత్తాచాటిన భారతీయ చిత్రాలు

ఇప్పటికే పలు అంతర్జాతీయ చిత్రోత్సవాల్లో ఎన్నో అవార్డులు దక్కించుకున్న భారతీయ చిత్రం 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్'. ఇప్పుడీ సినిమా మరోసారి సత్తాచాటింది.



ఇటీవలే హాంగ్‌కాంగ్‌లో జరిగిన 18వ ఎడిషన్ '2025 ఆసియన్ ఫిల్మ్ అవార్డ్స్'లో ఉత్తమ చిత్రంగా పురస్కారాన్ని దక్కించుకుంది. ముంబయిలోని ఓ నర్సింగ్ హోమ్‌లో పనిచేసే ఇద్దరు నర్సుల కథతో పాయల్ కపాడియా తెరకెక్కించిన చిత్రమిది. అలాగే ఈ వేడుకలో 'సంతోష్' సినిమాకుగానూ ఉత్తమ నటిగా షహానా గోస్వామి అవార్డు అందుకోగా, ఉత్తమ నూతన దర్శకురాలిగా సంధ్యా సూరి పురస్కారాన్ని దక్కించుకున్నారు.

# రోజూ ఉదయాన్నే కాఫీ తాగుతున్నారా.. అయితే మీరు ఈ విషయం తెలుసుకోవాల్సిందే..!

: చాలా మందికి ఉదయం లేవగానే వేడివేడిగా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. పొరపాటున ఒక్కరోజు ఏదైనా కారణంవల్ల కాఫీ తాగలేక పోయారంటే ఏదో కోల్పోయామన్న భావనలో ఉంటారు. కానీ ఉదయాన్నే కాఫీ తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. రోజూ ఖాళీ కడుపుతో కాఫీ తాగేవాళ్లు భవిష్యత్తులో అనేక ఆరోగ్యపరమైన దుష్ప్రభావాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. నిపుణులు వెల్లడించిన ప్రకారం ఆ దుష్ప్రభావాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం..

ఉదయం లేవగానే కాఫీ తాగడంవల్ల కడుపులో యాసిడ్ రిఫ్లక్స్ పెరుగుతుంది. అదేవిధంగా కార్టిసాల్ స్థాయిలు పెరగడానికి కారణమవుతుంది. ఇది మానసిక ఒత్తిడిని పెంచుతుంది. ఆందోళన, భయం పెరుగుతాయి. అంతేగాక రోజూ ఉదయాన్నే కాఫీ తాగే అలవాటు రోజువారీ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తుంది.



విశ్రాంతిని, ఏకాగ్రతను దెబ్బ తీస్తుంది..

కాఫీలో టానిన్లు అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శరీరంలో ఐరన్, కాల్షియం సహా కొన్ని పోషకాల శోషణకు ఆటంకం కలిగిస్తాయి. దీనివల్ల శరీరం త్వరగా రోగాలబారిన పడుతుంది. కెఫీన్, యాసిడ్ స్థాయిల కలయిక కడుపుని చికాకు పెడుతుంది. దాంతో కడుపులో నొప్పి, గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లెక్స్‌కు కారణమవుతుంది.

అలాగే ఖాళీ కడుపుతో కాఫీని తీసుకుంటే అందులోని కెఫిన్ రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడానికి కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఏదైనా తిన్న తర్వాత కాఫీని తాగితే మాత్రం పెద్దగా ప్రమాదమేమీ ఉండదని పేర్కొన్నారు. ఖాళీ కడుపుతో తాగినప్పుడు మాత్రమే కాఫీ ప్రమాదమని హెచ్చరిస్తున్నారు.

# మీ గుండె ఆరోగ్యంగా ఉండాలంటే చికెన్‌లో ఆ పార్టును అస్సలు తినవద్దు..!

: ప్రొటీన్‌లు పుష్కలంగా ఉండే ఆహారం చికెన్. నాన్ వెజ్ ప్రియులు అత్యంత ఇష్టంగా దీన్ని తింటారు. డైట్ చేసేవాళ్లు తమ డైట్‌లో చికెన్‌ను భాగం చేసుకుంటారు. అయితే వాళ్లు ఫ్రైడ్ చికెన్ కాకుండా గ్రిల్డ్ చికెన్ తింటారు. అయితే ఈ చికెన్‌లో ఫారమ్ చికెన్ కంటే నాటు కోడి చికెన్ మంచిది. అయితే నాటు కోళ్ల లభ్యత తక్కువగా ఉండటం, ధర అధికంగా ఉండటం లాంటి కారణాల వల్ల ఎక్కువ మంది ఫారమ్ చికెన్‌కే మొగ్గు చూపుతారు. ఈ ఫారమ్ చికెన్‌లో కొన్ని భాగాలు తినకూడదని, అవి ఆరోగ్యానికి మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరి చికెన్‌లో ఆరోగ్యానికి మంచివి కానివేవో ఇప్పుడు తెలుసుకుందాం..

చర్మం

చికెన్‌లో ఆరోగ్యానికి అత్యంత కీడు చేసేది చర్మం. కోడి చర్మం తినడం ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు. దానిలో కొవ్వు శాతం ఎక్కువగా ఉంటుంది. అది గుండెకు ప్రమాదకరం. అంతేగాక చికెన్ తాజాగా ఉండేందుకు రసాయనాలు కలిపే అవకాశం ఉంది. కాబట్టి చర్మాన్ని తినడంవల్ల ఆ రసాయనాలు కూడా మన బాడీలో చేరుతాయి. ఇది రకరకాల అనారోగ్యాలకు దారితీసే ప్రమాదం ఉంది. అందుకే కార్డియాలజిస్టులు చికెన్ తక్కువగా తినాలని, తిన్నా స్కిన్ అస్సలు తినకూడదని



సలహా ఇస్తారు. చికెన్ స్కిన్‌లో అసంతృప్త కొవ్వులు, కేలరీలు ఎక్కువగా ఉంటాయని, అధిక రక్తపోటు ఉన్నవారికి ఇది ప్రమాదకరమని చెబుతుంటారు.

కోడి చర్మంలో మంచి కొవ్వులూ ఉన్నాయా..?

కోడి చర్మం ఆరోగ్యానికి ప్రమాదకరమే అయినా అత్యంత అరుదుగా తీసుకుంటే మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. కోడి చర్మంలో ఒమేగా 3, ఒమేగా 6 కొవ్వులు ఉంటాయని, ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయని అంటున్నారు. కాబట్టి గుండె జబ్బులు లేనివాళ్లు అరుదుగా నెలకు ఒకటి రెండు సార్లు స్కిన్‌తో కూడిన చికెన్ తింటే ఆరోగ్యానికి మంచిదేనట. కానీ అంతకు మించితే మాత్రం శరీరంలో బ్యాడ్ కొలెస్ట్రాల్ పేరుకుపోయే ప్రమాదం ఉందట.

చికెన్ ఏ పార్టులో కొవ్వు తక్కువ..?

చికెన్ బ్రెస్ట్ భాగంలో కొవ్వు తక్కువగా, ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి కోడి ఛాతి మాంసం ఆరోగ్యానికి మంచిది. ఇది బరువును నియంత్రించడంలో కూడా తోడ్పడుతుంది. కండరాల పుష్టికి కూడా చికెన్ బ్రెస్ట్ మంచిది. చికెన్ తొడ మాంసం కూడా మంచిదే అయినా బ్రెస్ట్ మాంసం కంటే శ్రేష్ఠం కాదు. ఎందుకంటే బ్రెస్ట్ మాంసం కంటే తొడ మాంసంలో కొవ్వు ఎక్కువగా ఉంటుంది. అదేవిధంగా చికెన్ వింగ్స్‌లో కూడా కొవ్వు ఎక్కువగా ఉంటుంది. కేలరీలు కూడా ఎక్కువ ఉంటాయి. కాబట్టి వీటిని ఫ్రైస్ లాగా కాకుండా గ్రిల్ చేసుకుని తినడం మంచిది.

# వర్షాకాలంలోఈ కూరగాయలతో ఆరోగ్యానికి మేలు

: వర్షాకాలం చిరుగాలులు, వర్షాలతో ఆహ్లాదం పంచినా ఇన్ఫెక్షన్లు, వైరస్‌ల ముప్పు ఈ సీజన్‌లో పొంచిఉంటుంది. వాతావరణ పరిస్థితులు మారడంతో జీర్ణ సమస్యలు, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం వంటివీ తలెత్తుతుంటాయి. నిర్దిష్ట కూరగాయలను తీసుకోవడం ద్వారా వర్షాకాలంలో ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

పోషక విలువలతో కూడిన కూరగాయలను నిత్యం తీసుకోవడం ద్వారా వర్షాకాలంలో తలెత్తే అనారోగ్యాల ముప్పును నివారించవచ్చు. ఇక వర్షాకాలంలో కాకర కాయ శరీరానికి ఎంతో మంచిది. కాకర ఇమ్యూనిటీని బలోపేతం చేయడంతో పాటు కాలేయం శుభ్రపరిచి, రక్తాన్ని శుద్ధి చేస్తుంది. ఇక ఈ సీజన్‌లో సొరకాయ కూడా



ఎంతో మంచిదని న్యూట్రిషనిస్టలు చెబుతున్నారు.

సులభంగా జీర్ణం కావడంతో పాటు జీర్ణ సమస్యలు దరిచేరకుండా ఉంచడంతో పాటు ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది. మరోవైపు సొరకాయ తరచూ తీసుకోవడంతో మలబద్ధకం నివారించి అజీర్తి, కడుపుబ్బరం వంటి సమస్యలు దరిచేరవు. ఇక వర్షాకాలంలో తీసుకోవాల్సిన కూరగాయలను పరిశీలిస్తే..

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం,



ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

# పాలలో ఇవి అస్సలు కలుపగూడదు.. కలిపితే ఆరోగ్యం దెబ్బతిన్నట్టే..!

: పాలు ఆరోగ్యానికి మంచివి..! అయితే ఈ మాట ఒకప్పటి స్వచ్ఛమైన పాలకు మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటి ప్రిజర్వ్‌డ్ పాలను ఆరోగ్యానికి మంచివి అనలేము. ఎందుకంటే ఈ ప్రిజర్వ్‌డ్ పాలతో కొత్తకొత్త వ్యాధులు పుట్టుకొస్తున్నాయి. ఈ ప్రిజర్వ్‌డ్ పాలే ఆరోగ్యానికి మంచివి కాదంటే.. ఈ పాలలో రుచి, తీయదనం కోసం కొందరు వాటికి చక్కెర, బెల్లం, తేనె లాంటివి కలిపి తీసుకుంటుంటారు. వివిధ రకాల పొడులు కలుపుతారు. అయితే పాలల్లో ఇలాంటివి కలుపుకోవడంవల్ల ఆరోగ్యానికి మరింత ముప్పు వాటిల్లుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరి పాలలో కలుపగూడని ఆ పదార్థాలేమిటో ఇప్పుడు చూద్దాం..

పాలు తాగే వాళ్లలో చాలామంది అందులో చక్కెర కలుపుకుంటారు. పిల్లలకు కూడా పాలల్లో పంచదార కలిపి తాగిస్తారు. కానీ ఇది ప్రమాదకరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. పాలల్లో పంచదార కలిపితే కేలరీలు మరింత పెరుతాయట. దాంతో ఆ పాలు తాగితే బరువు పెరుగుతారు. ఈ విషయం చాలా మందికి తెలియదు. అందుకే పంచదార కలిపి పాలు తాగుతారు. పాలు, పంచదార కలయిక జీర్ణక్రియపై కూడా ప్రభావం చూపుతుందట. ఎసిడిటీ, మల బద్ధకం, డయేరియా, పైల్స్ లాంటి సమస్యలు వస్తాయట.

చాక్లెట్ సిరప్



పాల రుచిని పెంచడానికి కొందరు చాక్లెట్ సిరప్ కలుపుకుంటారు. అయితే పాలల్లో చాక్లెట్ సిరప్ కలిపి తాగడం వల్ల శరీరంలో రిఫైన్ చేయని కొవ్వులు పెరుగుతాయి. ఇది కూడా బరువు పెరగడానికి, రక్తంలో షుగర్ లెవల్స్ పెరగడానికి కారణమవుతుంది. పలురకాల అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది.

కెఫిన్

చాలామంది పాలతో టీ లేదా కాఫీ పౌడర్ కలిపి తాగుతారు. అది కూడా ఆరోగ్యానికి హానికరమే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. కెఫిన్ పాలలో కలిపితే పాలలో పోషకాలను శరీరానికి అందకుండా చేస్తుంది. కెఫిన్ కారణంగా నిద్ర లేమి, హార్ట్ బీట్ పెరగడం, జీర్ణ సంబంధ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

కృత్రిమ స్వీటెనర్స్

ఇక పాలలో తీపి పెరగడానికి కొందరు కృత్రిమ స్వీటెనర్లు వాడతారు. కానీ ఇవి చక్కెరకన్నా ప్రమాదకరమని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కృత్రిమ స్వీటెనర్స్ కలపడం వల్ల వేగంగా బరువు పెరిగే ప్రమాదం ఉంది. కొవ్వులు పెరుగుతాయి. జీర్ణ సంబంధ సమస్యలు తలెత్తుతాయి.

# విలువైనది విటమిన్ డి






మట పట్టడం సహజమైన ప్రక్రియ. ఇది మన శరీర ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరిస్తుంది. శరీరం నుంచి టాక్సిన్లను బయటికి పంపిస్తుంది. అయితే చెమట మరీ %ఇ%కు సంకేతం కావచ్చు అంటున్నారు వైద్యులు. వీటిలో విటమిన్ డి లోపం కూడా ఒకటి కావచ్చుట.

శరీర ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరించే క్రమంలో చెమట పట్టడం సహజంగా జరుగుతుంది. అయితే, ఏ పనీ చేయకపోయినా, వేడి వాతావరణంలో లేకపోయినప్పటికీ అతిగా చెమటలు పడుతున్నాయంటే అది ఆలోచించాల్సిన విషయమే. విటమిన్ డి మన చర్మంపై ఉన్న స్వేదగ్రంథుల పనితీరును నియంత్రిస్తుంది. అలా చెమట పట్టే ప్రక్రియను కూడా క్రమబద్ధం చేస్తుంది. ఈ విటమిన్ లోపించినప్పుడు స్వేదగ్రంథులు అతిగా క్రియాశీలమవుతాయి. దీంతో మోతాదుకు మించి చెమటపడుతుంది. అయితే, ఒక్క చెమట అతిగా పట్టడమే కాకుండా మరికొన్ని లక్షణాలు కూడా విటమిన్ డి లోపాన్ని సూచిస్తాయి. అవి%ౌ

అలసట : శరీరం శక్తి స్థాయిలను నిర్వహించుకోవడంలో కూడా విటమిన్ డి కీలకపాత్ర పోషిస్తుంది. విటమిన్ డి తగినంతగా లేకపోతే మంచినిద్ర తర్వాత కూడా అలసటగా, మత్తుగా అనిపిస్తుంది.

కండరాల బలహీనత : కండరాల పెరుగుదలకు, వాటి సరైన పనితీరుకు విటమిన్ డి ఎంతో అవసరం. ఇది లోపిస్తే కండరాల బలహీనత పీడిస్తుంది. రోజువారీ పనులు చేసుకోవడం ఇబ్బందికరంగా మారుతుంది.

ఎముకల్లో నొప్పి : మన శరీరంలో ఎముకల ఆరోగ్యానికి కాల్షియం, ఫాస్ఫరస్ ఎంతో అవసరం. వీటిని శరీరం బాగా శోషించుకోవాలంటే విటమిన్ డి అవసరం. ఇది తగినంతగా అందకపోతే ఎముకలు గుల్లబారే ఆస్టియోపొరోసిస్ ప్రమాదమూ పొంచి ఉంటుంది.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy